అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
మంగళవారం 05-3-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 64 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50





విద్యపై పెట్టే ఖర్చు .. భవిష్యత్తుకు పెట్టుబడి

ప్రభుత్వ పాఠశాలలో చదివే ఈ స్థాయికి వచ్చా...

- గురుకులాల్లో మౌలిక వసతులను పట్టించుకోని బీఆర్ఎస్
- నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- ఓర్వలేకే విమర్శలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క
- గౌరవాన్ని నిలబెట్టుకోవాలి : మంత్రి పొన్నం

నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ (ముఖ్యమంత్రి) స్థాయికి వచ్చానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో లెక్చరర్లు, టీచర్లు, పోలీసులతో పాటు వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివానే తప్ప ...గుంటూరు, గుడివాడ కార్పొరేట్ విద్యాలయాల్లో చదవలేదని అన్నారు. తనకు ఇంగ్లీషు రాదని కొంత మంది హేళనగా మాట్లాడుతున్నారనీ, అయితే చైనా, జపాన్ లాంటి దేశాలు ఇంగ్లీషు రాకపోయినా ఉత్పత్తిలో ప్రపంచంతో పోటీ పడుతున్నాయని చెప్పారు. గురుకులాల్లో విద్యార్థులకు మంచి ఇంగ్లీషు నేర్పించాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

రాష్ట్రంలో వేలాది గురుకులాలను నిర్మించామని బీఆర్ఎస్ పాలకులు గొప్ప చెప్పుకుంటున్నారనీ, అయితే వాటిలో మౌలిక వసతులను ఎందుకు కల్పించలేదని ఆయన ప్రశ్నించారు. వాటికి శాశ్వత భవనాలను నిర్మించలేదనీ, అద్దె భవనాల్లో విద్యార్థులు అవస్థలు పడ్డారని గుర్తుచేశారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ ...6లో



మెట్రో రెండో దశ పనులకు ముహూర్తం

- 8న ఫలక్‌నుమా వద్ద పాతబస్తీ మెట్రో రైలు ప్రాజెక్టుకు సీఎం శంకుస్థాపన
- రూ.2వేల కోట్లు.. 5.5 కిలో మీటర్లు
- ఫలక్‌నుమా నుంచి శాలిబండ, చార్మినార్, సాలార్జంగ్ మ్యూజియం మీదుగా ఎంజీబీఎస్ వరకు

వివరాలు 5లో



రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం

- ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ ప్రారంభం
- ఎన్‌టీపీసీ రెండో యూనిట్ షురూ
- 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- పెద్దన్నలా సహకారం అందించాలి : సీఎం రేవంత్
- పీఎంకు స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, మంత్రి సీతక్క

వివరాలు 3లో

తెలంగాణ అభివృద్ధికి ఎంతో చేశాం..

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటే

- వాటికి దోచుకోవడం, అబద్ధాలు చెప్పడమే తెలుసు
- 140 కోట్ల మంది నా కుటుంబ సభ్యులే
- మోడీ అంటేనే గ్యారంటీ : ఆదిలాబాద్ బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోడీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆదివాసీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు. సమ్మక్క, సారక్క పేరుతో యూనివర్సిటీ, హైదరాబాద్‌లో రాంజీ గోండు పేరుతో ఆదివాసీ మ్యూజియం ఏర్పాటు చేశామని తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి ప్రధాని విచ్చేశారు. తదనంతరం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగసభలో పాల్గొన్నారు. 'నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు. మీ ఆశీర్వాదం కావాలి' అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణలో గ్రామగ్రామానికి వెళ్లి బీజేపీకి ఓట్లు వేయాలని ప్రజలను కోరాలని పిలుపునిచ్చారు. 400 ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కూడా కమిట్‌మెంట్‌తో పనిచేయాలని కోరారు. రామమందిర నిర్మాణంలో తెలంగాణ పాత్ర ఉందన్నారు. ఇది ఎన్నికల సభ కాదన్నారు. ఇది వికసిత్ భారత్ కోసం అంతా ఇక్కడకు వచ్చినట్టు ఉందని చెప్పారు. 15 రోజుల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని నొక్కి చెప్పారు. దేశంలో ఏడు టెక్స్‌టైల్ పార్కులను ప్రారంభిస్తే తెలంగాణకు ఒకటి కేటాయించామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శించారు. ఆ రెండు కుటుంబ పార్టీలకు అబద్ధాలు చెప్పడం, దోచుకోవడమే తెలుసునని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్నారు. అయినా, కాంగ్రెస్ ప్రభుత్వం సైలెంట్‌గా ఉంటున్నదనీ, మొన్నటి దాకా మీరు దోచుకున్నారు..ఇప్పుడు మేము దోచుకుంటామన్నట్టుగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. తన జీవితం ...13లో

3లో..

సీపీఐ(ఎం), సీపీఐ నాయకుల అరెస్ట్

- జిల్లాకు ఇచ్చిన హామీలపై మాట్లాడని మోడీ : నేతల ఆగ్రహం

ప్రజాప్రతినిధులూ విచారణను ఎదుర్కోవాల్సిందే

రాజ్యాంగ రక్షణ ఉండదు

- లంచం తీసుకొని ప్రశ్నలు అడగడం, ఓటు వేయడం నేరమే
- సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు
- పీవీ వర్సెస్ సీబీఐ కేసునూ ప్రస్తావించిన న్యాయస్థానం



న్యూఢిల్లీ : 'ముడుపుల' కేసుల నుండి చట్టసభల సభ్యులకు రాజ్యాంగ పరంగా ఎలాంటి రక్షణ ఉండబోదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చట్టసభలలో ప్రశ్నలు అడిగేందుకు లంచం తీసుకున్న సభ్యులు విచారణను ఎదుర్కోవాల్సిందేనని, వారికి ఏ విధమైన మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పింది. ముడుపుల కేసుల్లో చట్టసభల సభ్యులకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పిస్తూ ఐదుగురు సభ్యుల ధర్మాసనం 1998లో ఇచ్చిన తీర్పును తోసిపుచ్చింది. ఈ అంశంపై ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ...13లో

ఎంతమంది పోయినా నష్టం లేదు..

ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ ఘోరంగా ఓడి.. మళ్లీ పుంజుకుంది

- మనమూ అంతే...
- ప్రజలకు చేయాల్సిందంతా చేశాం.. అయినా ఓడించారు
- ప్రభుత్వానికి ప్రతిపక్షం సత్తా ఏంటో చూపిద్దాం : బీఆర్ఎస్ సమీక్షా సమావేశంలో కేసీఆర్
- నాలుగు ఎంపీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- కరీంనగర్-వినోద్‌కుమార్, పెద్దపల్లి-కొప్పుల ఈశ్వర్, ఖమ్మం-నామా, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత పేర్లు ఖరారు
- దుమ్మా కొట్టిన తెల్లం వెంకట్రావు
- మేం కూడా పోటీలో ఉన్నాం : రేగా, మెచ్చా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'మన పార్టీ నుంచి ఎంత మంది బయటకు పోయినా ఫరవాలేదు. పోయినోళ్ళే పోనిద్దాం...' అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పలువురు ఎంపీలు, సీనియర్ నేతలు, ఇతర ప్రజా ప్రతినిధులు పార్టీని వీడిన నేపథ్యంలో ఆయన ఈ రకమైన కామెంట్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మహబూబాబాద్, ఖమ్మం లోక్‌సభ స్థానాలపై అక్కడి నేతలతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం నాలుగు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. కరీంనగర్ లోక్‌సభ నుంచి ...6లో

చెట్టును ఢీకొన్న కారు

అక్కడికక్కడే ఐదుగురు మృతి

- మరికొందరి పరిస్థితి విషమం
- కొత్తకోట జాతీయ రహదారిపై ఘటన



నవతెలంగాణ -మదనాపురం

డ్రైవర్ అతివేగం, నిద్రమత్తు ఐదుగురి ప్రాణం తీసింది. సోమవారం తెల్లవారుజామున కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఐదుగురు మృతుల్లో పిల్లలు కూడా ఉన్నారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం టెక్కలయ్య దర్గా సమీపంలోని 44వ జాతీయ రహదారిపై జరిగింది. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

కర్నాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా బసవన్నకుంట గ్రామానికి చెందిన అలీ కుటుంబ సభ్యులు మొత్తం 12 మంది (పిల్లలతో కలిసి) ఎర్టిగా కారులో ఆదివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. సోమవారం తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో కొత్తకోట బైపాస్ సమీపంలో టెక్కలయ్య దర్గా వద్దకు రాగానే అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్ల కారు బలంగా చెట్టును ఢీకొట్టింది. దాంతో ఫాతిమాబి(85), అబ్దుల్ రహమాన్(65), బష్ర(2), మర్యాబి(5), వసిత రఫిల్(7నెలలు) అక్కడికక్కడే మృతిచెందారు. షాజహాన్ బేగం, అబిబ్ హసన్, హుస్సేన్ అలీ, ఖరిమున్నిస, షఫీ, వాహనం నడుపుతున్న అలీకి ...13లో

18 ఏండ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ. వెయ్యి భృతి



- 'ముఖ్యమంత్రి సమ్మాన్ యోజన' కింద అందజేయనున్న ఢిల్లీ ప్రభుత్వం

ఢిల్లీ : ముఖ్యమంత్రి సమ్మాన్ యోజన పథకం కింద 18 ఏండ్లు దాటిన మహిళలందరికీ నెలకు రూ. 1000 భతి అందజేయనున్నట్టు ఢిల్లీ ఆర్థిక మంత్రి ఆతిశీ ప్రకటించారు. సోమవారం 2024-25కు గానూ బడ్జెట్ ...13లో

ఈడీ విచారణకు సిద్ధం : కేజ్రీవాల్



- మార్చి 12 తర్వాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరు
- వ్యక్తిగత విచారణకు హాజరుకావాలని ఈడీ పట్టు

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడీ విచారణకు హాజరయ్యేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ కేసులో ఈడీ జారీ చేస్తున్న సమన్లను కొంతకాలంగా తిరస్కరిస్తూ వస్తున్న ...13లో

కనీస వేతనాల నిర్ణయాన్ని పున: స్సమీక్షించాలి

- పెరిగిన ధరల ప్రకారం వాటిని నిర్ణయించాలి
- రూ.26వేల కనీస వేతనాన్ని ప్రకటించాలి
- 73వ షెడ్యూల్డ్ పరిశ్రమల్లో అమలుకు పూనుకోవాలి : సీఐటీయూ

వివరాలు 3లో..



ఇంటి బోర్లకు మీటర్ల ప్రతిపాదన విరమించుకోవాలి

సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్

- కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఇండ్లల్లో బోర్లకు నీటి మీటర్లు బిగించే ప్రతిపాదనలను విరమించుకోవాలని సీపీఐ(ఎం) హైదరాబాద్ నగర కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లల్లో వేసుకున్న బోర్లకు మీటర్ బిగించే పద్ధతి ఎక్కడా లేదన్నారు. కంటోన్మెంట్ బోర్డు ...13లో

వామ్మో ..వసతి గృహాలు

సౌకర్యాలు నిల్..సమస్యలు ఫుల్

- పక్కా భవనాలు లేక.. అద్దె గదుల్లో అగచాట్లు
- గురుకులాలదీ అదే పరిస్థితి
- అందుబాటులో ప్రభుత్వ భూమి.. అయినా నిర్మాణాల్లో నిర్లక్ష్యం
- కార్పొరేట్లకు భయపడే ఈ ఉదాసీనత
- ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య మిథ్యే
- కొత్త సర్కార్‌పై కొండంత ఆశ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొత్త ప్రభుత్వం కొలుదీరింది. అందరూ తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశ పడుతున్నారు. ప్రభుత్వమూ ఆ వైపుగా అడుగులు వేస్తున్నది. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వం అద్దె భవనాల నుంచి సొంత భవనాలవైపు దృష్టి సారిస్తుందా? అని హాస్టల్ విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. లక్షలాది రూపాయలు కుమ్మరించి ప్రయివేట్ పాఠశాలలు, వసతి గృహాల్లో ఉండి చదువుకునే వారు శ్రీమంతుల పిల్లలైతే.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటూ చదువు బండిని లాగుతున్నారు.



వసతుల్లో నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా కనపడుతుంది. నిజానికి ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ వసతి గృహాలుండాలి. కానీ కార్పొరేట్ విద్యా వ్యాపారులకు భయపడి, ప్రభుత్వం సొంత భవనాలు, వాటికి కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించటం లేదన్న ఆరోపణలు ఎన్నో ఏండ్లుగా వినిపిస్తున్నాయి. పక్కా భవనాలు లేకుండా అద్దెభవనాల్లో వసతి గృహాలు, గురుకులాలు నిర్వహిస్తూ ప్రభుత్వాలు విద్యార్థులను మానసిక ఒత్తిడికి ...13లో

నాణ్యమైన విద్య రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత



పేద, మధ్య తరగతి కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకుంటామనిరాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. వాటి అమలుకు కృషి చేస్తున్నది. అదే క్రమంలో పేద, మధ్యతరగతి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. అందులో భాగంగానే సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు తినటానికి తిండి లేకపోయినా, కట్టుకోవటానికి బట్ట లేకపోయినా తమ పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్య వ్యాపారంగా మారిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు మంచి చదువుకోసం అప్పులు చేసి మరీ కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాల సంఖ్యను పెంచినా..అందుకు తగినట్టు సొంత భవనాల నిర్మాణం, అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించటంపై శ్రద్ధ చూపలేదనే విమర్శ ఉంది. ప్రభుత్వ విధానమే ఆ విద్యాసంస్థలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లేలా ఉన్నదని పలువురు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ఎయిర్‌పోర్టులో రూ.6.03 కోట్ల బంగారం పట్టివేత



నవతెలంగాణ-శంషాబాద్

వివిధ దేశాల నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ప్రయాణికుల నుంచి కస్టమ్స్ అధికారులు సోమవారం పెద్ద ఎత్తున బంగారం స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.ఆరు కోట్ల విలువ చేసే బంగారం పట్టుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పలువురు హార్డ్ వేర్ సామగ్రిలో మెర్క్యూరీ కోటెడ్ చైన్స్‌లా మార్చుకుని ఎయిర్‌పోర్టుకు బంగారం తీసుకు వచ్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎయిర్‌పోర్టులో అధికారులు తనిఖీలు చేపట్టారు. 28 మందికి సంబంధించిన వివిధ రకాల కేసుల్లో 13.65 కిలోల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.6.03 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. నిందితులను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కేఆర్ఎంబీ సభ్యునిగా శంఖువా

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) కొత్త సభ్యునిగా ఆర్.ఎన్. శంఖువా నియమితులయ్యారు. ఈమేరకు కేంద్ర జలశక్తి శాఖ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. భారత ప్రభుత్వ కార్యదర్శి అనిల్‌కుమార్ శర్మ పేర ఈనెల ఒకటిన ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఇప్పటివరవరకు సెలవులో శంఖువాను కేఆర్ఎంబీ సభ్యునిగా నియమించినట్టు తెలంగాణ సాగునీటి, అభివృద్ధి, ఆయకట్టు శాఖ వర్గాలు సైతం ధృవీకరించాయి.

కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

- చనగాని దయాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నిరుద్యోగులు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ పిలుపునిచ్చారు. సోమవారం గాంధీభవన్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పదేండ్లలో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదనీ, మూడు నెలల్లో రేవంత్ భర్తీ చేశారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ చేశారని తెలిపారు.

కనీస వేతనాల నిర్ణయాన్ని పున: సమీక్షించాలి

పెరిగిన ధరల ప్రకారం వాటిని నిర్ణయించాలి

- రూ.26వేల కనీస వేతనాన్ని ప్రకటించాలి
- 73 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో అమలుకు పూనుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పెరుగుతున్న ధరలకనుగుణంగా 73షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోలను సవరించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కా రాములు, పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆది, సోమవారాల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. వాటిలో ప్రభుత్వ విధానాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ 73 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న సుమారు 1.20 కోట్ల మంది కార్మికుల కనీస వేతనాల సవరణ చేసి అతి తక్కువగా కనీస వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పెట్టుబడిదారులకు, పారిశ్రామిక యాజమాన్యాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. తక్కువ వేతనాలు నిర్ణయించి కార్మికుల కడుపులు కొట్టే చర్యకు ప్రభుత్వం పూనుకోవటం అన్యాయమని విమర్శించారు. 15 ఏండ్ల తర్వాత సవరించిన వేతనాల్లో ఎలాంటి పెరుగుదల లేదని తెలిపారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం కనీస వేతనాలను 1957లో 15వ ఐఎల్‌సీ తీర్మానం ప్రకారంగా ఆక్రాయిడ్ ఫార్ములా ఆధారంగా లెక్కించి నిర్ణయించాలని సూచించారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా రూ. 26వేల కనీస వేతనాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కానీ గత ప్రభుత్వంలో నిర్ణయించిన రూ.18 వేలను కూడా తగ్గించి, వివిధ రంగాల్లో రూ.11,325లు నిర్ణయించటం అన్యాయమన్నారు. కనీస వేతనాల చట్టం ప్రకారం రాష్ట్రంలో ప్రతి ఐదేండ్లకొకసారి వేతనాలు సవరించబడాలని గుర్తుచేశారు.





రాష్ట్రం ఏర్పడిన తర్వాత పారిశ్రామికవేత్తల లాభాల కోసం కార్మికుల వేతనాలు సవరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 15ఏండ్లుగా కార్మికులకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. గతంలో కనీస వేతనాల సలహా మండలిలో 2015-16 లో తీర్మానం చేసి ఆనాటి ధరల ప్రకారం కనీస బేసిక్ రూ.12వేలు నిర్ణయించారని తెలిపారు. 2017 తరువాత రూ.18వేలు నిర్ణయించి 2021లో ఐదు రంగాలకు ఫైనల్ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. కానీ, యాజమాన్య సంఘాలు గెజిట్ కాకుండా అడ్డుకున్నాయని తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం సీఎంను కలిసి కనీస వేతనాలపై వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు. అయినా.. కొత్తగా జారీచేసిన కనీస వేతనాలను పరిశీలిస్తే చేసిన మోసం అర్థమవుతుందన్నారు. 15 ఏండ్ల క్రితం బేసిక్‌కు 1768 డీఏ పాయింట్లకు ఆయా షెడ్యూల్డ్ ఎంప్లాయిస్ జీఓలకు వర్తించే రేట్ల ప్రకారం కొత్త బేసిక్ నిర్ణయించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను సవరించకపోయినా ప్రస్తుతం పొందే వేతనానికి కొత్త డీఏ పాయింట్లు కలిపితే అంతే వేతనం పొందుతున్నారని తెలిపారు. కొత్త జీఓలలో కార్మికుడికి పెరిగిన జీతం శూన్యమని తెలిపారు. కార్మిక సంఘాలు కోరుతున్నట్టుగా రూ.26వేలు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో నిర్ణయించిన ఐదు రంగాల కనీస బేసిక్ అన్ స్కిల్డ్ వర్కర్లకు రూ.18,019లు, స్కిల్డ్ వర్కర్లకు రూ.39,833గా జారీ చేసిన జీఓలను పట్టించుకోలేదని చెప్పారు. 2021 జూన్ తర్వాత ఇప్పటివరకు పెరిగిన ధరల ప్రకారం చూసినా రూ.21,223 కనీస బేసిక్‌గా ఉండాలన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌లో తగ్గించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారులను సంతృప్తిపర్చే తన వర్గ స్వభావాన్ని చాటుకుందని విమర్శించారు. కార్మిక సమస్యల విషయంలో బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు ఏమీ తేడాలేదని తెలిపారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాల వైపు నిలబడటమే వారి విధానమన్నారు.

క్లీన్ గంగా మిషన్ కింద పతంజలి ఇన్‌స్టిట్యూట్‌కు రెండో ప్రాజెక్ట్

- గతంలో రూ.4.32 కోట్ల విలువైన ప్రాజెక్టు అందజేత

న్యూఢిల్లీ : హరిద్వార్‌కు చెందిన పతంజలి ఆర్గానిక్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (పీఓఆర్ఐ)కి మురుగునీటి శుద్ధి కర్మాగారాల (ఎస్టీపీలు) నుంచి ఉత్పన్నమయ్యే బురదను సహజ వ్యవసాయం కోసం బయో-ఘనపదార్థాలుగా మార్చటానికి ప్రామాణిక కార్యాచరణ విధానాలను సిద్ధం చేయటానికి ఒక ప్రాజెక్ట్‌ను కేంద్రం అందజేసింది. "స్టడీ ఫర్ మేనేజ్‌మెంట్ ఆఫ్ స్లడ్జ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇన్‌టూ బయోసోలిడ్స్" అనే ప్రాజెక్ట్ ప్రతిపాదనను జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసీజీ) ఆమోదించింది. కేంద్రం ప్రతిష్టాత్మకమైన నమామి గంగే కార్యక్రమాన్ని ఇది అమలు చేస్తుంది. ఎన్ఎంసీజీ ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) ఈ ప్రతిపాదనను గత నెల 13న ఆమోదించినట్టు సమావేశ రికార్డులు చూపుతున్నాయి. నమామి గంగే పథకం కింద పీఓఆర్ఐకి ఎన్ఎంసీజీ అందజేసిన రెండో ప్రాజెక్ట్ ఇది. 2022, డిసెంబర్‌లో, ఎన్ఎంసీజీ హరిద్వార్‌కు చెందిన పతంజలి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (పీఆర్ఐ), పీఓఆర్ఐలకు గంగా నది ఒడ్డున ఉన్న పూల వైవిధ్య "శాస్త్రీయ అన్వేషణ" కోసం రూ. 4.32 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌ను అందజేసింది. పీఓఆర్ఐకి అందించబడిన తాజా ప్రాజెక్ట్ ముఖ్యమైనది. ఎందుకంటే ఎన్ఎంసీజీ రోజుకు 6,208 మిలియన్ లీటర్ల (ఎంఎల్) లక్ష్య సామర్థ్యంతో 198 ఎస్టీపీలను మంజూరు చేసింది. దీని ద్వారా 1,570 మెట్రిక్ టన్నుల బురదను ఉత్పత్తి చేయవచ్చు. "బురదను పారవేయటమనేది పెరుగుతున్న ఆందోళన. బురద నిర్వహణ సమస్యను పరిష్కరించడానికి ఎంసీజీ ప్రయత్నాలు చేస్తున్నది" అని ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం వివరించింది. "మురుగునీటి శుద్ధి కర్మాగారాల నుంచి ఉత్పన్నమయ్యే బురదను సహజ వ్యవసాయం కోసం బయో-ఘనపదార్థాలుగా మార్చటానికి ప్రామాణిక ఆపరేషన్ విధానాలను సిద్ధం చేయటం కోసం ఒక అధ్యయనాన్ని నిర్వహించడానికి ఈ ప్రతిపాదన రూపొందించబడిందని పేర్కొన్నది.

జియో ట్యాగింగ్ తెచ్చిన తంటా

- హాజరు కోసం మళ్లీ వెనక్కి వెళ్లాలట
- సమస్యల వలయంలో ఉపాధి హామీ కార్మికులు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు ఉపాధి హామీ కార్మికులకు శాపంగా మారుతున్నాయి. కార్మికుల ఆన్‌లైన్ హాజరులో పారదర్శకతను మెరుగుపరచే పేరుతో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఇటీవల ఓ కొత్త పద్ధతిని ప్రవేశపెట్టింది. అయితే ఇది కార్మికులకు ఉపయోగపడకపోగా కొత్త సమస్యలు తెచ్చిపెడుతోంది. ఎక్కడ పని ప్రారంభించారో అక్కడికే తిరిగి వెళ్లి ప్రతి రోజూ హాజరు నమోదు చేసుకోవాల్సి రావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విధానంపై ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు తెలిసింది. జాతీయ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ గత నెలలో జియో-ఫెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం ఉపాధి హామీ కార్మికులు పని ప్రారంభించడానికి ముందు జియో ట్యాగింగ్ చేసిన ప్రదేశానికి పది మీటర్ల పరిధిలోనే తమ హాజరును నమోదు చేయాల్సి ఉంటుంది. పని ప్రదేశాన్ని మూడుసార్లు... పని ప్రారంభించడానికి ముందు, పని జరిగేటప్పుడు, పని పూర్తయిన తర్వాత...జియో ట్యాగింగ్ చేస్తారు. పని ప్రదేశం వద్ద ఓ చోటును ఎంపిక చేసుకొని దాని అక్షాంశాన్ని, రేఖాంశాన్ని, ఆ ప్రదేశం ఫొటోను పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. కార్మికుల ఆన్‌లైన్ హాజరు కోసం నాలుగు గంటల తేడాతో కార్మికులను రెండుసార్లు ఫొటోలు తీస్తారు. పని ప్రారంభించినప్పుడు, ఆ తర్వాత నాలుగు గంటలకు ఈ విధంగా ఫొటోలు తీసుకుంటారు. పని ప్రారంభించినప్పుడు జియో ట్యాగింగ్ చేసిన ప్రదేశంలోనే హాజరు తీసుకుంటారు. కార్మికులు ఆ ప్రదేశానికి పది మీటర్ల దూరంలో లేకపోతే వారి డిజిటల్ ఫొటోలను మొబైల్ అప్లికేషన్ స్వీకరించదు. గత నెల వరకూ పని ప్రదేశంలో ఎక్కడైనా కార్మికుల ఫొటోలు తీసుకునే వారు.

నూతన విధానం కార్మికులకు కొత్త సమస్యలు తెచ్చిపెట్టింది. ముఖ్యంగా రోడ్ల పక్కన మొక్కలు నాటడం, పొడవైన కాలువల మరమ్మతులు లేదా నిర్వహణ చేపట్టడం వంటి పనులు చేసే కార్మికులు పని పూర్తయిన తర్వాత తమ హాజరు నమోదు కోసం ఇబ్బంది పడాల్సి వస్తోందని కేరళ, హర్యానా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక ప్రభుత్వాల సీనియర్ అధికారులు తెలిపారు. కార్మికులు పని పూర్తయిన తర్వాత తమ హాజరు నమోదు కోసం తిరిగి జియో ట్యాగింగ్ చేసిన ప్రదేశానికి వెళ్లాల్సి వస్తోందని, ఇందుకోసం వారు చాలా దూరం నడవాల్సి ఉంటుందని వారు చెప్పారు. ఉపాధి హామీ పథకం అధికారులు మాత్రం ఇదంతా హాజరులో మరింత పారదర్శకత కోసమేనని చెబుతున్నారు. అయితే నూతన విధానం తమను వేధించేందుకు మరో మార్గంగా ఉందని కార్మికులు వాపోతున్నారు.

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో బస్తర్ ఫైటర్ జవాన్ మృతి


(ఫైల్)

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఆదివారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక బస్తర్ ఫైటర్ జవాన్(23), ఒక మావోయిస్టు మరణించారు.ఎన్‌కౌంటర్‌లో బస్తర్ ఫైటర్ మరణించడం ఇదే మొదటిది. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి ఏకే-47 రైఫిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ఫైటర్స్ అనేది మావోయిస్టులతో పోరాడేందుకు 2022లో ఏర్పడిన ప్రత్యేక దళం. గ్రామాల నుంచి మొత్తం 2,100 మంది సిబ్బందిని నియమించారు. వీరికి ఛత్తీస్‌గఢ్ పోలీసులు శిక్షణనిచ్చారు.

బస్తర్ పరిధిలోని ఏడు జిల్లాల్లో ఒక్కో జిల్లాలో 300 మంది బస్తర్ ఫైటర్స్ సిబ్బందిని నియమించారు. కాంకేర్ జిల్లా కేంద్రానికి 200 కిలోమీటర్ల దూరంలోని హిదూర్ అడవుల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్), డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్, బస్తర్ ఫైటర్స్ సంయుక్త బృందం అబుజ్‌మద్‌లోని నారాయణపూర్ సరిహద్దు సమీపంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం అందుకున్నది. తర్వాత ఆపరేషన్‌కు బయలుదేరింది. ఉదయం 6.30 గంటల ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో బస్తర్ ఫైటర్ రమేష్ కురేటి (23) మరణించారు. కురేటి కానిస్టేబుల్, కంకేర్ జిల్లాలోని పఖంజూర్ తహసీల్‌లోని సంగం గ్రామ నివాసి.

క్షేత్రస్థాయిలో కరువును పరిశీలించాలి

అధికారులు పంట నష్టపరిహారం అంచనా వేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

భూగర్భ జలాలు అడుగంటి.. బోర్లు ఒట్టిపోయి.. ఎండుతున్న పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి పంపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కేశరాజుపల్లిలో ఎండిన వరి పొలాలను సోమవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నీటి కోసం పడుతున్న ఇబ్బందుల గురించి రైతులు నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ.. రైతు ఎకరానికి 25 వేల రూపాయల పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లో చేతికందాల్సిన పైరును గేదెల మేతకు వదిలివేయాల్సిన దుస్థితి వచ్చిందని చెప్పారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ఎండిపోయిన పంటలను పరిశీలించాలని కోరారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి కోసం కాలువల ద్వారా చెరువులు నింపాలన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. బోర్లు వేసినా నీటి జాడ లేదన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు నింపితే కొంతమేర పంటలను కాపాడుకోవచ్చన్నారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ ద్వారా చెరువులను నింపితే నల్లగొండ, దేవరకొండ, నకిరేకల్ ప్రాంతాలలో పంటలు కాపాడుకోవచ్చని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నీటి విడుదలకు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడ, నకిరేకల్‌లో, నల్లగొండలోని కొన్ని ప్రాంతాల్లోనూ పంటలను పరిశీలించినట్టు చెప్పారు. రైతులు యాసంగిలో సగం పంటలనే పెట్టారని, అందులోనూ సగం ఎండిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటే తప్ప రైతులు అప్పులబారి నుంచి బయటపడే పరిస్థితి లేదన్నారు. స్వామినాథన్ కమిషన్, భూపేష్ సింగ్ కమిటీ సిఫార్సుల ఆధారంగా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. లేదంటే ఆత్మవిశ్వాసం కోల్పోయి రైతుల ఆత్మహత్యలు మళ్లీ పునరావృతమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, భూతం అరుణ, కేశవరాజుపల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి జనార్దన్ రావు తదితరులు ఉన్నారు.

రైలు ప్రమాదంలో మహిళ మృతి

- రాత్రివేళలో లైట్లు సరిగా లేక.. వందకుపైగా వాహనాల రాకపోకలు
- ఆ ప్రాంతమంతా మాంసపు ముద్దలతో భయోత్పాతాన్ని కలిగించిన వైనం

న్యూఢిల్లీ: ఢిల్లీలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆగ్రా లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వేపై ఓ మహిళ మృతదేహం పలు వాహనాల రాకపోకలతో ఛిద్రమైంది. దీంతో ఆ ప్రాంతమంతా మాంసపు ముద్దలతో భయోత్పాతాన్ని కలిగించింది. ఈ ఘోర ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగ్రా లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వేపై శనివారం గుర్తు తెలియని మహిళ మతదేహం పడి ఉంది. రాత్రి కావడం..పైగా రహదారిపై లైట్లు సరిగా లేకపోవడంతో ఆ మతదేహాన్ని గమనించని వందల వాహనాలు పై నుంచి వెళ్లాయి. దీంతో శరీరంలోని ఒక్కో భాగం ఒక్కో చోట పడి ఆ ప్రాంతం భయానకంగా మారింది. అక్కడి పరిస్థితిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదు.

చిట్టీల వ్యాపారం..బలైన కుటుంబం

- తీసుకున్న డబ్బులు ఎలా చెల్లించాలో తెలియక.. ముగ్గురు పిల్లలకు ఉరేసి తండ్రి ఆత్మహత్య
- జీఎస్ఎన్ ఫౌండేషన్ పేరిట కోట్లాది రూపాయల వసూలు
- రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలో ఘటన



నవతెలంగాణ-శంకర్‌పల్లి

డబ్బులు ఎక్కువ వస్తాయన్న దురాశకు పోయి ఓ కుటుంబమే బలైంది. ఆ కుటుంబంతోపాటు అప్పులిచ్చిన వారు సైతం నిండా మునిగారు. జీఎస్ఎన్ ఫౌండేషన్ పేరిట వసూలు చేసిన డబ్బులు.. ఎట్లా ఇవ్వాలో తెలియక తన ముగ్గురు పిల్లలకు ఉరేసి, ఓ తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవికుమార్(35) ప్రయివేట్ ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. రెండేండ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా రాజాంలోని జీఎస్ఎన్ ఫౌండేషన్ (జీఎస్ఎన్ మల్టీ లెవెల్ మార్కెటింగ్) నిర్వహించే తిరుపతి రెడ్డితో పరిచయం ఏర్పడింది. ఆయన ప్రోద్బలంతో తనతో పాటు గ్రామంలోని పలువురిని చేర్పించి వారితో డబ్బులు కట్టించాడు. రూ.లక్ష కడితే రెండు నెలల తర్వాత నుంచి రూ. 50 వేలు అదనంగా ఇచ్చేవాడు. ఇలా తీసుకున్న డబ్బులకు ఐదు రెట్లు ఎక్కువగా చెల్లించడంతో కొన్నాళ్లపాటు దందా బాగానే సాగింది. ఒక్కొక్కరి దగ్గర ఎలా పడితే అలా లక్షలాది రూపాయలను తీసుకున్నాడు. డబ్బులిచ్చేవారు కూడా ముందూ వెనుక ఆలోచించకుండా ఇచ్చారు. సుమారుగా రూ.70 నుంచి 75 కోట్ల వరకు వసూలు చేసి ఫౌండేషన్‌ను నడిపించారు. కాగా తీసుకున్న డబ్బులను మొదట 12 నెలలు వరకు ఆ తర్వాత రెండు రెండు నెలలు తగ్గించుకుంటూ వచ్చాడు. తదనంతరం తీసుకున్న డబ్బులను మూడు నెలల వరకే ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. అయితే తీసుకున్న డబ్బులు మొదట బాగానే చెల్లించాడు. ఆ తర్వాతనే ఇబ్బంది ఏర్పడటంతో డబ్బులిచ్చినవాళ్లు ఒత్తిడి చేశారు. మరోవైపు గతేడాది డిసెంబర్‌లో జీఎస్ఎన్ ఫౌండేషన్ కార్యకలాపాలను నిలిపివేశారు. విషయం తెలుసుకున్న మృతుడు గ్రామస్తుల నుంచి ఒత్తిడి తట్టుకోలేక భార్య శ్రీలత, చిన్న కుమారుడు ఉదయ్ కిరణ్‌తో కలిసి టంగుటూరు నుంచి శంకర్‌పల్లికి కుటుంబాన్ని మార్చాడు. అయినా డబ్బులిచ్చిన వారి నుంచి ఒత్తిడి తగ్గలేదు. శంకర్‌పల్లికి వచ్చి బెదిరించడంతో మనస్తాపానికి గురయ్యాడు. కాగా, ఆదివారం ఉదయం అతని భార్య శ్రీలత.. తన తల్లిగారిల్లయిన బుల్కాపూర్ గ్రామానికి వెళ్ళింది. దాంతో రవికుమార్ చిన్న కుమారుడు ఉదయ్ కిరణ్‌ను వెంటబెట్టుకొని మొయినాబాద్‌లోని చిలుకూరు వెళ్లి.. అక్కడ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న తన ఇద్దరు పిల్లలు సాయికిరణ్ (6వ తరగతి), మోహిత్‌కుమార్‌ను (5వ తరగతి) ఇంటికి తీసుకొచ్చాడు. ఆదివారం అర్ధరాత్రి రవికుమార్.. తన ముగ్గురు పిల్లలు సాయి కిరణ్(13), మోహిత్ కుమార్(12), ఉదయ్ కిరణ్(6)ను ఉరేసి చంపాడు. అనంతరం తన పొలం వద్దకు వెళ్లి అందులోని షెడ్డులో తానూ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం ఉదయం ఇంటి పక్క వారు ఇంట్లోకి వెళ్లి చూడటంతో విషయం బయట పడింది. దాంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. నార్సింగ్ ఏసీపీ రమణగౌడ్, మోకిల సీఐ వీరబాబు, శంకర్‌పల్లి సీఐ వినాయక్ రెడ్డి, శంకర్‌పల్లి డీఐ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు కోటేశ్వరరావు, సంతోష్ రెడ్డి గ్రామానికి చేరుకొని విషయాన్ని ఆరా తీశారు. క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరించారు. అనంతరం నలుగురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మోకిల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



యూపీలో దారుణం

- కాన్పూర్‌లో ఇద్దరు బాలికల అనుమానాస్పద మృతి
- చెట్టుకు వేలాడుతూ కనిపించిన వైనం
- వారిపై లైంగికదాడి జరిగిందని కుటుంబీకుల ఆరోపణల
- బీజేపీ పాలనపై మహిళా సంఘాల ఆగ్రహం

లక్నో : బీజేపీ పాలిత యూపీలో మహిళలకు, బాలికలకు రక్షణ కరువైంది. కాన్పూర్‌లో ఇద్దరు బాలికలు అనుమానాస్పద స్థితిలో మరణించారు. వారు చెట్టుకు వేలాడుతూ కనిపించారు. బాలికల అనుమానాస్పద మృతిపై వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వారిపై లైంగికదాడి జరిగిందని ఆరోపించారు. ఇప్పుడు ఈ ఘటన యూపీలో సంచలనంగా మారింది.పోలీసులు, మృతుల కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. కాన్పూర్‌లోని ఘతంపూర్ లో చెట్టుకు వేలాడుతున్న ఇద్దరు టీనేజ్ బాలికల మృతదేహాలు లభ్యమయ్యాయి. వారిలో ఒకరు 14 ఏండ్లు, ఇంకొకరు 16 సంవత్సరాలు ఉంటారు. బాలికలపై సామూహిక లైంగికదాడి జరిగిందనీ, దుండగుల బెదిరింపులకు వారు ఆత్మహత్యకు పాల్పడ్డారని బాలికల బంధువులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఇటుక బట్టీ కాంట్రాక్టర్ రామ్‌రూప్ నిషాద్ (48), అతని కుమారుడు రాజు (18), మేనల్లుడు సంజయ్ (19)లను అరెస్టు చేశారు.

ఇద్దరు బాలికలు తమ కుటుంబాలతో కలిసి ఇటుక బట్టీలో పనిచేసేవారు. ఘతంపూర్ పోలీసులకు బుధవారం అర్ధరాత్రి ఆత్మహత్యపై సమాచారం అందిందనీ, రాజు, సంజయ్‌లపై సామూహిక లైంగికదాడి, ఆత్మహత్యకు ప్రేరేపించడం, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేసినట్టు అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ హరీశ్ చందర్ తెలిపారు. దూరపు బంధువులైన ఇద్దరు బాలికల కుటుంబీకులు తమ కూలీ డబ్బులు తీసుకుని బుధవారం మార్కెట్‌కు వెళ్లగా, ఇద్దరు బాలికలు అక్కడే ఉంటున్నారని పోలీసు అధికారి చెప్పారు. రాజు, సంజయ్‌లు తమ ఇంటికి వచ్చి బాలికలకు బలవంతంగా మద్యం తాగించి, ఆ తర్వాత వారిపై లైంగికదాడి చేశారని కుటుంబీకులు ఆరోపించారు. "వారు ఈ చర్యను మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించారు. ఇద్దరు అమ్మాయిల అభ్యంతరకరమైన చిత్రాలను కూడా తీశారు" అని చందర్ చెప్పారు. బాలికల తల్లిదండ్రులు తమ ఫిర్యాదులో తమ కుమార్తెలు దానిని ధృవీకరించారని ఆయన తెలిపారు.

నిందితుల మొబైల్‌ల నుంచి బాలికల వీడియోలు, ఛాయాచిత్రాలను స్వాధీనం చేసుకున్నామనీ, వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపుతామని పోలీసులు చెప్పారు. శవపరీక్ష పూర్తయిందనీ, నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై మహిళా సంఘాలు స్పందించాయి. యోగి సర్కారు పాలనలో రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశాయి. నిందితులను కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాయి.

రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం

ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ ప్రారభం


- ఎన్‌టీపీసీ రెండో యూనిట్ ప్రారంభం..
- 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- పెద్దన్నలా సహకారం అందించాలి : సీఎం రేవంత్
- పీఎంకు స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, మంత్రి సీతక్క

నవతెలంగాణ-
ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ భరోసా ఇచ్చారు. తెలంగాణలో గడిచిన పదేండ్లలో రూ.వేల కోట్ల పనులు ప్రారంభించినట్టు చెప్పారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటుచేసిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ప్రధానికి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన.. చేపట్టాల్సిన రూ.6697 కోట్ల అభివృద్ధి పనులతో పాటు దేశవ్యాప్తంగా రూ.56వేల కోట్లతో చేపడుతున్న పలు ప్రాజెక్టుల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని జాతికి అంకితం చేశారు. అనంతరం జరిగిన సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి, తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఎన్‌టీపీసీ రెండో యూనిట్ ప్రారంభించామని, దీంతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని వెల్లడించారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత పదేండ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు.

అభివృద్ధికి ఘర్షణ వైఖరి ఆటంకం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంతో ఎలాంటి ఘర్షణ వాతావరణానికి వెళ్లబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకెళ్తామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని.. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఎన్టీపీసీ పవర్ ప్రాజెక్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంది కానీ 1600 మెగావాట్లకే పరిమితమైందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి పెద్దన్నలా ప్రధాని మోడీ సహకరించాలని కోరారు. హైదరాబాద్ మెట్రోకు, మూసీ నది అభివృద్ధికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో స్కైవేల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ సోయం బాపురావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, ఎస్పీ గౌస్ ఆలం, బీజేపీ ఎంపీ ఖుష్బుగుప్తా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గోస్ ఆలం, బీజేపీ ఎంపీ ఖుష్బుగుప్తా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), సీసీఐ నాయకుల అరెస్ట్

జిల్లాకు ఇచ్చిన హామీలపై మాట్లాడని మోడీ : నేతల ఆగ్రహం

ఆదిలాబాద్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పూసం సచిన్‌తో పాటు సీసీఐ సాధన కమిటీ కోకన్వీనర్ అరవింద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరిని వేర్వేరు పోలీస్టేషన్లకు తరలించారు. జిల్లాకు వచ్చిన మోడీ ప్రజలు కోరుతున్న సీసీఐ పరిశ్రమ పున:ప్రారంభం, ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వేలైన్ మంజూరు, విమానాశ్రయ నిర్మాణం, గిరిజన సెంట్రల్ యూనివర్సిటీ, టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుపై మాట్లాడకుండా.. వేరే జిల్లాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను ప్రారంభించారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లు వేసి గెలిపించిన ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు మాత్రం ఎలాంటి అభివృద్ధి ప్రాజెక్టులూ మంజూరు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వ పదేండ్ల కాలంలో జిల్లాలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదన్నారు. అయినప్పటికీ జిల్లా ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించారని, జిల్లా ప్రజల రుణం తీర్చుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

సంపాదకీయం

ఇదీ జుమ్లాయేనా?


ఎట్టకేలకు 11 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వెలువడిన హౌస్ హోల్డ్ ఎక్స్‌పెండేచర్ సర్వే రిపోర్టు ప్రకారం దేశంలో పేదరికం ఐదు శాతానికి తగ్గిందని నిటిఅయోగ్ చెబుతున్నది. కానీ ఇదే నిటిఅయోగ్ 'మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్' రిపోర్టులో దేశంలో పేదరికం 11.28 శాతం ఉన్నదని పేర్కొంది. ఇవి రెండు సర్వేలు కూడా 2022-23కు సంబంధించి చేసినవే. నిటిఅయోగ్ నివేదికకు ప్రాతిపదికలు ఏమిటో తెలియదు. దేశంలో పేదరికం ఐదు శాతానికి తగ్గిందంటూ అంటే, దేశంలో కేవలం 7కోట్ల మందే పేదలు ఉన్నారని చెప్తూ 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్ ఎందుకిస్తున్నట్టు?

నరేంద్రమోడీ ఏలుబడిలో పదేండ్లలో ఏకంగా పాతికకోట్ల మంది దారిద్ర్యం నుంచి బయటపడ్డారంటున్న నిటిఅయోగ్ లెక్కలు వెలువడటానికి కొద్దిరోజుల ముందు దావోస్ సదస్సు సందర్భంలో ఆక్స్‌ఫామ్ అసమానతలమీద తన నివేదిక వెలువరించింది. శతకోటీశ్వరులు సహస్రకోటీశ్వరులవుతున్న ఈ ప్రపంచం నుంచి దారిద్ర్యాన్ని తరిమికొట్టడానికి మరో రెండువందలేండ్లు పడుతుందంటూ విమర్శించింది.

గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి నెలవారీ తలసరి వ్యయం 2011-12, 2022-23 మధ్య వార్షిక వృద్ధి రేటు ఇది దాదాపు నాలుగు శాతం మాత్రమే. ఇదే కాలంలో పట్టణ ప్రాంతాలలో కేవలం మూడు శాతం పెరుగుదల రేటు మాత్రమే నమోదయింది. దీనిలో ధనికుల, పేదల మధ్య దిగ్భ్రాంతికరమైన అసమానతల చిత్రం దాగి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఐదు శాతం మంది పేదలు ప్రతి నెలా ఒక్కొక్కరికి కేవలం రూ.1373 ఖర్చు చేస్తుంటే, ధనవంతులైన ఐదు శాతం మంది ఒక్కో వ్యక్తికి రూ.10,501 ఖర్చు చేస్తున్నారు. అంటే ధనిక వర్గాలకు చెందిన వారు పేదల కంటే దాదాపు 8 రెట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ఇది వారు విడుదల చేసి డేటా ప్రకారమే.

తాజాగా వెలువడే ఇలాంటి నివేదికలు ఒక ఎన్నికల జుమ్లాలేమో! లోక్‌సభ ఎన్నికలముందు, అవి ముగిసేవరకూ ఇటువంటి తప్పుడు తడక లెక్కలే ప్రజలముందుకు రావచ్చు. వేతనాలు తగ్గిపోతూ, ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న కాలంలో, పేదరికం పెద్దఎత్తున నాశనమైందని, నిరుద్యోగం సమసిపోయిందని కేంద్రప్రభుత్వ సంస్థలు ఎలా చెబుతాయి?

> **పేదరికం, దారిద్ర్య నిర్మూలన పథకాల రూపకల్పన నిమిత్తం ప్రభుత్వాలు ప్రపంచవ్యాప్తంగా వాస్తవాల అధ్యయనానికై కమిటీలు వేస్తుంటాయి. మన దేశంలో కూడా వివిధ కాలాల్లో నియమించిన లక్డావాలా, సురేశ్ టెండూల్కర్, సి.రంగరాజన్ కమిటీలు అటువంటివే. అవి ఆహార, వినిమయం, వ్యయం ప్రాతిపదికంగా దారిద్ర్యరేఖ నిర్ణయిస్తుంటాయి. ప్రపంచబ్యాంక్ అంతర్జాతీయ దారిద్ర్యరేఖ నిర్ణయిస్తుంటుంది. కనీస ఆహారం, దుస్తులు, ఆవాసం నీటిపై వ్యయమే ప్రాతిపదిక. వైద్యం, విద్య రవాణా వగైరాలను ఇది పరిగణనలోకి తీసుకోదు.**



నిటిఅయోగ్ నివేదిక సరైనదే అయితే, దేశంలో వినియోగం ఎందుకు తగ్గింది, ప్రభుత్వం తన రేషన్ పథకాలను మరింత విస్తరిస్తూ 80కోట్లమందికి ఉచిత రేషన్ ఎందుకు ఇస్తున్నదనేదే అసలు ప్రశ్న. తమ పాలనలో పేదలు పాతికకోట్లు తగ్గారని చెప్పుకోవడం ఎన్నికల ముందు బీజేపీకి అవసరం కాబట్టే ఈ జిమ్మిక్కులు.

పేదరికం, దారిద్ర్య నిర్మూలన పథకాల రూప కల్పన నిమిత్తం ప్రభుత్వాలు ప్రపంచవ్యాప్తంగా వాస్తవాల అధ్యయనానికై కమిటీలు వేస్తుం టాయి. మన దేశంలో కూడా వివిధ కాలాల్లో నియమించిన లక్డావాలా, సురేశ్ టెండూల్కర్, సి.రంగరాజన్ కమిటీలు అటువంటివే. అవి ఆహార, వినిమయం, వ్యయం ప్రాతిపదికంగా దారిద్ర్య రేఖ నిర్ణయిస్తుంటాయి. ప్రపంచబ్యాంక్ అంతర్జాతీయ దారిద్ర్యరేఖ నిర్ణయిస్తుంటుంది. కనీస ఆహారం, దుస్తులు, ఆవాసం నీటిపై వ్యయమే ప్రాతిపదిక. వైద్యం, విద్య రవాణా వగైరాలను ఇది పరిగణనలోకి తీసుకోదు.

ఎన్ఎస్ఎస్ఓ ఏమి చెబుతున్నదంటే, 2011-12లో ఆమోదించిన దాని ప్రకారం ఒక వ్యక్తికి ఒక రోజుకు అయ్యే ఖర్చు రూ.32 అయితే ద్రవ్యోల్బణాన్ని లెక్కలోకి తీసుకుంటే అది రోజుకు రూ.60లకు చేరుతుంది. ఎందుకంటే, గ్రామీణ భారత్‌లోని దిగువ ఐదు శాతం నుండి 10 శాతం జనాభా సగటు వ్యయం రూ.1782 ఉంటుంది. నిటిఆయోగ్ ప్రకారం.. పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన లేదా సబ్సిడీకి గ్యాస్ సిలిండర్‌లు వంటి వాటి ద్వారా అందుకున్న ఆహార బదిలీలు, సబ్సిడీలను పరిగణనలోకి తీసుకుంటే, దారిద్ర్య బాధితులు ఐదు శాతం లోపే ఉంటారు. అంతేగాక ఆరోగ్య సంరక్షణ, ఉచిత విద్య వంటి అంశాలను కూడా కలిపి చూడాలి అంటారు. ఎన్ఎస్ఎస్ఓ వారి తాజా కుటుంబ వినిమయ వ్యయం సర్వే (హెచ్‌సిఇఎస్) ప్రకారం, ఆహారం, పానీయాల మీద పేదలు పెడుతున్న ఖర్చు గ్రామీణ ప్రాంతాల్లో 52.9 శాతం నుంచి 46.4 శాతానికి తగ్గింది. అదే విధంగా పట్టణప్రాంతాల్లో అది 39.2 శాతానికి తగ్గింది. అయితే నిత్య జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలను, ఆహారోత్పత్తుల ధరల్లో ఆకస్మిక ఎగుడు దిగుళ్లకు, పెరిగి కూర్చున్న విద్యుత్, ఆయిల్, వంటగ్యాస్ రేట్లు, విద్య, వైద్యం, రవాణా, ఇంటి అద్దెలు పెరుగుదల వగైరాలను పరిగణనలోకి తీసుకుని జీవన వ్యయాన్ని లెక్కిస్తే దారిద్ర్యరేఖను పెంపు చేయాల్సి ఉంటుంది. కాలంతో పాటు మనుషుల అవసరాలు వారు అట్టడుగు వారికైనా, మధ్య తరగతులవారికైనా పెరుగుతూ ఉంటాయి. కేవలం కూడు, గూడు, బట్ట మాత్రమే మనిషిని ఈ 21వ శతాబ్దంలో సంతృప్తి పరచవు. దారిద్ర్యం తగ్గుదల ప్రభావం కాగితాలపై లెక్కల్లోగాక ఆ శ్రేణి ప్రజల జీవనంలో ప్రతిఫలించాలి.

రామరాజ్యంలో నాజీ నమూనా



సంగిరెడ్డి హనుమంత రెడ్డి
949020 4545

రెండవ ప్రపంచ యుద్ధనీడలో జర్మని నరమేధానికి పాల్పడింది. హిట్లర్ 60 లక్షల యూదులు, 10 లక్షల పోలండ్ పౌరులు, 2 లక్షల జిప్సీలు, 70 వేల వికలాంగ జర్మన్లు, లెక్కలేనంత మంది రాజకీయ ప్రత్యర్థులను చంపాడు. 1928లో జర్మన్ పార్లమెంటు రీచ్స్టాగ్‌లో నాజి పార్టీకి 2.6శాతం ఓట్లే ఉన్నాయి. 1929 మహామాంద్యంలో బ్యాంకులు, వ్యాపారాలు మూతపడ్డాయి. ఉపాధులు ఊడాయి. మధ్యతరగతి నిరుపేదలయ్యారు. ఈ స్థితిలో నాజి అబద్ధ ప్రచారం ప్రజల్లో ఆశలు పెంచింది. 1932కు 37శాతం ఓట్లు సాధించింది. హిట్లర్ జనాలను కుదిపాడు."బలమైన దేశాన్ని నిర్మిస్తాను. పాతపాలక తప్పులను దిద్ది జర్మన్ గౌరవాన్ని పెంచుతాను. ఉద్యోగాలిచ్చి యువతకు భద్రత కల్పిస్తాను. జర్మనీ విరుద్ధవిదేశీ కుట్రలను పెకలిస్తాను. "ఈ వాగాడంబర ప్రచారాలు హిట్లర్‌ను దేవదూతగా, రక్షకునిగా చిత్రించాయి. 30 జనవరి 1933న అధ్యక్షుడు హిండెన్బర్గ్ ఛాన్సలర్‌గా హిట్లర్‌ను చేశాడు. హిట్లర్ ప్రజాస్వామ్యాన్ని, పౌరహక్కులు, వాక్, పత్రిక, సమావేశ స్వేచ్ఛలను కూల్చాడు. 28 ఫిబ్రవరి 1933 మతోన్మాద, 3 మార్చి 1933 తోడ్పాటు చట్టాలు హిట్లర్‌ను నియంతను చేశాయి. ఆర్థిక, సైనిక, న్యాయ వ్యవస్థలను హిట్లర్ స్వాధీన పర్చుకున్నాడు. నిఘా, రక్షణ, పోలీసు, నిర్బంధ శాసన రహిత చిత్రహింసలు, సమీకరణ శిక్షాశిబిరాలతో సమాజాన్ని బంధించాడు. జర్మని భయంకర నేర రాజ్యంగా మారింది. 1938కి ఒకే ప్రజ, ఒకే సామ్రాజ్యం, ఒకే నాయకుడు నినాదం మిన్నంటింది.

హిట్లర్ నాటి సమాజంలో జర్మన్ ఆర్య జాతి అగ్రస్థానంలో, యూదులు అధమ స్థానంలో ఇతరులు మధ్యలో ఉన్నారు. యూదులకు డబ్బే దేవుడని, దాని కోసం ఏ నేరమైనా చేస్తారని ప్రచారం చేశాడు. స్వచ్ఛ జర్మన్ జాతి నిర్మాణానికి అవాంఛితులను చంపాలన్నాడు. అపవిత్ర జర్మన్లకూ బతికే హక్కు లేదు.భారత మూలాల ఆదిమజాతి, నల్ల జాతి, రష్యన్లు, పోలండ్‌లు,యూదులు, మేధావులు, కమ్యూనిస్టులు నాసిరకంవారు. మానవత్వ అనర్హులు. 1933-38 మధ్య యూదులను భయపెట్టారు, పేదలను చేశారు, దేశీయత నుండి వేరు చేశారు. వారు దేశం వదిలి వెళ్ళారు. 1939-1945 మధ్య పోలండ్‌లో సమీకరణ శిబిరాల్లో, విషవాయు గదుల్లో బంధించి చంపారు. జాతి శుద్ధత పరీక్షల్లో నెగ్గని పసిపిల్లలను అనాథ శరణాలయాలకు తరలించి కూడునీళ్ళు ఇవ్వకుండా చంపారు. శుద్ధరక్త జర్మన్జాతీయులే పౌరులు. యూదులు, జర్మన్ల మధ్య వివాహాలు నిషేధం. వివాహేతర సంబంధాలు నేరం. యూదులు జాతీయ పతాకాన్ని ఎగురవేయరాదు. వ్యాపారాలు, ప్రభుత్వ సేవలు చెయ్యరాదు. ఆస్తులను అమ్మరాదు. యూదుల ఆస్తులను, ప్రార్థనా స్థలాలను దోచుకున్నారు. కాల్చారు, ఆక్రమించారు. ఈ1938 నవంబర్ హత్యాకాండ పగిలిన అద్దాల రాత్రిగా పేరుమోసింది. యూదులు ఎదపై పసుపుపచ్చ నక్షత్ర గుర్తును ధరించాలి. ఈ గుర్తున్నవారి సంపదను లాక్కొని ఇరుకుగదుల్లో బంధించి చంపారు.

హిట్లర్‌కు యువతపై మతోన్మాద ఆసక్తి. వారికి నాజి భావజాలాన్ని బోధించి బలమైన నాజి సమాజాన్ని స్థాపించవచ్చని నమ్మాడు. పిల్లలను బడుల లోపల, బయటా నియంత్రించాడు. పాఠశాలలను పవిత్రీకరించాడు. యూదులైన, తాను నమ్మని ఉపాధ్యాయులను తొలగించాడు. పిల్లలను వేరుచేశాడు. జర్మన్లు, యూదులు ఒకచోట కూర్చోరాదు. కలిసి ఆడరాదు. అవాంఛనీయ పిల్లలను అనగా యూదులు, వికలాంగులు, జిప్సీలను బడులనుండి వెలేశాడు. విషవాయు గదులకు పంపాడు. జర్మన్ విద్యార్థులకు నాజి విద్యా విధానంలో సుదీర్ఘ భావజాల శిక్షణ ఇప్పించాడు. పాఠ్య పుస్తకాలను తిరగ రాయించాడు. నాజి భావ సమర్థనకు జాతివాద శాస్త్రాలను ప్రవేశపెట్టాడు. గణితంలోనూ యూదు వ్యతిరేక ప్రచారం చేశాడు. పిల్లలను యూదు వ్యతిరేకులుగా, నమ్మకస్తులుగా, విధేయులుగా, హిట్లర్‌ను పూజించే వారిగా బోధనలు చేశారు. క్రీడల్లోనూ పిల్లల మధ్య హింస, శతృత్వ ధోరణులను రేపాడు. ముష్టి యుద్ధం పిల్లలను మగలక్షణాలతో, ఉక్కు మనస్కులుగా, బలంగా చేస్తుందని హిట్లర్ నమ్మకం. యువతలో జాతీయ వాదాన్ని నింపే బాధ్యతను యువ సంస్థలకు ఇచ్చాడు. పదేండ్ల పిల్లలు నాజి యువ బృందం జంగ్వోల్క్‌లో చేరాలి. 14 ఏండ్లకు నాజి యువ సంస్థ 'హిట్లర్ యూత్'లో చేరాలి. అక్కడ యుద్ధ పూజ, హింసశతృత్వాల కీర్తి, ప్రజాస్వామ్య ఖండన, కమ్యూనిస్టులు, అవాంఛనీయులు, యూదులు, జిప్సీలపై ద్వేషం నేర్పుతారు. కఠిన భావజాల, భౌతిక శిక్షణల తర్వాత 18 ఏళ్లవారు శ్రామికసేవలో చేరతారు. అక్కడ సాయుధ దళాల్లో, నాజి సంస్థల్లో చచ్చే వరకు పనిచేయాలి. సంపూర్ణ శిక్షణ తర్వాత (క్రూర నియంతృత్వ) నాయకుడు ఫ్యూరర్(ప్రాతినిధ్య రక్త పతాకం కిందనా శక్తియుక్తులను, బలాన్ని దేశరక్షకుడు హిట్లర్‌కు అంకితం చేస్తానని, ఆయన కోసం ప్రాణాలను అర్పించడానికి సిద్ధంగా ఉన్నానని, ఇందుకు దేవుడు సాయం చేయాలని ప్రమాణం చేయాలి. నాజీ యూత్ లీగ్‌ను 1922లో స్థాపించారు. నాలుగేండ్ల తర్వాత హిట్లర్ యూత్‌గా మార్చారు. నాజి నియంత్రణలో యువ ఉద్యమాన్ని ఏకీకృతం చేయడానికి ఇతర యువ సంఘాలను రద్దుచేశారు. నిషేధించారు.

"మగవారి కంటే మహిళలు భిన్నమైన వారని పిల్లలకు నూరిపోస్తారు.ప్రజాస్వామ్య పోరాటాలలో స్త్రీపురుషుల సమాన హక్కుల కోసం పోరాడతారు. ఇది తప్పు. సమాజ నాశకం." ఇది నాజి సూత్రం. అబ్బాయిలకు ఉక్కుమనస్సు, హింస, పురుష గుణాలతో ఉండమని నేర్పుతారు. అమ్మాయిలకు మంచి తల్లులు కావాలని, స్వచ్ఛ ఆర్యన్ రక్తం గల పిల్లలను పెంచాలని బోధిస్తారు. వారు స్వచ్ఛ జాతిని కాపాడాలి. యూదులకు దూరంగా ఉండాలి. స్త్రీలు మగాళ్ల కార్య ప్రపంచంలో జోక్యం చేసుకోరాదు. ఇంటిని చూసుకోవాలి. పిల్లలకు నాజి విలువలను నేర్పాలి. ఆర్య సంస్కృతి, జాతి వాహకులుగా మెలగాలి. "పిల్లలను కనడంలో ప్రకృతి, విధి నిర్ణయించినట్లు జాతి పోరాటంలో స్త్రీలను సమ్మిళితం చేశాము. నా రాజ్యంలో తల్లి ప్రధాన పౌరురాలు. నాజి తల్లులందరూ సమానం కాదు. అవాంఛనీయ జాతిపిల్లలను కన్న తల్లులను శిక్షిస్తాము. వాంఛనీయ పిల్లలను కన్న తల్లులను సన్మానిస్తాము. ఆస్పత్రుల్లో ప్రత్యేక చికిత్సనిస్తాము. అంగళ్లలో, సినిమా, రైల్వే ఛార్జీలలో రాయితీలిస్తాము. అధిక సంతానవతులకు గౌరవ శిలువలను ప్రదానం చేస్తాము. నలుగురిని కన్నవారికి కంచు, ఆరుగురి అమ్మలకు వెండి, ఎనిమిది అంతకు మించి కన్న వారికి స్వర్ణ పతకాలను బహూకరిస్తాము." అని హిట్లర్ 1933లో ప్రకటించాడు. ఆశయాలను తప్పిన ఆర్య స్త్రీలను బహిరంగంగా కఠినంగా శిక్షించారు. యూదులు, పోలండ్ పౌరులు, రష్యన్లతో సంబంధాలు కొనసాగించిన వారిని గుండు గీయించి, ముఖాలకు నల్లరంగు పులిమి, దేశ గౌరవాన్ని పాడుచేశామని రాసిన అట్టలను మెడలో వేసి ఊరేగించారు. జైళ్ళలో పెట్టారు. ఈ స్త్రీలు ప్రజా గౌరవాన్ని, భర్తలను, కుటుంబ సభ్యులను పోగొట్టుకున్నారు.

ఆకట్టుకునే నినాద భాషను, మాధ్యమాలను నాజీలు మోసపూరితంగా వాడారు. హింసా ప్రణాళికలను సంకేత పదాలతో సూచించారు. బొమ్మలు, సినిమాలు, గోడ పత్రికలు, కరపత్రాలతో అనుకూల ప్రచారం చేశారు. ప్రతిపక్షీయులను చీడ తెగులు, పురుగులు, చెదలు, ఎలుకలు, పందికొక్కులు అని తిట్టేవారు. నాజీలే సమస్యలను పరిష్కరించగలరు. మమ్ములనే గెలిపించండన్నారు. మోసపూరిత, ఆకర్షక పద బంధాలు వాడారు. సామాన్య ప్రజలు ప్రపంచాన్ని నాజి కళ్ళతో చూశారు. నాజి భాష మాట్లాడే వారు. హిట్లరే అభివృద్ధిని సాధించగలడని నమ్మేవారు. యూదులను, నాజియేతరులను అసహ్యించుకునేవారు. జర్మన్లందరు నాజీలు కాదు. కొందరు దాడి, చావుకు భయపడకుండా నాజీయిజాన్ని ఎదిరించారు. అధికులు నిరాసక్తిగా ఉన్నారు. పోరాట యోధుడు పాస్టర్ నీమొల్లర్ జనాల నిశ్శబ్దాన్ని, నిరసన పోరాట రాహిత్యాన్ని ఎత్తిచూపారు. రెండవ ప్రపంచ యుద్ధం మే 1945లో మిత్రపక్షాలకు (ఇంగ్లండ్, ఫ్రాన్స్, యూఎస్ఎస్ఆర్, అమెరికా) జర్మని లొంగిపోయింది. శత్రుపక్షాల చేతుల్లో అవమానకర మరణాన్ని ఊహించిన హిట్లర్, తన ప్రియురాలు, ప్రచార మంత్రి గోబెల్స్, అతని కుటుంబ సభ్యులు తాము దాక్కున్న బంకర్ (భూగర్భ రక్షణ గృహం)లో ఏప్రిల్‌లోనే స్వీయ హత్య చేసుకున్నారు.



> **జర్మన్లందరు నాజీలు కాదు. కొందరు దాడి, చావుకు భయపడకుండా నాజీయిజాన్ని ఎదిరించారు. అధికులు నిరాసక్తిగా ఉన్నారు. పోరాట యోధుడు పాస్టర్ నీమొల్లర్ జనాల నిశ్శబ్దాన్ని, నిరసన పోరాట రాహిత్యాన్ని ఎత్తిచూపారు. రెండవ ప్రపంచ యుద్ధం మే 1945లో మిత్ర పక్షాలకు (ఇంగ్లండ్, ఫ్రాన్స్, యూఎస్ఎస్ఆర్, అమెరికా) జర్మని లొంగిపోయింది. శత్రుపక్షాల చేతుల్లో అవమానకర మరణాన్ని ఊహించిన హిట్లర్, తన ప్రియురాలు, ప్రచారమంత్రి గోబెల్స్, అతని కుటుంబ సభ్యులు తాము దాక్కున్న బంకర్ (భూగర్భ రక్షణ గృహం)లో ఏప్రిల్‌లోనే స్వీయ హత్య చేసుకున్నారు.**

> **"మగవారి కంటే మహిళలు భిన్నమైనవారని పిల్లలకు నూరిపోస్తారు.ప్రజాస్వామ్య పోరాటాలలో స్త్రీపురుషుల సమాన హక్కుల కోసం పోరాడతారు. ఇది తప్పు, సమాజ నాశకం." ఇది నాజి సూత్రం. అబ్బాయిలకు ఉక్కుమనస్సు, హింస, పురుషగుణాలతో ఉండమని నేర్పుతారు. అమ్మాయిలకు మంచి తల్లులు కావాలని, స్వచ్ఛ ఆర్యన్ రక్తంగల పిల్లలను పెంచాలని బోధిస్తారు. వారు స్వచ్ఛ జాతిని కాపాడాలి. యూదులకు దూరంగా ఉండాలి. స్త్రీలు మగాళ్ల కార్యప్రపంచంలో జోక్యం చేసుకోరాదు. ఇంటిని చూసుకోవాలి. పిల్లలకు నాజి విలువలను నేర్పాలి. ఆర్య సంస్కృతి, జాతి వాహకులుగా మెలగాలి.**

తడి ఆరని జ్ఞాపకం...



రాంపల్లి రమేష్
9490099038

పొత్తూరి వెంకటేశ్వర్‌రావు గారి గురించి వినడమే తప్ప అప్పటివరకూ ఆయనను ఎరిగిందిలేదు. కానీ మొదటిసారి ఆయనను కలుసుకున్న ఆ సందర్భం మాత్రం జ్ఞాపకమై ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. అది ప్రజానాట్యమండలి తిరుపతిలో అన్నమయ్య స్మృతిలో "ఆలాపన" కార్యక్రమం నడుపుతున్న సమయం. "ఆలాపన" ప్రజానాట్యమండలి చరిత్రలో ఓ మైలురాయి. తెలుగు కళారంగాన్ని ఓ కుదుపు కుదిపింది. అప్పట్లో దానిపై అనేక ఆసక్తులు, ఆశ్చర్యాలు, అనుమానాలు, అభినందనలు..!

"ప్రజానాట్యమండలి అభ్యుదయ మార్గం వీడి ఆధ్యాత్మికమార్గం పట్టిందా..?" అనే అనుమానాలూ, "అన్నమయ్యలోని అభ్యుదయ కోణాన్ని ఎలుగెత్తుతోంది" అంటూ అభినందనలూ పత్రికల్లో పతాక శీర్షిలుగా, టీవీల్లో చర్చావేదికలుగా వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు వీటితో నిమిత్తం లేకుండా జనం హోరెత్తుతోంది...! అదిగో ఆ హడావిడిలో తల మునకలై ఉండగా వచ్చిందో ఫోన్...

"హలో ఎవరండీ.." అడిగాను.. అవతలి వైపు నుంచి

"బాబూ.. నా పేరు పొత్తూరి వెంకటేశ్వర్‌రావు.. మీరు ప్రజానాట్యమండలి కార్యదర్శి రమేష్ గారేనా.."

నాలో ఒక్కసారిగా ఏదో తెలియని ఉద్వేగం. అంత పెద్ద మనిషి నాకు ఫోన్ చేయడమేమిటీ, ఆయనకు నేనెలా తెలుసూ, నా ఫోన్ నంబరు ఎలా తెలుసూ అన్న సందేహాల మధ్య బదులిచ్చాను.

"సర్ నమస్కారం.. నేను రమేష్‌నే మాట్లాడుతున్నానండీ.."

"బాబు.. నేను మనవాళ్లందరినీ కలిసి మాట్లాడాలనుకుంటున్నాను. వీలవుతుందా?"

ఆయనంతటివారు అడిగితే కాదనగలమా..! అందుకే మరో ఆలోచనే లేకుండా..

"మీరడగమూ మేము కాదనడమూనా... సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం.. ప్రారంభ సభలో మీరు సందేశమిచ్చి వెళ్లచ్చు. తప్పకుండా రండి సర్"

"నాకు 6 గంటలకు ట్రైన్ ఉంది. ఇప్పుడు మన వాళ్లంతా ఎక్కడున్నారు? ఇప్పుడు కలవడం వీలవుతుందా?"


"సర్ ఇప్పుడు 'పాట- ప్రయోజనం' అనే అంశంపై ఓ చర్చాగోష్టిలో ఉన్నాం.." నేను చెప్పడం ముగించకముందే...

"మరీ మంచింది.. ఇప్పుడు నేను రావొచ్చా.."

"తప్పకుండా రావొచ్చు సర్"

"అరగంటలో అక్కడుంటాను.. నాకొక పది నిమిషాల సమయమివ్వండి చాలు.." అని ముగించారు. నాలో ఆనందంతో పాటే తెలియని ఆందోళన.. వెంటనే మిత్రులతో విషయం చర్చించాను. అందరూ సంతోషించారు. అనుకున్నట్టుగా సరిగ్గా అరగంటలో తెలుగుతనానికి నిలువెత్తు రూపంలా అక్కడ ప్రత్యక్షమయ్యారాయన! సాదరంగా ఆహ్వానించి మాట్లాడమని కోరాం.. ఆయన మాట్లాడటం ప్రారంభించారు..

"పిలవని పేరంటానికి కోరి వచ్చాను. నా వల్ల అంతరాయమేదైనా కలిగితే మన్నించండి. ఎందుకో మిమ్మల్ని కలుసుకోవాలనే బలీయమైన కోరిక నన్నిందుకు ప్రేరేపించింది. అనుమతించినందుకు కృతజ్ఞతలు... తిరుమల తిరుపతి దేవస్థానం సలహా మండలి సమావేశాల కోసం ఇక్కడికి వచ్చాను. ఈ రెండు రోజులుగా మీ కార్యక్రమాల పట్ల వ్యక్తమవుతున్న ప్రజా స్పందనను, అనేక అభిప్రాయాలను మీడియా ద్వారా, మిత్రుల ద్వారా తెలుసుకుంటున్నాను. ఈ సందర్భంలో నేనిక్కడ ఉండటంచేత నాకీ కోరిక కలిగి ఉండవచ్చు... నిజానికి ప్రజానాట్యమండలితో నాకు ఏ సంబంధమూ లేదు. మీకు నేను ఏమీ కాను. ఇన్ని సంవత్సరాల నా జీవితంలో కనీసం మీ సభలు, సదస్సుల్లో ఎప్పుడూ అతిథిగా కూడా పాల్గొన్నది లేదు. అయినా ఎందుకో నాలో ప్రజానాట్యమండలి పట్ల ఏదో తెలియని ఆత్మీయత..! ఎంతో సాన్నిహిత్యం..!! ఎప్పుడూ దానితో సంభాషిస్తున్నట్టుగానే ఉంటుంది. నాకు సంబంధించినదేదో ఇక్కడ ఉందనిపిస్తుంది. బహుశా అది ఈ సమాజానికి చైతన్య మివ్వాలన్న ఆశయం అయి వుండవచ్చు.. ఈ ప్రజా జీవితాన్ని ఉన్నతీ కరించాలన్న ఆకాంక్ష కావొచ్చు.. ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకునే దృక్పథం కావొచ్చు.. మార్పు కోసం మీరు పడే ఆరాటంలో ఏదో ఒక మేరకు భాగం కావాలన్న నా తాపత్రయం కావొచ్చు.. అదే నన్నీరోజు ఇక్కడకు చేర్చింది. మీరొక గొప్ప ప్రయత్నంలో ఉండగా మిమ్మల్ని కలిసే ఈ అవకాశం రావడం యాదృచ్ఛికమే కావొచ్చు.. కానీ నాప్రియనేస్తం ప్రజానాట్యమండలిని ఇప్పటివరకూ ప్రత్యక్షంగా కలుసుకోలేకపోయాననే వెలితిని తీర్చింది ఈ సందర్భం. అభినందనలు బిడ్డలారా.. మీ ఆశయం చాలా గొప్పది.. కొనసాగించండి.. ప్రజానాట్యమండలి తెలుగు ప్రజల ఆస్తి.. దాన్ని కాపాడండి.." అని ముగించారు. అంతే.. ఆ ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది... పాత్రికేయరంగంలోనే కాదు, తెలుగు సాహితీ వనంలోనూ శిఖర సమానుడైన అంతటి వ్యక్తి.. తన అభివ్యక్తికి అవకాశమివ్వండని అడగడంలో కనబరిచిన నమ్రత, ఒక అభ్యుదయ భావజాలాన్ని, ప్రగతిశీల కార్యాచరణను అభినందించడంలో చూపిన నిబద్ధత.. నిత్యం స్ఫూర్తినిస్తూనే వున్నప్పటికీ... ఇప్పుడు ఆయన వర్థంతి సందర్భం ఈ జ్ఞాపకాల తేనెతుట్టెను మరోసారి కదిపింది. తెలుగువారికి ఆయనతో ఇలాంటి జ్ఞాపకాలు ఎన్నో కదా..! ఆ జ్ఞాపకాలకు మరణముంటుందా..?!



(నేడు పొత్తూరి వెంకటేశ్వరరావు నాలుగో వర్థంతి)

ఏకపార్టీ వ్యవస్థ ఏర్పాటే ధ్యేయం! ప్రతిపక్షాలే లక్ష్యం...

కాంగ్రెస్, మరికొన్ని ప్రతిపక్ష పార్టీల నుండి ఫిరాయింపులు జరిపేందుకు బీజేపీ పూర్తి స్థాయిలో ఆపరేషన్ చేపట్టింది. నితీష్ కుమార్‌కి చెందిన జెడి(యు), జయంత్ చౌదరికి చెందిన ఆర్‌ఎల్‌డిలను బీజేపీలోకి లాక్కున్న తర్వాత, వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎంఎల్ఎలు, మాజీ ఎంఎల్ఎలు, పలువురు నేతలు వరుసగా బీజేపీలోకి ఫిరాయిస్తున్నారు.

కేవలం గత నెల రోజుల కాలంలోనే, అస్సాంలో ఇరువురు కాంగ్రెస్ ఎంఎల్ఎలు రాష్ట్ర బీజేపీ ప్రభుత్వానికి మద్దతునిస్తున్నట్లు ప్రకటించారు. వారిలో ఒకరు అస్సాం కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడుగా వున్నారు. ఆ తర్వాత మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత అశోక్ చవాన్ బీజేపీలోకి ఫిరాయించారు. రాజస్థాన్‌లో, నాలుగుసార్లు ఎంఎల్ఎ, కాంగ్రెస్ గిరిజన నేత మహేంద్రజీత్ సింగ్ మాలవీయ అకస్మాత్తుగా బీజేపీతో సైద్ధాంతిక అనుబంధాన్ని పెంచుకున్నారు. గుజరాత్‌లో అసెంబ్లీలో కాంగ్రెస్ చీఫ్ విప్‌తో సహా ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్ఎలు బీజేపీలో చేరారు. పదవీ విరమణ చేస్తున్న రాజ్యసభ ఎంపి, ఐదుసార్లు లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపి, గిరిజన నేత నారన్ రత్వా ఆయన కుమారుడు వీరిని అనుసరించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో, బీజేపీలోనే ఫిరాయింపుదారులు వున్నారు. ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్ఎలు, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి)కి చెందిన మరో ఇద్దరు ఎంఎల్ఎలతో కలిసి బీజేపీలో చేరారు. బీహార్‌లో, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇద్దరు కాంగ్రెస్ ఎంఎల్ఎలు, ఆర్‌జెడి ఎంఎల్ఎ పాలక పక్షం వైపునకు మళ్లారు. అంతకు ముందు విశ్వాస పరీక్ష సందర్భంగా ముగ్గురు ఆర్‌జెడి ఎంఎల్ఎలు పార్టీ ఫిరాయించారు. జార్ఖండ్‌లో ఏకైక కాంగ్రెస్ ఎంపి గీతా కొడా బీజేపీలో చేరారు. నేతలు మరిన్ని అవకాశాల కోసమే ఈ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని భావిస్తే అదొక పొరపాటే అవుతుంది. కాంగ్రెస్‌ను మొత్తంగా ధ్వంసం చేయడానికి మరీ ముఖ్యంగా బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా వున్న రాష్ట్రాల్లో నాశనం చేయడానికి, అలాగే యావత్ ప్రతిపక్షాలను బలహీనపరచడానికి ఉద్దేశించబడిన ఫిరాయింపుల పర్వంలో ఇదొక భాగంగా జరుగుతోంది.

కాంగ్రెస్, కొంతమంది ప్రతిపక్ష నేతలను బీజేపీలోకి ఫిరాయించేలా, ఆ పార్టీలో చేరేలా బీజేపీ ద్వంద్వ ఎత్తుగడలకు పాల్పడుతోంది. ఇందుకోసం బలవంతపు చర్యలను ఉపయోగించడం, రాయితీల ఆశ చూపడం- అంటే బెదిరించడం, ప్రలోభపెట్టడం రెండూ ప్రయోగిస్తోంది. ఇందులో బెదిరింపు అంటే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను నేతలకు గురిపెట్టడం, ఇక ప్రలోభపెట్టడమంటే నేతలపై గల అన్ని అవినీతి ఆరోపణల నుండి విముక్తిని ప్రసాదించడం, ఎన్నికల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు ఇవ్వడం, పెద్ద మొత్తంలో ఉదారంగా డబ్బులు ఇవ్వడం వంటివి వున్నాయి. బీజేపీలో చేరడం వల్ల కలిగే లాభాలను కనుగొన్న వారిలో అనేకమంది అవినీతికి సంబంధించిన కేసులను లేదా దర్యాప్తును ఎదుర్కొంటున్నవారే. ఇందుకు అశోక్ చవాన్ ప్రధాన ఉదాహరణ. ఆదర్శ్ గృహనిర్మాణ కుంభకోణంలో ఆయన నిందితుడుగా వున్నారు. అంతకుముందు, ఎన్‌సిపిలో చీలిక వచ్చి విడిగా పార్టీ ఏర్పాటు చేసిన వారిలో అనేకమంది నాయకులు, బీజేపీతో చేతులు కలిపిన వారు అందరూ ఇ.డి చేపట్టిన అనేక కేసుల దర్యాప్తులను ఎదుర్కొంటున్న వారే. ఇతరులకు సంబంధించి, ఇక ఈ ప్రోత్సాహకాలన్నీ కూడా పూర్తిగా బేరసారాలతో కూడినవే. తమకు, తమ కుటుంబ సభ్యులకు మరిన్ని మెరుగైన అవకాశాల కోసమే వారు బీజేపీలో చేరారు.



> **కమల్‌నాథ్ లైక్స్ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత దుస్థితి మరింత బాగా అర్థమైంది. సీనియర్ నేత, పైగా మధ్యప్రదేశ్‌లో పార్టీకి సారధ్య బాధ్యతల్లో వున్న వ్యక్తి బాహాటంగానే హిందూత్వ ప్రమాణాలను ప్రశంసించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత, బీజేపీతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఆయన సుముఖత చూపారు. కారణాలేమైనా కానీ అక్కడ పనవ్వలేదు. కాంగ్రెస్ నేతల్లో ఇలాంటి వైఖరి, పరిస్థితి వుంటే, బీజేపీ-ఆర్ఎస్ఎస్‌కి వ్యతిరేకంగా ధృఢమైన, తీవ్రమైన పోటీ ఎన్నటికీ ఇవ్వలేదు.బీజేపీని ఎదుర్కొనాలంటే హిందూత్వ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా సాహసోపేతమైన, నిలకడతో కూడిన పోరాటాన్ని సైద్ధాంతికంగా, రాజకీయంగా చేయాల్సి వుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఇదొక అస్తిత్వ పోరాటమని ప్రతిపక్ష పార్టీలు గ్రహించాలి.**

ఇడి, సిబిఐ వంటి బెదిరింపు, బలవంతపు ఎత్తుగడలకు కూడా లొంగని వారికి జైలు ఊచలు వేచి చూస్తుంటాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా వున్న హేమంత్ సోరెన్ విషయంలో జరిగింది అదే. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు బెదిరింపులు కూడా అవే.ప్రతిపక్షాన్ని మొత్తంగా నిర్మూలించి, ఏక పార్టీ వ్యవస్థను నెలకొల్పాలన్నదే బీజేపీ నాయకత్వ లక్ష్యంగా వుంది. 'అస్సాంలో నిజమైన ప్రతిపక్షమంటూ ఏమీ లేదు' అని అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వా శర్మే స్వయంగా వ్యాఖ్యానించారు. ఎంఎల్ఎలందరూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు మద్దతునిచ్చే రాష్ట్రం ఇదే కానుందంటూ ఆయన ప్రగల్భాలు పలికారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌ల్లో ఇటీవల ముగిసిన రాజ్యసభ ఎన్నికల్లో జరిగింది చూస్తే ఇదంతా కూడా ఒక మాస్టర్ ప్లాన్ అని, దాని ప్రకారమే బీజేపీ వ్యవహరిస్తోందని స్పష్టమవుతోంది. ఉత్తరాదిన ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం వున్న హిమాచల్ ప్రదేశ్‌లో 68మంది సభ్యులు గల అసెంబ్లీలో 40మంది కాంగ్రెస్‌కు చెందినవారు కాగా, 25మంది బీజేపీకి చెందినవారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతునిచ్చే ముగ్గురు ఇండిపెండెంట్లు వున్నారు. అయినా కూడా ఇక్కడ బీజేపీ అభ్యర్థి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆరుగురు కాంగ్రెస్ ఎంఎల్ఎలు, ముగ్గురు ఇండిపెండెంట్లు బీజేపీ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. ఈ క్రమంలో, అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలో సుఖు ప్రభుత్వం ప్రమాదకరమైన పరిస్థితుల్లో పడింది.

ఉత్తరప్రదేశ్‌లో, 10 సీట్లకు ఎన్నికలు జరుగుతుండగా, సమాజ్‌వాదీ పార్టీకి అసెంబ్లీలో బలాన్ని బట్టి మూడు సీట్లు గెలుచుకోవచ్చు, కానీ ఎస్‌పికి చెందిన ఏడుగురు ఎంఎల్ఎలు పార్టీ ఫిరాయించి బీజేపీకి ఓటు వేశారు. వీరిలో ఎస్‌పి చీఫ్ విప్ కూడా వున్నారు. ఆ రకంగా బీజేపీ అదనంగా రెండు రాజ్యసభ స్థానాల్లో గెలుపొందింది. హిమాచల్ ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ మనుగడకు ముప్పుగా కూడా మారింది.ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీకి, దాని నాయకత్వానికి తీవ్ర ఆందోళన కలిగించింది. బీజేపీ అవినీతికర విన్యాసాలను ఎవరైనా నిరసించవచ్చు, కానీ తన కార్యకర్తల్లో, నేతల్లో ఏం జరుగుతోందో తెలుసుకోలేనంతగా కాంగ్రెస్ ఎలా నిద్రపోతోందన్నది ఇక్కడ ప్రశ్నగా వుంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించినా పార్టీ విభజించిన ఇల్లుగానే కొనసాగుతోందనేది స్పష్టమైంది.


కమల్‌నాథ్ లైక్స్ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత దుస్థితి మరింత బాగా అర్థమైంది. సీనియర్ నేత, పైగా మధ్యప్రదేశ్‌లో పార్టీకి సారధ్య బాధ్యతల్లో వున్న వ్యక్తి బాహాటంగానే హిందూత్వ ప్రమాణాలను ప్రశంసించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత, బీజేపీతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఆయన సుముఖత చూపారు. కారణాలేమైనా కానీ అక్కడ పనవ్వలేదు. కాంగ్రెస్ నేతల్లో ఇలాంటి వైఖరి, పరిస్థితి వుంటే, బీజేపీ-ఆర్ఎస్ఎస్‌కి వ్యతిరేకంగా ధృఢమైన, తీవ్రమైన పోటీ ఎన్నటికీ ఇవ్వలేదు.బీజేపీని ఎదుర్కొనాలంటే హిందూత్వ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా సాహసోపేతమైన, నిలకడతో కూడిన పోరాటాన్ని సైద్ధాంతికంగా, రాజకీయంగా చేయాల్సి వుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఇదొక అస్తిత్వ పోరాటమని ప్రతిపక్ష పార్టీలు గ్రహించాలి. రాబోయే ఎన్నికల సందర్భంగా మతోన్మాద-కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా, వారి వల్ల ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న ప్రమాదానికి వ్యతిరేకంగా శక్తివంతమైన ప్రచారాన్ని చేపట్టాలి. తద్వారా మాత్రమే ప్రజలను చైతన్యవంతులను చేసి బీజేపీని ఓడించగలుగుతాం.

(ఫిబ్రవరి 28 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

మెట్రో రెండో దశ పనులకు ముహూర్తం

8న ఫలక్‌నుమా వద్ద పాతబస్తీ మెట్రో రైలు ప్రాజెక్టుకు సీఎం శంకుస్థాపన

- రూ.2వేల కోట్లు.. 5.5 కిలో మీటర్లు
- ఫలక్‌నుమా నుంచి శాలిబండ, చార్మినార్, సాలార్జంగ్ మ్యూజియం మీదుగా ఎంజీబీఎస్ వరకు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రో రైలు రెండో దశ నిర్మాణ పనులకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 8న మెట్రో రైలు రెండో దశ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల మెట్రో మార్గానికి పనులను ప్రారంభించనున్నారు. ఫలక్‌నుమా నుంచి శాలిబండ, చార్మినార్, సాలార్జంగ్ మ్యూజియం మీదుగా ఎంజీబీఎస్ వరకు ఈ కారిడార్ అందుబాటులోకి రానుంది. ఈ మార్గంలో మొత్తం నాలుగు స్టేషన్లు ఉంటాయి. మొత్తం 5.5 కిలోమీటర్ల మార్గంలో చేపట్టనున్న ఈ నిర్మాణానికి సుమారు రూ. 2వేల కోట్ల వరకు ఖర్చు కానుంది.

కాగా, మెట్రో ప్రయాణం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా రెండో దశలో మొత్తం 70 కిలోమీటర్ల కొత్త రైలు మార్గాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ మేరకు రూట్ మ్యాప్‌లను ఖరారు చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో మూడు మార్గాల్లో మెట్రో రైలు అందుబాటులో ఉంది. మియాపూర్-ఎల్బీనగర్, రాయదుర్గం-నాగోల్, జూబ్లీ బస్ స్టేషన్-మహాత్మాగాంధీ సెంట్రల్ బస్ స్టేషన్ మధ్య మెట్రో కారిడార్లు ఉన్నాయి. కొత్తగా నిర్మించే 5.5 కి.మీ కారిడార్ అందుబాటులోకి వస్తే జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మీదుగా నేరుగా ఫలక్‌నుమా చేరుకోవచ్చు.

ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 8వ తేదీన (శుక్రవారం సాయంత్రం) పాతబస్తీలోని ఫలక్‌నుమా వద్ద పాతబస్తీ మెట్రో రైలు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. ఈ అలైన్‌మెంట్ దారుల్‌షిఫా-పురానిహవేలి- ఎటెబార్‌చౌక్ - అలీజాకోట్ల - మీర్ మోమిన్ దైరా - హరిబౌలి - శాలిబండ - షమ్‌షీర్‌గంజ్ - అలియాబాద్ గుండా వెళ్తుందని, ముందుగా అనుకున్నట్టుగానే ఫలక్‌నుమా మెట్రో రైలు స్టేషన్‌లో ముగుస్తుందని ఎండీ తెలిపారు. సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్‌నుమా నాలుగు స్టేషన్లు ఉంటాయని, అలైన్‌మెంట్, స్టేషన్‌లు స్మారక చిహ్నాలకు దాదాపు 500 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, చారిత్రక ప్రాముఖ్యత కారణంగా రెండు స్టేషన్‌లకు సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్ పేరు పెట్టినట్టు వివరించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగుల వరకు, స్టేషన్ స్థానాల్లో 120 అడుగుల వరకు రోడ్డు విస్తరణలో దాదాపు 1100 ఆస్తులు ప్రభావితమవుతాయని, ఈ ప్రాజెక్టుకు రోడ్డు విస్తరణ, వినియోగాల తరలింపుతో కలిపి దాదాపు రూ.2వేల కోట్లు ఖర్చు కానుందని ఎండీ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన విధంగా రోడ్డు విస్తరణలోగానీ, మెట్రో రైలు నిర్మాణంలోగానీ ఈ ప్రాంతంలో ఎలాంటి మతపరమైన లేదా వారసత్వ కట్టడాలు దెబ్బతినకుండా ఉండేలా ఇంజినీరింగ్ పరిష్కారాలను రూపొందిస్తున్నట్టు చెప్పారు.

ఈ లైన్‌ను ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట వరకు మరో 1.5 కి.మీ మేర పొడిగించనున్నట్టు వివరించారు. ఇది నాగోల్-ఎల్బీ నగర్-చాంద్రాయణగుట్ట - మైలార్‌దేవ్‌పల్లి -పీ7 రోడ్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌ల కొత్త ఎయిర్‌పోర్ట్ లైన్‌లో ప్రధాన ఇంటర్‌చేంజ్ స్టేషన్‌గా అభివృద్ధి అవుతుందని తెలిపారు.

రామోజీరావును కలిసిన సీఎం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం రామోజీ గ్రూప్ సంస్థల చైర్మెన్ రామోజీరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదిలాబాద్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న ఆయన నేరుగా ఫిల్మ్ సిటీకి వెళ్లారు. గంటకుపైగా రామోజీతో వివిధ అంశాలపై చర్చించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో అభివృద్ధి జరుగుతున్న తీరు, మారిన ప్రజాపాలన విధానాలపైనా వారిరువురూ మాట్లాడుకున్నారు. అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ నెలకున్న రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు, వివిధ పార్టీలు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ భేటీలో సీఎం వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఈనాడు ఎండీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆ ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి కూనంనేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సేకరిస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన సోమవారం లేఖ రాశారు. వరి ధాన్యానికి బహిరంగ మార్కెట్‌లో క్వింటాలుకు రూ.3,200 చెల్లిస్తున్నారనీ, పౌరసరఫరాల శాఖ రూ.2,183 నుంచి రూ.2,203 మాత్రమే చెల్లిస్తున్నదని వివరించారు. విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాల కోసం సేకరిస్తున్న ధాన్యానికి కేవలం రూ.2,140 ఇస్తున్నారని తెలిపారు. దీంతో రైతులకు తీరని నష్టం కలుగుతున్నదని పేర్కొన్నారు. విత్తన ఉత్పత్తి చేసిన రైతులకు బోనస్ ఇవ్వలేదని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధర ప్రకారం క్వింటాలుకు రూ.3,200 చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎన్నికల హామీ మేరకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

తునికాకు టెండర్లు పూర్తి చేయాలి

- కొమ్మ కొట్టు పనులు ప్రారంభించాలి
- ఆదివాసీలకు జీవనోపాధి కల్పించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-చర్ల

నిరుపేద ఆదివాసీలకు రెండవ పంటగా ఉన్న తునికాకు సేకరణ పనుల కోసం తునికాకు టెండర్లను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలోని బీఎస్ రామయ్య భవన్‌లో మండల కార్యదర్శి కారం నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అటవీ ఉత్పత్తుల సేకరణలో ఆదివాసీలకు మొదటి నుంచి ఉన్న హక్కును సద్వినియోగం చేసుకోవడానికి తునికాకు టెండర్లను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. టెండర్లు పూర్తిచేసి కొమ్మ కొట్టు (ప్రూనింగ్) పనులు ప్రారంభిస్తే సుమారు 50 రోజుల వ్యవధిలో తునికాకు ఏపుగా పెరిగి ఆదివాసీలు ఆకు సేకరించడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. తునికాకు సేకరణ వల్ల మండు వేసవిలో సైతం ప్రతి ఒక్క ఆదివాసీ కుటుంబం రూ.10,000 నుండి రూ.50 వేల వరకు సంపాదించుకోవడానికి వీలవుతుందన్నారు. సాధారణంగా ఫిబ్రవరి చివరి వారం వరకు కొమ్మ కొట్టు పనులు చేయాల్సి ఉండగా అటు ప్రభుత్వం ఇటు అటవీ శాఖ అధికారులు పట్టించుకోకలేదని, లేకుంటే ఈ పాటికి ప్రూనింగ్ పనులు పూర్తి కావాల్సి ఉందని అన్నారు. సమయానుసారంగా ప్రూనింగ్ పని చేయించినట్లయితే ఏప్రిల్, మే మొదటి వారం వరకు తునికాకు సేకరణ ముమ్మరంగా ఉండేదని తెలిపారు. అటు మధ్యప్రదేశ్, జర్ఖండ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే టెండర్లు 90 శాతం పూర్తి అయ్యాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ అధికారులు చొరవ చూపి తెలంగాణలో టెండర్లను పూర్తిచేసి భద్రాచలం ఏజెన్సీ వాసులకు జీవనోపాధి కల్పించాలని కోరారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు బందెల చంటి, దొడ్డి హరినాగ వర్మ, తదితరులు ఉన్నారు.

ఉన్నత విద్యామండలిని సందర్శించిన గ్లోబల్ వేల్స్ స్కిల్స్ బృందం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్లోబల్ వేల్స్ స్కిల్స్ బృందం, బ్రిటీష్ డిప్యూటీ హైకమిషన్ సోమవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని సందర్శించింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బి వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గరేత్ విన్ ఓవెన్, బ్రిటీష్ కౌన్సిల్ ప్రతినిధులు పియూష్ అవస్తి, జనక పుష్పనాథం, గ్లోబల్ వేల్స్ స్కిల్స్ ప్రతినిధులు డిప్యూటీ ప్రిన్సిపాల్ జో బాల్‌డ్విన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో 20 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్‌ల సమక్షంలో వారు అనుచరులతో పార్టీలోకి వచ్చారు. మేయర్ బంగి అనిల్ కుమార్ తో పాటు 20 మంది కార్పొరేటర్లను కాంగ్రెస్ నాయకులు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలి

- మార్చి 6న జరిగే ధర్నాకు తెలంగాణ రైతు సంఘం సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాడి రైతుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో బుధవారం నిర్వహించతల పెట్టిన ధర్నాకు తెలంగాణ రైతు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని లాలాపేట విజయ భవన్ ముందు జరిగే నిరసన కార్యక్రమంలో తమ కార్యకర్తలు ప్రత్యక్షంగా పాల్గొని వారికి సంఘీభావం తెలుపుతారని వెల్లడించారు. పాడిరైతులకు పదిహేను రోజులకోసారి బిల్లులు చెల్లించాలనీ, అన్ని జిల్లాల్లో కమీటీలు వేయాలనీ, విద్యుత్ అదికారుల వేధింపులుల ఆపాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బాకీ పడ్డ లీటర్‌కు రూ.4 ఇన్సెంటివ్, మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పాడి పశువులకు ఇన్సూరెన్స్ పథకం ప్రవేశ పెట్టాలని కోరారు. గడ్డి కట్టర్, పాలు పిండే మిషన్లతో పాటు 50 శాతం సబ్సిడితో దాణా సరఫరా చెయ్యాలని డిమాండ్ చేశారు.

ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.20 వేల కోట్ల దోపిడీ

- ఉచిత క్రమబద్ధీకరణ మాట తప్పిన కాంగ్రెస్
- సర్కార్ చర్యను నిరసిస్తూ మార్చి 6న ఆందోళన : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) పేరుతో ప్రజల నుంచి రూ. 20వేల కోట్లు దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఉప ముఖ్యమంత్రి, మంత్రులందరూ ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామనీ, ప్రజల దగ్గర ఎలాంటి చార్జీలు వసూలు చేయమని ఎన్నికల ముందిచ్చిన హామీకి కట్టుబడి ప్లాట్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల సొమ్ము దోచుకోవడమేనన్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అదే ప్రజల నుంచి ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారో చెప్పాలన్నారు. ఎల్ఆర్ఎస్‌పై కోర్టులో కేసు వేసిన మంత్రి కోమటిరెడ్డి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పైన మరోసారి కేసు వేయాలని సూచించారు. ఎన్నికల్లో గెలవడం కోసం ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికారంలో లేనప్పుడు ఒక తీరుగా, ఉన్నప్పుడు మరో తీరుగా కాంగ్రెస్ నేతలు, మంత్రులు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్లాట్ల రెగ్యులేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల కుటుంబాలకు లబ్ధి జరిగేలా ఎలాంటి చార్జీలు లేకుండా క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌తో ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, నియోజక వర్గ కేంద్రాల్లో నిరసన చేపట్టి అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకుంటే న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

14న 'ఢిల్లీ కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీ'లో వ్యవసాయ కార్మిక సంఘాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మార్చి 14న ఢిల్లీలోని రామ్ లీలామైదానంలో జరిగే కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీలో వ్యవసాయ కార్మిక సంఘాలు పాల్గొననున్నాయి. ఈ మేరకు సోమవారం బి.వెంకట్ (ఏఐఏడబ్ల్యూయూ), గుల్జార్ సింగ్ గోరియా (బీకేఎంయూ), అసిత్ గంగూలీ (ఏఐఎస్‌కేఎస్), ధీరేందర్ ఝా (ఏఐఎఆర్ఎల్ఎ), ధర్మేందర్ (ఏఐకేఎస్‌యూ) సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. బీజేపీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు, వ్యవసాయ కార్మికుల పోరాటాన్ని ఉధృతం చేసేందుకు ఢిల్లీలో జరిగే కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీలో వ్యవసాయ, గ్రామీణ కార్మికులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. చారిత్రాత్మక రైతు ఉద్యమం ముగింపు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతులు, వ్యవసాయ కార్మికులు పోరాడుతున్నారని పేర్కొన్నారు. వీరి పోరాటానికి తలొగ్గి మోడీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని బడా కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చేందుకు తీసుకొచ్చిన రైతు, ప్రజా వ్యతిరేక వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చిందని తెలిపారు. కానీ కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) డిమాండ్ అమలు కాలేదని పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు జీవనోపాధినందించే ఉపాధి హామీని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు.





పీఆర్సీ కమిటీకి వినతుల వెల్లువ

- చైర్మెన్ శివశంకర్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతిపాదనలు
- త్వరలోనే ప్రభుత్వానికి సిఫారసులు

ముగిసిన అభిప్రాయ సేకరణ గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) కమిటీకి పెద్దఎత్తున వినతులు వచ్చాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నుంచి పీఆర్సీ కమిటీ అభిప్రాయాలను సేకరిస్తున్న విషయం తెలిసిందే. అభిప్రాయ సేకరణకు సంబంధించి సమర్పించే గడువు సోమవారంతో ముగిసింది. పీఆర్సీ కమిటీ చైర్మెన్ ఎన్ శివశంకర్, సభ్యుడు బి రామయ్యను రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రతినిధులు హైదరాబాద్‌లో కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. తెలంగాణ వచ్చాక కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రెండో పీఆర్సీపై ఉద్యోగుల్లో భారీగా ఆశలు న్నాయి. మెరుగైన ఫిట్‌మెంట్‌ను ప్రభుత్వానికి సిఫారసు చేయాలంటూ పీఆర్సీ కమిటీకి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతిపాదనలను పీఆర్సీ కమిటీ క్రోడీకరించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఇతర అంశాలను పరిశీలించి సిఫారసులను రూపొందించి త్వరలోనే ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో ఐదు శాతం మధ్యంతర భృతి (ఐఆర్) అమలవుతున్నది. రెండో పీఆర్సీలో ఉద్యోగులకు ఎంత ఫిట్‌మెంట్ ఉండాలో ఆ కమిటీ సిఫారసు చేస్తుంది. కనీస, గరిష్ట వేతనం, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం, ఇంటి అద్దె భత్యం, (హెచ్ఆర్ఏ) వంటి అంశాల విషయంలో ఎంత ఉండాలో సూచనలు చేస్తుంది. ఆ తర్వాత వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది. ప్రభుత్వం ఏర్పడిన ఆర్నెల్లలోపు పీఆర్సీ సిఫారసులను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూణ్నెల్లు అవుతున్నది. ఇంకా నాలుగు నెలల సమయమే ఉన్నది.

గౌరవ ప్రదమైన వేతనాలు నిర్ణయించాలి : టీఎస్‌యూటీఎఫ్

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు గౌరవ ప్రదమైన వేతనాలను నిర్ణయించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) కోరింది. పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్, సభ్యుడు బి రామయ్యను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి, కోశాధికారి టి లక్ష్మారెడ్డి, కార్యదర్శులు ఎ వెంకట్, డి సత్యానంద్, ఈ గాలయ్య, పి మాణిక్ రెడ్డి, ఎ.సింహాచలం కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర జీఎస్‌డీపీ అభివృద్ధికి అనుగుణంగా వేతనాలుండాలని సూచించారు. కనీస వేతనం రూ.30 వేలు, గరిష్ట వేతనం రూ.2,48,150 ఉండాలని తెలిపారు. ఫిట్‌మెంట్ 30 శాతం ప్రకటించాలని సూచించారు. గతేడాది, జులై ఒకటి నుంచి ఆర్థిక లాభం కలిగించా లని కోరారు. ఉపాధ్యాయుల వేతన స్కేళ్ల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలన్నారు. ఇంక్రిమెంట్ రేటు ప్రారంభంలో మూడు శాతం ముగింపునకు రెండు శాతంగా ఉండాలని వివరించారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంను 5/10/15/20/25/30 ఆరు దశలుగా నిర్ణయించాలని సూచించారు. ఇంటి అద్దె అలవెన్సు గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరం తగ్గించాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 15 శాతం, మున్సిపాల్టీల్లో 17 శాతం, జిల్లా కేంద్రాల్లో 20 శాతం, జీహెచ్ఎంసీలో 24 ఉండాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలి : టీఎన్జీవో

ఉద్యోగులకు కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలని టీఎన్జీవో కేంద్ర సంఘం కోరింది. పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్‌ను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్, నాయకులు శ్రీకాంత్, హరికృష్ణ, కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శంకర్ తదితరులు కలిసి ప్రతిపాదనలు సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని కోరారు. కనీసవేతనం రూ.35 వేలు, గరిష్ట వేతనం రూ.2,99,100 ఇవ్వాలని సూచించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంను 5/10/15/20/25గా ఇవ్వాలని చెప్పారు. ఇంటిఅద్దె అలవెన్సును జీహెచ్ఎంసీలో 27 శాతం, మున్సిపల్ కార్పొరేషన్లలో 18.5 శాతం, మండల కేంద్రాల్లో 14 శాతం, మిగతా ప్రాంతాల్లో 11.5 శాతం చెల్లించాలని సూచించారు. రిటైర్మెంట్ గ్రాట్యుటీ రూ.24 లక్షలకు పెంచాలని కోరారు.

50 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలి : పీఆర్టీయూటీఎస్

ఉద్యోగులకు కనీస వేతనం రూ.35 వేలు నిర్ణయిస్తూ 50 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని పీఆర్టీయూటీఎస్ కోరింది. పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బి మోహన్‌రెడ్డి, పూల రవీందర్, మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి తదితరులు కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం 5/10/15/20/25గా ఇవ్వాలని సూచించారు. ఇంటి అద్దె భత్యం 15,17,24 శాతం శ్లాబులుగా ఉండాలని వివరించారు. కనీస వేతనం రూ.32 వేలు, గరిష్ట వేతనం రూ.2,95,460గా నిర్ణయించాలని టీజీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస రావు, ఎ సత్యనారాయణ తెలిపారు. 40 శాతం ఫిట్‌మెంట్‌ను నిర్ధారించాలని సూచించారు. మెరుగైన ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం పర్వత్‌రెడ్డి, జి సదానందంగౌడ్, హెడ్‌క్వార్టర్ సెక్రెటరీ టి పోల్‌రెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు పి ప్రవీణ్‌కుమార్, పి రావసుబ్బారావు కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలయ్యేలా సిఫారసు చేయాలని సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.37,500 ఇవ్వాలనీ, 60 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని టీఎస్‌జీహెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి కోరారు. ఉద్యోగులకు 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు 40 శాతం ఫిట్‌మెంట్‌ను మంజూరు చేయాలని టీఆర్టీఎఫ్ గౌరవాధ్యక్షులు మానేటి ప్రతాపరెడ్డి, అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి కావలి అశోక్‌కుమార్ కోరారు. ఉద్యోగులకు 40 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని ఆర్‌యూపీపీటీఎస్ అధ్యక్షులు సి జగదీశ్, ప్రధాన కార్యదర్శి ఎస్ నర్సిములు కోరారు. ఉద్యోగులకు 45 శాతం ఫిట్‌మెంట్‌ను ఇవ్వాలని పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ సూచించారు. ఉద్యోగులకు 30 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని బీసీటీఏ అధ్యక్షులు కె కృష్ణుడు కోరారు.

డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మొదటి రోజు 288 మంది అప్లై

- జిల్లాలు, సబ్జెక్టులు, రిజర్వేషన్ల వారీగా పోస్టులు వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మెగా డీఎస్సీకి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఆన్‌లైన్‌లో సోమవారం నుంచి ప్రారంభమైంది. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను గతనెల 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. మొదటిరోజు సోమవారం సాయంత్రం ఆరు గంటల నాటికి 456 మంది అభ్యర్థులు ఫీజు చెల్లించారు. వారిలో 288 మంది దరఖాస్తులను సమర్పించారు. దరఖాస్తుల సమర్పణకు వచ్చేనెల మూడో తేదీ వరకు గడువున్నది. వచ్చేనెల రెండో తేదీ వరకు డీఎస్సీకి దరఖాస్తు చేసే అభ్యర్థులు ఫీజు చెల్లింపునకు అవకాశమున్నది.

దరఖాస్తు ఫీజు రూ.వెయ్యి చెల్లించాలి. గతంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. డీఎస్సీ రాతపరీక్షలను ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీఆర్టీ)గా నిర్వహిస్తారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలా బాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి కేంద్రాల్లో రాతపరీక్షలుం టాయి. వాటి తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని విద్యాశాఖ తెలిపింది. 5,089 ఉపా ధ్యాయ పోస్టుల భర్తీకి గతేడాది సెప్టెంబర్ ఆరో తేదీన డీఎస్సీ నోటిఫికేషన్‌ను గత ప్రభుత్వం విడుదల చేయగా, 1,77,502 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఇతర వివరాలకు https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి జిల్లాలు, సబ్జెక్టులు, రిజర్వేషన్ల వారీగా వివరాలను పాఠశాల విద్యాశాఖ సోమవారం విడుదల చేసింది. డీఎస్సీ రాతపరీక్షల సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు.

విద్యార్హతలు.. నిబంధనలు

సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు కేవలం డీఎడ్ పూర్తిచేసిన అభ్యర్థులే అర్హులు. బీఎడ్ వారు పోటీపడే అవకాశంలేదు. స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) పోస్టులకు సంబంధిత మెథడ్‌లో బీఎడ్ పూర్తిచేసిన అభ్యర్థులే అర్హులు. నాలుగేండ్ల బీఎడ్ పూర్తిచేసిన వారు కూడా పోటీపడొచ్చు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) పోస్టులకు దరఖాస్తు చేసేవారు ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. దీంతోపాటు, యూజీ డీపీఈడీ కోర్సు పూర్తిచేసి ఉండాలి. డిగ్రీ పూర్తిచేసినవారు.. బీపీఈడీ కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి. బీఎడ్, డీఎడ్ చివరి సంవత్సరం/చివరి సెమిస్టర్ పరీక్షలు రాసినవారు కూడా దరఖాస్తు చేయొచ్చు. అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితికి కటాఫ్ తేదీగా 2023, జులై ఒకటో తేదీని నిర్ణయించారు. ఈ తేదీలోగా 46 ఏండ్లు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసేందుకు అర్హులు. కనిష్ట వయోపరిమితి 18 ఏండ్లుగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేండ్లు, మాజీ సైనికులకు మూడేండ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి ఐదేండ్లు, వికలాంగులకు పదేండ్లు సడలింపు ఉంటుంది. తెలంగాణ, ఏపీ టెట్, లేదా సెంట్రల్ టెట్ (సీ టెట్)లో అర్హత సాధించి ఉండాలి. గతంలో ఏజెన్సీ పోస్టుల్లో వంద శాతం గిరిజనులకే కేటాయించగా, ఈ నిబంధనను తాజాగా ఎత్తేశారు. అందరూ పోటీపడొచ్చు. ఎస్టీ రిజర్వేషన్ గతంలో ఆరు శాతం ఉండగా, ఇప్పుడు 10 శాతాన్ని వర్తింపజేస్తారు. గతంలో లోకల్, ఓపెన్ కోటా రిజర్వేషన్ 80:20 పద్ధతిలో ఉండగా, తాజాగా 95:5 నిష్పత్తిని అమలుచేస్తారు. అంటే స్థానికులకు 95 శాతం, ఓపెన్ కోటాలో ఐదు శాతం ఉద్యోగాలుంటాయి. అభ్యర్థుల స్థానికతను నిర్ధారించేందుకు గతంలో నాలుగు నుంచి పదో తరగతి వరకు చదువును పరిగణనలోకి తీసుకోగా, తాజాగా ఒకటి నుంచి ఏడో తరగతిని పరిగణిస్తారు. జీవో నెంబర్ మూడు ప్రకారం మహిళలకు సమాంతర రిజర్వేషన్లను అమలుచేస్తారు. అంటే మూడు పోస్టులుంటే ఒక పోస్టును మహిళకు కేటాయిస్తారు.

13 మందిపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

రాష్ట్రవ్యాప్తంగా 23,489 మంది గైర్హాజరు :ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మ్యాథమెటిక్స్, బాటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్-1 పరీక్షను నిర్వహించామని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 5,32,683 మంది దరఖాస్తు చేయగా, 5,09,194 (95.6 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. 23,489 (4.4 శాతం) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. సంగారెడ్డిలో 11 మంది, నిజామాబాద్ ఇద్దరు కలిపి మొత్తం 13 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులను నమోదు చేశామని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం మ్యాథమెటిక్స్, బాటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్-1 పరీక్షకు సెట్ బీ ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశామని వివరించారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులు వెళ్లి పరీక్షను పరిశీలించారని పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జరిగిందని తెలిపారు.

విద్యపై పెట్టే ఖర్చు .. భవిష్యత్తుకు పెట్టుబడి

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలు మౌలిక వసతులతో ఉండేలా మోడల్ ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రయోగాత్మకంగా కొడంగల్‌లో 25 ఎకరాల్లో పనులు మొదలు పెట్టామనీ, అవకాశమున్న ప్రతి నియోజకవర్గంలో ఇలాంటివి అందుబాటులోకి తేనున్నట్టు వెల్లడించారు. విద్యపై పెట్టేది ఖర్చుగా కాకుండా తమ ప్రభుత్వం భవిష్యత్తుకు పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నదని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హేతుబద్ధీకరణ పేరుతో ఆరు వేల పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు.

ఆయా కులవృత్తులు చేసే వారి పిల్లలు కూడా వాటినే చేయాలన్నట్టు ఫ్యూడల్ పద్ధతిలో బీఆర్ఎస్ పాలన కొనసాగిందని విమర్శించారు. ఆ విధానంలో మార్పు రావాలి, పేదవాని జీవితం మారాలి, అందుకు విద్యే సరైన మార్గమని రేవంత్ అభిప్రాయపడ్డారు. మనవడి పెంపుడు కుక్క చనిపోతే పశువైద్యుని మీద కేసు పెట్టిన మాజీ సీఎం కేసీఆర్, ఆయన ప్రభుత్వంపై పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఆడబిడ్డల పక్షాన ఏం చేశారని ప్రశ్నించారు. పెంపుడు కుక్కకే కేసు పెడితే ఆడబిడ్డ చావుకు కారణమైన వారిని ఉరి తియ్యాలని వ్యాఖ్యానించారు. ఉద్యోగాల కోసం తెలంగాణ తెచ్చుకున్న యువత ఆకాంక్షలను బీఆర్ఎస్ నెరవేర్చలేదనీ, పైపెచ్చు కనీసం ఆ విషయాన్ని అడిగేందుకు కూడా అవకాశమివ్వలేదని గుర్తుచేశారు. అందుకే యువత ఆ నలుగురి (కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత)ని కొలువుల నుంచి తొలగించారని ఎద్దేవా చేశారు. అలా తొలగించినందుకే ఇప్పుడు వేలాది మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో కూడా తీర్పు ఇవ్వాలని కోరారు.యధా రాజా...తథా ప్రజా అన్నట్టు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక ... ఉద్యోగ నియామకాల ప్రక్రియలో అడ్డంకులు లేకుండా ఉండేందుకు అధికారులు చాలా కష్టపడ్డారని కితాబిచ్చారు.

సామాజిక బాధ్యతగా చేయండి

టీచర్‌లు అంటే కేవలం జీత, భత్యాల కోసం చేసే ఉద్యోగులు మాత్రమే కాదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దే సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అధికారులకు సూచించారు. దేశంలోనే అనేక మంది ఉన్నతంగా ఎదగడం వెనుక ఉపాధ్యాయులు అందించిన బోధన ఉందని తెలిపారు. యువత వ్యసనాల బారిన పడకుండా విద్యతో పాటు సామాజిక బాధ్యతను నేర్పాలని సూచించారు.

విశ్వాసం కల్పించేందుకే...

రాష్ట్రంలోని యువతకు ఆత్మ విశ్వాసం కల్పించేందుకే నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. అంతే తప్ప కొంత మంది విమర్శిస్తున్నట్టు ప్రచారం కోసం కాదన్నారు. గడీల్లో బందీ అయిన పాలనను ప్రజల్లోకి తెచ్చామనీ, ఇప్పుడు ప్రజలకు స్వేచ్ఛ లభించిందని తెలిపారు. గత పాలనలో ఎప్పుడైనా సీఎంను చూశారా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడైతే రేవంతన్న అంటే వెంటనే వెనక్కి తిరిగి చూస్తున్నా..కదా?అని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల మధ్య స్పష్టమైన తేడాపై గ్రామాల్లోకి వెళ్లి చర్చించాలని కోరారు.

ఓర్వలేక విమర్శలు
-డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

ఉద్యోగాల జాతరను తలపిస్తూ నియామకపత్రాలు అందజేస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని విమర్శలు చేసినా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. నియామకాలన్నింటికి నోటిఫికేషన్లు వేయడమే కాకుండా ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగుల కోసం కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

గౌరవాన్ని నిలబెట్టుకోవాలి
-మంత్రి పొన్నం

సమాజం టీచర్లను గురుదేవోభవ అంటూ గౌరవిస్తున్నదనీ, ఆ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ టీచర్లకు సూచించారు. దేశాన్ని నిర్మించే విద్యార్థులను తయారు చేయాలని వారిని కోరారు. రాబోయే కాలంలో గ్రీన్ ఛానల్ ద్వారా గురుకులాలకు చెల్లింపులుంటాయని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే అభివద్ధి అన్ని రకాలుగా ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కష్టారావు, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు.

ఎంతమంది పోయినా నష్టం లేదు..

(మొదటిపేజీ తరువాయి)

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి ప్రస్తుత బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితకు టిక్కెట్లను ఖరారు చేస్తున్నట్టు కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీని వీడుతున్న నేతలనుద్దేశించి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ప్రస్తుత పరిస్థితి గురించి, కాంగ్రెస్ పాలన గురించి నేతలకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎదురే లేదనుకున్న టీడీపీ ఒకానొక సమయంలో ఘోరంగా ఓడిపోయిందని గుర్తు చేశారు. ఆ పార్టీ తిరిగి పుంజుకోలేదా..? అని ప్రశ్నించారు. అదే తరహాలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకోవటం ఖాయమనీ, కొద్ది రోజుల్లో పార్టీకి పునర్ వైభవం వస్తుందంటూ ధీమా వ్యక్తం చేశారు. అందువల్ల నాయకులు, కార్యకర్తలు నైరాశ్యంలో కూరుకుపోవాల్సిన అవసరం లేదంటూ ధైర్యం నింపేందుకు ప్రయత్నించారు.

ఒక్కో లోక్‌సభ నియోజకవర్గానికి ముగ్గురు సమన్వయకర్తలను నియమిస్తామంటూ కేసీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలుగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు బండి పార్థసారథి రెడ్డికి బాధ్యతలను అప్పగించారు. త్వరలోనే ఖమ్మంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. ఆ జిల్లాలో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన నేతలు నిరాశ చెందకుండా ముందుకు పోవాలనీ, తద్వారా ఎంపీ సీటును గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. తమ పాలనలో ప్రజలకు కావాల్సినవన్నీ చేశామనీ, అయినా బీఆర్ఎస్‌ను ఓడించారని వాపోయారు. కాంగ్రెస్ పాలనపై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని చెప్పారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ నాయకులకు సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించలేని రేవంత్ ప్రభుత్వం, తమ పార్టీకి మంచి అజెండాను అందిస్తుందని అన్నారు. అప్పుడు ప్రతిపక్షం రుచేంటో సర్కారుకు చూపిస్తామని ఆయన హెచ్చరించారు. కాగా కేసీఆర్ నిర్వహించిన ఈ సమీక్షా సమావేశానికి బీఆర్ఎస్‌కు చెందిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు డుమ్మా కొట్టారు. ఆయన మంత్రి పొంగులేటికి అత్యంత సన్నిహితుడనే విషయం తెలిసిందే. ఈ క్రమంలో సాక్షాత్తూ బీఆర్ఎస్ అధినేత నిర్వహించిన సమావేశానికే ఆయన గైర్హాజరవటం గమనార్హం. మరోవైపు ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీ స్థానాల నుంచి తాము సైతం రేసులో ఉన్నామని మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు వ్యాఖ్యానించటం కొసమెరుపు.

ఉచితంగా కోచింగ్

టీఎస్‌బీసీఈఎస్‌డీటీసీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ ద్వారా హైదరాబాద్‌లో శుక్రవారం నుంచి టీఎస్‌పీఎస్సీ,గ్రూప్-1 ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు టీఎస్‌బీసీస్టడీ సర్కిల్ డైరెక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు రెండో తారీఖు నుంచి ఏడు వరకు నేరుగా టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్, రోడ్ నెంబర్8,లక్ష్మినగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ అడ్రస్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షిక ఆధాయం రూ.ఐదు లక్షల లోపు ఉండాలని తెలిపారు. గ్రాడ్యుయేషన్ సాధించిన మార్కుల ఆధారంగా, రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేస్తారనిపేర్కొన్నారు.వివరాలకు 040-24071178,040-27077929లో సంప్రదించాలని సూచించారు.

2024 మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష గడువు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష-2024 కోసం ఫీజు చెల్లింపు, ఆన్‌లైన్ దరఖాస్తుల చివరి తేదీ ఈ నెల 11 వరకు పొడిగించారు. ఈ మేరకు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ సీహెచ్ రమణకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓసీలకు అడ్మిషన్ ఫీజు రూ.200,ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ,ఈడబ్ల్యూఎస్ వారికి రూ.125 ఉంటుందని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జెండాపాటతో పొంతనలేదు...



పాటకు విరుద్ధంగా మిర్చి కొనుగోళ్లు

- ధరల్లో వ్యత్యాసంపై తెలంగాణ రైతు సంఘం ఆగ్రహం
- క్వింటాల్‌కు రూ.4 నుంచి 5వేలు తగ్గించడమేంటని ప్రశ్న
- రైతులతో మాట్లాడి.. మార్కెట్ అధికారులతో చర్చలు
- గిట్టుబాటు ధర కల్పించకపోతే పోరాటం : రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంబాబు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం మిర్చి మార్కెట్‌లో రైతు దగాపై తెలంగాణ రైతు సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జెండాపాటతో సంబంధం లేకుండా కొనుగోళ్లు చేస్తుండటంపై మండిపడ్డారు. జెండా పాట రూ.20వేలకు పైగా పలుకుతుంటే.. ఒకటి, రెండు లాట్లకు మాత్రమే ఆ ధర చెల్లించి మిగతా సరుకునంతా రూ.15వేల లోపే కొనడమేంటని మార్కెట్ అధికారులను ప్రశ్నించారు. వ్యాపారుల ఆగడాలు నియంత్రించి, రైతులకు న్యాయం చేయకపోతే ఆందోళనలు చేస్తామని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు హెచ్చరించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను రైతుసంఘం నేతలు సోమవారం సందర్శించారు. ధరల తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. క్వింటా రూ.14వేలకే ఎక్కువ సరుకును కొనుగోలు చేస్తున్నట్టు రైతులు నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఇదేమంటే తేమశాతం అధికంగా ఉందని చెబుతున్నారని, ఇంతగా ఎండలు కొడుతున్న సమయంలో తేమ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. జెండా పాటను అస్సలు పరిగణలోకే తీసుకోవడం లేదని మొరపెట్టుకున్నారు.



మార్కెట్ అధికారులతో చర్చలు..

జెండా పాటకు విరుద్ధంగా కొనుగోలు చేస్తుండటంపై రైతులు కొద్దిరోజులుగా ఆందోళనలు చేస్తున్నా.. ఆ పరిస్థితి నుంచి రైతులను బయటపడవేయడంలో వస్తున్న ఇబ్బందులు ఏంటని రైతుసంఘం నేతలు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డిని ప్రశ్నించారు. వ్యాపారులతో మాట్లాడి మిర్చికి గిట్టుబాటు ధర లభించేలా చూడకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ ఏడాది తెగుళ్ళు, వర్షాభావ పరిస్థితుల కారణంగా దిగుబడి తగ్గిందని, అటువంటి పరిస్థితుల్లో రైతులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. మార్కెట్‌ను సందర్శించిన రైతుసంఘం నేతల్లో జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు తాతా భాస్కర్‌రావు, ఎస్‌కే మీరా, వాసిరెడ్డి ప్రసాద్, బండి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, నాగసులోచన, ఎస్‌కే బాబు ఉన్నారు.

ఎన్డీ నేతల అరెస్ట్

మిర్చి మార్కెట్‌లో ధరల్లోని వ్యత్యాసాన్ని ప్రశ్నిస్తూ మార్కెట్ ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావుతో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని త్రీటౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలి

-అంగన్వాడీ యూనియన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) కోరింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి నేతృత్వంలో ఐసీడీఎస్ డైరెక్టర్ కాంతి వెస్లీ, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీదేవిని నాయకులు కలిసి పలు సమస్యలపై నాలుగు వినతి పత్రాలు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పెట్టే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కి ఒకేసారి సెలవులు ఇవ్వాలని, హెల్పర్స్‌కి పాత పద్ధతిలోనే ప్రమోషన్ సౌకర్యం కల్పించాలనీ, ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని కోరారు. 24 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కి ఇచ్చిన హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ " అధికారులు స్పందిస్తూ ఫిబ్రవరి వేతనాన్ని ఒకట్రెండు రోజుల్లో అకౌంట్లో వేస్తామని చెప్పారు. . 2023 అక్టోబర్ వరకు రూమ్ రెంట్స్ కమిషనర్ ఆఫీస్ నుంచి పంపించామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఈవెంట్స్ డబ్బులు కూడా తొందరలో చెల్లిస్తామని తెలిపారు.ఆదిలాబాద్ ఇతర జిల్లాల్లో ఆగిపోయిన మినీ అంగన్వాడీ టీచర్స్ కి మెయిన్ టీచర్స్ గా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తొందరలో జిల్లాలు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. ఆన్లైన్ సమస్యల వల్ల ఆగిపోయిన 1,200 మందికి 4,5 రోజుల్లో వేతనాలు వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఇతర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్టు ." తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.వెంకటమ్మ జి.కవిత, జి.జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వే నిర్వహించాలి

- రైతులకు గుదిబండగా మారిన ధరణి లోపాలను సవరించాలి
- వారసత్వ మార్పిడిలో ఫీజులు వసూలు చేయరాదు
- కౌలు రైతులకు న్యాయం చేయాలి
- రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌కు తెలంగాణ రైతు సంఘం వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర భూ సర్వే నిర్వహించి, రైతులకు గుదిబండగా మారిన ధరణి లోపాలను సవరించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాద్‌రావులతో కూడిన బృందం సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యలు సంపూర్ణంగా సమసి పోవాలంటే సమగ్ర భూ సర్వే ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. బ్రిటిష్ హయాంలో 1940లో జరిగిన భూ సర్వే తర్వాత ఎలాంటి సర్వే జరగలేదని గుర్తు చేశారు. పాసుపుస్తకాల చట్టం-1971లోని సెక్షన్ 26ను మార్పు చేస్తూ 2020 సెప్టెంబర్ 9న శాసనసభలో 17 సెక్షన్లతో చేసిన ఆర్వోఆర్ చట్టం లోపాల పుట్టగా ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తప్పుగా నమోదు చేయడంతో దాదాపు 13 లక్షల మందికి పాసుపుస్తకాలు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు వారసత్వంగా వచ్చిన భూమికి సైతం ధరణి పోర్టల్ వచ్చిన తరువాత ఫీజు వసూలు చేస్తున్నారనీ, వాస్తవసాగుదారుల కాలం తీసేయడం వల్ల భూమితో ఎలాంటి సంబంధం లేనివారికి పట్టా పాసుపుస్తకాలు వచ్చాయని పేర్కొన్నారు. ధరణికి ముందే రెవెన్యూ కోర్టుల్లో 16,140 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న16 లక్షల మంది కౌలు రైతుల ద్వారానే 30 శాతానికి పైగా వ్యవసాయం జరుగుతోందని చెప్పారు. రైతుల ఆత్మహత్యల్లో సగానికి పైగా వీరివే ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు వెంటనే రుణ అర్హత కార్డులు ఇవ్వాలని కోరారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపి వేసిన ధరణి కమిటీ సత్వరం పరిష్కారం అయ్యే సమస్యల కోసం మధ్యంతర నివేదిక ఇవ్వడం హర్షించదగ్గ పరిణామమన్నారు. కాలయాపన చేయకుండా టైమ్‌బాండ్ పెట్టుకొని కమిటీ పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, రాష్ట్ర నాయకులు కిషోర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బొప్పని పద్మ బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు

1. సమగ్ర భూ సర్వే నిర్వహించి, ధరణి లోపాలను సవరించాలి.
2. 1971 పాసు పుస్తకాల చట్టంలోని ఖాస్తుకాలాన్ని పునఃరుద్ధరించాలి.
3. తాహశీల్దార్, ఆర్‌డీఓ, కలెక్టర్ రెవెన్యూ కోర్టులను మళ్లీ ఏర్పాటు చేయాలి
4. గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారులనుపునఃరుద్ధరించాలి.
5. భూమి వారసులకు మార్పు చేసే క్రమంలో ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదు.
6. కౌలు రైతులకు 2011 చట్టం ప్రకారం రుణార్హత కార్డులు ఇవ్వాలి.
7. ఇప్పటికే ప్రభుత్వ అవసరాల కోసం సేకరించిన అసైన్డ్ భూములకు పరిహారం ఇవ్వాలి.
8. నిషేధిత జాబితాలో ఉన్న అర్హులైన రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలి.
9. ప్రభుత్వ, సీలింగ్, బంజర్లను పేదలకు పంచాలి. 1973 భూ సంస్కరణల చట్టంలోని లోపాలను సరిదిద్దాలి.
10. దేవాదాయ, ఇనామ్, వక్ఫ్ భూములను ఆక్రమణల నుండి కాపాడి అర్హులైన పేదలకు ఇవ్వాలి.

ఐకేపీ ద్వారా మహిళలకు పాడి ఉత్పత్తిలో ప్రోత్సాహకం

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్‌కూ, ఇప్పటికే ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు మధ్యన అనేక పారిశ్రామిక క్లస్టర్లు నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేశామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇక్కడే డెయిరీ క్లస్టర్ కూడా ఏర్పాటు చేస్తున్నామనీ, ఈ రంగంలో భారీగా పెట్టుబడులను పెట్టాలని కోరారు. సోమవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరిగిన 50వ డెయిరీ ఇండస్ట్రీ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అసంఘటిత రంగంలో ఉన్న పాడి పరిశ్రమను సంఘటిత రంగంవైపు తీసుకురావల్సి ఉందన్నారు. పాడి పరిశ్రమ రంగంలోకి లక్షలాదిగా డ్వాక్రా మహిళలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గతంలో ఉన్న ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ద్వారా మహిళల ఆర్థిక చేయూతకు వడ్డీ లేని రుణాలను అందించడం వల్ల గ్రామీణ ప్రాంతంలోని మహిళలు పాడి ఆవులను కొనుక్కొని పాల ఉత్పత్తి ద్వారా ఆర్థిక స్వావలంబన చెందేవారని గుర్తు చేశారు. గత తొమ్మిదేండ్లుగా ఈ పథకాన్ని పక్కన పెట్టారని ఆక్షేపించారు. తాము ఈ పథకాన్ని పునఃప్రారంభించి, మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించబోతున్నామని ప్రకటించారు. వ్యవసాయం అనుబంధ రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అవగాహనతో ముందుకు వెళుతుందన్నారు. పాడి పరిశ్రమలో 70 శాతం శ్రమ మహిళలదేనని, మహిళా పారిశ్రామిక వేత్తలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

హైదరాబాద్ నగరంలో 35 ఏండ్ల తర్వాత ఇండియా డెయిరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాడి పరిశ్రమ రంగంలో అభివృద్ధి సాధించిన వారిని సత్కరించారు. ఎగ్జిబిషన్ సెంటర్లో ఏర్పాటు చేసిన పాడి ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించారు.

వేతన స్కేల్‌లను స్థిరీకరించాలి

-తెలంగాణ నర్సెస్ అసోసియేషన్

వేతన స్కేళ్లను స్థిరీకరించాలని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు సోమవారం అసోసియేషన్ జయమ్మ, ప్రధాన కార్యదర్శి మరియమ్మ, నేతత్వంలో నాయకులు వేతన సవరణ సంఘం చైర్మెన్ శివశంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైద్యారోగ్య శాఖలో నర్సింగ్ ఆఫీసర్స్ వివిధ హెూదాలలో పని చేస్తున్నారని తెలిపారు. గెజిటెడ్ హెూదా ఉన్న డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్లకు రవాణా సౌకర్యం అలవెన్స్ కల్పించాలనీ, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లకు గెజిటెడ్ హెూదా ఇవ్వాలని కోరారు. పెరిగిన నిత్యావసర ధరలు, ఇంటి అద్దెలకు అనుగుణంగా అలవెన్సులు పెంచాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో నర్సింగ్ ఆఫీసర్లు సుబ్బమ్మ, సురేఖ, లక్ష్మణ్ రుధావత్ తదితరులున్నారు.

తాగునీటి సరఫరాపై వీడియోకాన్ఫరెన్స్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలోని తాగునీటి సరఫరా వ్యవస్థపై పంచాయతీ గ్రామీణాభివద్ధి, మిషన్ భగీరథ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, జిల్లా పంచాయతీరాజ్ అధికారులతో ప్రస్తుత తాగునీటి పరిస్థితిపై చర్చించారు. ఇందులో పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, మిషన్ భగీరథ ఇంజినీర్ ఇన్ చీఫ్ కపాకర్ రెడ్డి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. మార్చి నెల ఏడు నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలనీ, గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన అన్ని మౌళిక సదుపాయాలకు మరమ్మత్తులు చేయాలని సూచించారు. వార్షిక నిర్వహణ పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన రోజువారి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని చెప్పారు. గ్రామాల్లో ఈ వేసవి కాలంలో మంచినీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల పర్యవేక్షణలో జిల్లా పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజినీర్లు పూర్తి బాధ్యత వహించాలనీ ఆదేశించారు.



ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.20 వేల కోట్ల దోపిడీ

- ఉచిత క్రమబద్ధీకరణ మాట తప్పిన కాంగ్రెస్
- సర్కార్ చర్యను నిరసిస్తూ మార్చి 6న ఆందోళన : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) పేరుతో ప్రజల నుంచి రూ. 20వేల కోట్లు దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఉప ముఖ్యమంత్రి, మంత్రులందరూ ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామనీ, ప్రజల దగ్గర ఎలాంటి చార్జీలు వసూలు చేయమని ఎన్నికల ముందిచ్చిన హామీకి కట్టుబడి ప్లాట్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల సొమ్ము దోచుకోవడమేనన్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అదే ప్రజల నుంచి ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారో చెప్పాలన్నారు. ఎల్ఆర్ఎస్‌పై కోర్టులో కేసు వేసిన మంత్రి కోమటిరెడ్డి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పైన మరోసారి కేసు వేయాలని సూచించారు. ఎన్నికల్లో గెలవడం కోసం ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికారంలో లేనప్పుడు ఒక తీరుగా, ఉన్నప్పుడు మరో తీరుగా కాంగ్రెస్ నేతలు, మంత్రులు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్లాట్ల రెగ్యులేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల కుటుంబాలకు లబ్ధి జరిగేలా ఎలాంటి చార్జీలు లేకుండా క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌తో ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, నియోజక వర్గ కేంద్రాల్లో నిరసన చేపట్టి అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకుంటే న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు

వేతనాలు పెంచాలి

రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వేతన సవరణ సంఘానికి వినతిపత్రం సమర్పించింది. గత వేతన సవరణల్లో జరిగిన అన్యాయాన్ని సవరించాలని కోరింది. రిస్క్ కారణంగా జీవితకాల ప్రమాదాల అలవెన్సులను మంజూరుతో పాటు వైద్యం, విద్య అలవెన్సులు ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. తమ అభ్యర్థనలు వినేందుకు 45 నిమిషాల సమయం కేటాయించినందుకు వారు సంఘానికి ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ్, ప్రధాన కార్యదర్శి మంచాల రవీందర్, కోశాధికారి రాజేందర్, ఉపాధ్యక్షులు మహ్మద్ సలీం, కార్యదర్శి రమేష్, బురాన్, వేణుగోపాల్, భాస్కర్, సునీత, ప్రకాష్ నాయుడు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

నాగోల్ సీఐను కలిసిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-నాగోల్

ఇటీవల బదిలీపై వచ్చిన నాగోల్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ పరశురాం ను బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, పార్టీ సీనియర్ నాయకులు అనంతుల రాజి రెడ్డిలు సోమవారం నాగోల్ పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐతో పాటు ఎస్సైలు మధు, శ్రీనివాసులను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నాగోల్ డివిజన్‌లో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు చోరీలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

కేఎల్ఆర్‌కు చేవెళ్ల టికెట్ ఇవ్వాలి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజాదరణ ఉన్న కేఎల్ఆర్‌ను చేవెళ్ల నుంచి పార్లమెంట్ బరిలో దింపాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ దయ్యాబ్ దయన్ని అన్నారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే నాయకులు, మాజీ ఎమ్మెల్యే కిచ్చనగారి లక్ష్మారెడ్డికి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దింపాలన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి స్వార్థం లేకుండా మహేశ్వరం నియోజకవర్గంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ నిరుద్యోగుల కోసం ఎన్నో పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా లోని అనేక కాలనీలు, బస్తీలలో పేదల దాహార్తి తీర్చేందుకు ఉచితంగా బోర్లు వేయించారని, లీడ్ ఇండి యా సంస్థ స్థాపించి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలిచారని చెప్పారు. చేవెళ్ల నుండి పార్లమెంట్ బరిలో దింపితే భారీ మెజార్టీతో ఆయన గెలుపునకు పాటు పడతామన్నారు. చేవెళ్ల టికెట్ కేటాయించేలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలకు ఫ్యాక్స్ ద్వారా విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.

సంవత్సరం పాటు ఉచిత కన్సల్టెన్సీ.. ఉచిత వైద్యం

- డాక్టర్ జగిని ఆదిత్య



నవతెలంగాణ - చైతన్యపురి

మాదాపూర్‌లోని జగినిస్ ఓలివ్స్ డెంటల్ వరల్డ్ ఆస్పత్రిలో సంవత్సరం పాటు ఉచిత కన్సల్టెన్సీతో పాటు పేదలకు ఉచిత వైద్యం అందజేస్తున్నట్టు డాక్టర్ జగిని ఆదిత్య తెలిపారు. సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర మహిళ విభాగం ఆధ్వర్యంలో పీబీఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో మాదాపూర్ జగినిస్ ఓలివ్స్ డెంటల్ వరల్డ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెయ్యికి పైగా మహిళలకు వైద్య సిబ్బంది ఉచితంగా పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జగిని ఆదిత్య మాట్లాడుతూ తమ కుటుంబంలో నాన్న జగిని వెంకన్న గుప్తా జగిని టెక్స్‌టైల్స్ ద్వారా, తన బాబాయి జగిని శ్రీనివాస్ గుప్తా జగిని ఫర్నిచర్స్ ద్వారా కొన్ని దశాబ్దాలుగా ఒక వైపు వ్యాపారం చేస్తూనే మరోవైపు సేవ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. వారి బాటలోనే నడుస్తూ నల్లగొండ లో జగిని డెంటల్ కేర్ ద్వారా పేదలకు సేవ, తక్కువ ఖర్చులో మెరుగైన వైద్యం అందిస్తున్నానని తెలిపారు. ఇటీవల మాదాపూర్‌లో జగినిస్ ఓలివ్స్ డెంటల్ వరల్డ్ ను ప్రారంభించామని అన్నారు. ఈ ఆస్పత్రిలో ఒక సంవత్సరం పాటు ఉచిత కన్సల్టెన్సీ ఉంటుందని, పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. వైద్య శిబిరం ఏర్పాటుకు అవకాశం కల్పించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు, జగిని ఫర్నిచర్స్ అధినేత జెగిని శ్రీనివాస్ గుప్తాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వివరాల కోసం 9848932323, 9542032323 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

భూగర్భ గనులు శోధించడంలో
క్షేత్రస్థాయిలో జీఎస్ఐ పరిశోధనలు

- జీఎస్ఐ మాజీ డైరెక్టర్ జనరల్ ఎం.రాజు
- బండ్లగూడలో జీఎస్ఐ 174వ వ్యవస్థాపక దినోత్సవం





నవతెలంగాణ-నాగోల్

భారతదేశంలో బంగారం, వజ్రం, బొగ్గు తదితర భూగర్భ గనులను శోధించడంలో జీఎస్ఐ క్షేత్రస్థాయి పరిశోధనల్లో కృషి చేస్తుందని జి.ఎస్.ఐ మాజీ డైరెక్టర్ జనరల్ ఎం రాజు అన్నారు. సోమవారం నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడలో గల జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయం కాంప్లెక్స్ లో విలియం జార్జ్ మ్యూజియంలో జీఎస్ఐ సదరన్ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్, విభాగాధిపతి సిహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జి.ఎస్.ఐ 174వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అదనపు డైరెక్టర్ జనరల్, విభాగధిపతి సీహెచ్ వెంకటేశ్వరరావు కేక్ కోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎం. రాజు మాట్లాడుతూ భారత్ దేశంలో భూగర్భ నిక్షేపాలను శోధించేందుకు క్షేత్రస్థాయిలో రోజువారి విచారణలో జి.ఎస్.ఐ అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. జి.ఎస్.ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆయన జీఎస్ఐ అధికారులకు ఉద్యోగులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జీఎస్ఐ మల్టీపర్పస్ హాల్లో జరిగిన సన్మాన కార్యక్రమంలో జి.ఎస్.ఐ ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ దక్షిణ ప్రాంత ప్రధాన కార్యదర్శి మధిర సత్యనారాయణలతో పాటు జీఎస్ఐ లో 30 సంవత్సరాలకు పైగా సేవలందించిన 86 మంది అధికారులకు, ఉద్యోగులకు సిబ్బందికి మాజీ డైరెక్టర్ జనరల్ ఎం రాజు, సదరన్ రీజియన్ హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ సిహెచ్. వెంకటేశ్వరరావులు శాలువాలతో సత్కరించి మెమెంటో లను, ప్రశంస పత్రాలను అందజేశారు. 174వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని జీఎస్ఐ కార్యాలయానికి విచ్చేసిన వివిధ పాఠశాలల విద్యార్థులకు జీఎస్ఐ అధికారులు ,సైంటిఫిక్ అధికారులు, జియాలజిస్ట్, కెమిస్ట్ రాక్ గార్డెన్ ,విలియం తదితర మ్యూజియం వివరాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిడిజీలు ఎల్.పి.సింగ్, అన్నుమాన్ ఆచార్య, ఎస్ఎన్ పాత్ర ,జి ఎస్ ఐ ఎస్ టి, ఎస్ సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సదన్ రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆధర్ల మహేష్, మధిర సత్యనారాయణ తో పాటు జీఎస్ఐ అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఐ శిక్షణా సంస్థ కార్యాలయంలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవాలు



నాగోల్ డివిజన్‌లో గల బండ్లగూడలోని భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ 174వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, ట్రైనీ ఆఫీసర్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సంస్థ డిప్యూటీ డైరెక్టర్, హెడ్. మాథ్యూ జోసెఫ్ మాట్లాడుతూ దేశ నిర్మాణానికి జి.ఎస్.ఐ సహకారం గురించి వివరించారు . సంస్థను ముందుకు తీసుకెళ్ళిన పూర్వపు భూ శాస్త్రజ్ఞులు అందించిన సహకారాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత డిమాండ్లు, సవాళ్లను ఎదుర్కోవడానికి ఖనిజ పరిశోధన రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ప్రస్తుత ఆవశ్యకమని కూడా వారు నొక్కి చెప్పారు. వ్యవస్థాపక దినోత్సవం ప్రాముఖ్యతను మాథ్యూ జోసెఫ్ వివరించారు.

వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని భాష్యం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు జి.యస్.ఐ.టి.ఐ. రాక్ గార్డెన్ (రాతి తోట), మ్యూజియాన్ని సందర్శించారు. డాక్టర్ మాథ్యూ జోసెఫ్, విద్యార్థులతో సంభాషిస్తూ జి.యస్.ఐ. చరిత్ర , సంస్థ కార్యకలాపాలను వివరించారు. అలాగే జి.యస్.ఐ. శిక్షణా సంస్థ అధ్యాపకులు విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులు డ్రిల్లింగ్ రిగ్ సైట్ ని కూడా సందర్శించారు. రాక్ గార్డెన్ (రాతి తోట) వజ్రం మూలం అయిన టువంటి కింబర్లైట్ శిల నమూనాలు విద్యార్థులకు ప్రధాన ఆకర్షణ గా వారు తిలకించారు. అధ్యాపకులు వారి పని అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని టెక్నికల్ కోఆర్డి నేషన్ డైరెక్టర్ ఎస్సీ భాటియా సమన్వయంతో నిర్వహించారని సమస్త ప్రజా సంబం ధాల అధికారి డాక్టర్. మల్లేష్ గంజి, తెలియజేశారు. ఈ వేడుకల్లో జి.ఎస్.ఐ సంస్థ అధికారులు ఉద్యోగులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

సమాజంలో ప్రతీ ఒక్కరికి ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరమని నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ ప్రెసిడెంట్ పి.గణేష్ నాయక్ అన్నారు. సౌత్ ఇండియా నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. యూసుఫ్ గూడలో ఇటీవల జరిగిన సౌత్ ఇండియా నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో వివిధ విభాగాల్లో రెండు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్, ఒకటి బ్రాంజ్ మెడల్స్ సాధించారని తెలిపారు. ఈ పోటీలలో దాదాపుగా సుమారు రెండు వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ ప్రెసిడెంట్ పి.గణేష్ నాయక్, జనరల్ సెక్రటరీ కె. రవీందర్, ట్రెజరర్ వాసుదేవ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్ మాస్టర్ వి.సుమన్ నాయక్, లక్ష్మీ దుర్గాహిల్స్ కాలనీ ప్రెసిడెంట్ నరసింహ గౌడ్ పాల్గొన్నారు. విద్యతో పాటు వివిధ రంగాల్లో క్రీడల్లో కూడా విద్యార్థులను నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ ద్వార ట్రైనింగ్ ఇస్తూ నేషనల్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో తీసుకెళ్లి ఇంకా వివిధ స్థాయిలో స్పోర్ట్స్‌లో ముందు ఉండాలని మాస్టర్ వి.సుమన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సన్ రేస్ స్కూల్ 11వ వార్షికోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

కుంట్లూర్‌లోని సన్ రేస్ స్కూల్ వార్షికోత్సవం విజయవంతంగా నిర్వహించినట్టు స్కూల్ కరస్పాండెంట్ గిరిధర్ తెలిపారు. వారు మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వనపర్తి డిస్ట్రిక్ట్ శ్రీ రాందాస్ తేజ మాట్లాడుతూ ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆజంపల్లి రాజమల్లు, సెంట్రల్ గవర్న మెంట్ స్టాండింగ్ కమిటీ ఇన్ హై కోర్ట్ ఆఫ్ తెలంగాణ మనీ దీపిక చేతుల మీదుగా వార్షికోత్సవం ప్రారంభించినట్టు తెలిపారు. వార్షికోత్సవంలో శ్రీ రాందాస్ తేజ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తరగతి గది నిర్మాణంలో ప్రారంభమవుతుందని అన్నారు పిల్లలు చిన్నప్పటి నుంచి చదువులో ముందుండాలని, లక్ష్యాన్ని నిర్దేశించినప్పుడు జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని అన్నారు తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు గురించి శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పుడు నుంచి మంచి దక్పథం కలిగి ఉండాలని... కష్టపడే తత్వం ఉంటే చదువులోరాణిస్తారని అన్నారు. ఈ వార్షికోత్సవంలో పిల్లలు అద్భుతంగా ప్రతిభ పాఠాలు ప్రదర్శించారని పలువురు కితాబించారు. దీనికి ముఖ్య కారణం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ



జిల్లా పరిషత్ పాఠశాలలో సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేరెడమేట్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సమస్యల గురించి సోమవారం 140 డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ దృష్టికి ప్రధానోపాధ్యాయులు గోపాల్ తీసుకు వెళ్లారు. ఈ మేరకు పర్యటనలో భాగంగా పరిశీలించిన శ్రావణ్ కుమార్ మొదటికి ఇప్పటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని.. ముఖ్యంగా టాయిలెట్స్, వాష్ రూమ్స్, ఎన్నో రోజులుగా పేరుకుపోయి ఉన్నటువంటి ప్రధాన సమస్యలు అని తెలియజేశారు. ముఖ్యంగా బోరు సరిగా పనిచేయలేకపోవడం తాగునీటి సమస్యలో ప్రధానమైనదిగా భావించారు. వేసవిలో చిన్నారులకి ఇది ప్రధాన సమస్య అవుతుందని తెలిపారు. మరో ప్రధాన సమస్య రాత్రిళ్ళు ఆకతాయిలు మద్యం ప్రియులు గోడదూకి స్కూల్ లోకి ప్రవేశించి మద్యం సేవించడమే కాకుండా ఖాళీ సీసాలని విసిరేస్తూ నానా బీభత్సం సృష్టిస్తున్నారని తెలిసింది. దాంతో వెంటనే నేరేడమేట్ సీఐతో కార్పొరేటర్ మాటాడారు. వారి బారి నుంచి కాపాడాలని సీఐను కోరారు. అలాగే మన ఊరు మనబడి అధికారులతో మాట్లాడారు. నిధుల లేమితో పనులు ముందుకు సాగనందున పూర్వ విద్యార్థులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి స్కూల్ బాగు కోసం దాతల సహకారం కోరాలని నిర్ణయించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గోపాల్, మురళి, రాజు, సంతోష్, రవి, విజయ్ కుమార్‌తో పాటు పూర్వ విద్యార్థులు పిట్టల భాస్కర్, మల్లేష్ యాదవ్, డి. ఎన్. వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి
- శివాలయం నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం బాలాపూర్ లోని శివాలయంలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మేయర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, నూతన కమిటీ సభ్యులు చైర్మెన్ టేకుల శశిధర్ రెడ్డి, డైరెక్టర్లు ఇక్కే మాధవి శ్రీనివాస్, కల్లెం శ్రీధర్ రెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పగడాల ఉమేశ్ నాయకులు పన్నాల రాజేందర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, నరహరి గౌడ్, గండికోట యాదయ్య, లింగం, జి వెంకటాచరి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులు చేపడతాం

- కార్పొరేటర్ సుజాత నాయక్

నవతెలంగాణ -హస్తినాపురం

భాగ్యనగర్ కాలనీ ఫేస్ 2 లో రోడ్డు నిర్మాణానికి జీహెచ్ఎంసీ నిధులు కేటాయించనున్నట్టు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. సోమవారం కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల కోరిక మేరకు కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. కాలనీలో 300 మీటర్ల సీసీ రోడ్డు వేయాలని కాలనీవాసులు కోరడంతో స్పందించిన కార్పొరేటర్ జీహెచ్ఎంసీ నిధుల ద్వారా రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తన దష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జంగారెడ్డి, రాజు, మహేష్, గోపాలరావు, రఘుపతి రెడ్డి, సృజన, నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ మంజూరుపై హర్షం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి కృషితో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్రానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవి కుమార్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఈ ప్రముఖ సంస్థ రాష్ట్రానికి మంజూరు కావడం ద్వారా రాష్ట్ర విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా మన రాష్ట్రంలోనే టెక్స్ టైల్ టెక్నాలజీ రంగానికి సంబంధించిన కోర్సులను చేయడానికి వీలుగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి గూడూరు శ్రీనివాస్ నేత ఆదేశం మేరకు పాలాభిషేకం చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మసున రవికుమార్ నేత అధ్యక్షతన పున్న రామలింగం నేత, పీర్ల పురుషోత్తం నేత, జనరల్ సెక్రటరీ అంకం శ్రీనివాస్ నేత,మచ్చ వరలక్ష్మి నేత, సెక్రటరీ సత్యసాయి బాబు నేత, సంగారెడ్డి అధ్యక్షులు బాలె ప్రవీణ్ నేత,దత్తాత్రేయ నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏలే. నరేందర్ నేత, మసున అశోక్ నేత, కర్నాటి లింగయ్య నేత, మసున మురళీధర్, వంశీ,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బాలాపూర్ గ్రామంలో మాలల స్మశాన వాటికకు కనీస వసతులు కల్పించాలని షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ (ఎస్.సి.ఆర్.పి.ఎస్) అధ్యక్షులు గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.రఘు, డిప్యూటీ మేయర్ ఐ.శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా కాలనీలో,శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలో ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు కాలనీ, శ్మశాన వాటికలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. గుండె నాగర్జున బాబు, మర్రి చంద్రశేఖర్, కారగారి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం గృహకల్ప కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా మనోరమ స్వామి గౌడ్, ఈఎస్ఐ ఆస్పత్రి సివిల్ సర్జన్ స్పెషలిస్ట్(అనస్తీషియా) డాక్టర్ కె.బి.సంధ్య, షాదన్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్(అనాటమీ) డాక్టర్ సోమవతి, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి సీమ ముజీబ్, కుమారి బి.రేచల్, ప్రభుత్వ డెంటల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్. రంజన, సీనియర్ కామ్రేడ్ పీ.వి.జి.రాణి, గెజిటెడ్ లైబ్రరియన్, జిల్లా సంయుక్త కార్యదర్శి సుజాత, గీత ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. వివిధ యూనిట్ల మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంబరా లకు విచ్చేసిన అతిథులకు, జిల్లా మహిళా ఉద్యోగులకు, కార్య వర్గ సభ్యులకు డాక్టర్ ముజీబ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలు పుతూ, రానున్న రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో మరింత సమర్థవంతంగా పనిచేయగలరని ఆశిస్తూ "అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు" తెలిపారు.



అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో గల సహభావన టౌన్‌షిప్ ఏ బ్లాక్ అసోసియేషన్ ఎన్నికలను ఆదివారం సహభావన కాంప్లెక్స్‌లో నిర్వహించారు.ఈ ఎన్నికలలో మూడు ప్యానల్‌లు ఎన్నికల బరిలో నిలవగా సహబావన టౌన్‌షిప్ ఏ బ్లాక్‌లో నివసిస్తున్న వారిలో 367 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగే ఈ కమిటీలో అధ్యక్షులుగా వట్నాల విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కొలను గణేశు, ప్రధాన కార్యదర్శిగా బి .ప్రవీణ్ రెడ్డి ,కోశాధికారిగా కేవీఎల్ఎన్ మూర్తి, కార్యదర్శిగా వలిశెట్టి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా వేముల శ్రీనివాసరావు, ఉపకోశాధికారిగా వెల్లంపల్లి వేణు కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మన్యం అవినాష్‌లు ఎన్నికయ్యారు. నూతన ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పోటీలను కేవలం ఎన్నికల వరకే పరిమితం చేస్తూ ఏ బ్లాక్ లో ఉన్న ప్రతీ ఒక్కరిని కలుపుకొని అందరి సహకారాలతో సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని పేర్కొన్నారు. తమకు ఓటు వేసి ఎన్నుకున్న ప్రతీ ఒక్కరికి కతజ్ఞతలు తెలియజేస్తూ తమపై పెట్టిన బాధ్యతలను సమర్థవంతంగా చేస్తామని తెలిపారు.



జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న పహాడి షరీఫ్ లోని బాబా షర్ఫుద్దీన్ దర్గాలో చేవెళ్ల ఎంపీ. జి.రంజిత్ రెడ్డి పూలు, చదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ దర్గా 758వ ఉత్సవాల్లో భాగంగా కుల మతాలకు అతీతంగా ఎంతో మంది భక్తులు దర్గాను సందర్శించి మొక్కులను తీర్చు కోవటం జరుగుతుందన్నారు. జల్ పల్లి మున్సిపల్ చైర్మెన్ అబ్దుల్లా సాది,వైస్ చైర్మెన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎక్బాల్ ఖలీఫా,కౌన్సిలర్ పుష్పమ్మ కొండల్ యాదవ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

పార్లమెంట్ ఎన్నికల్లో వైశ్యులకు ప్రాధాన్యం ఇవ్వాలి



- వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మెన్ కాచం సత్యనారాయణ గుప్త

నవతెలంగాణ-సంతోష్ నగర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు కనీసం రెండు టికెట్లు వైశ్యులకు కేటాయించాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మెన్ కాచం సత్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. సోమవారం వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో చంపాపేట్‌లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో " పార్లమెంట్ ఎన్నికలు వైశ్యుల పాత్ర" పై చర్చ గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాచం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుంచి పార్లమెంటులో వైశ్యులకు ప్రాధాన్యత లేకపోవడం బాధాకరమన్నారు. రాజకీయ పరంగా వైశ్యుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉద్యమకారునికి మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే వైశ్యులందరూ తప్పకుండా బి ఆ పార్టీ వెంట నడిచి అభ్యర్థిని గెలిపించేందుకు శాయశక్తుల కషి చేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. 2014 ,18, 23లో కాంగ్రెస్ పార్టీ ఒక ఎమ్మెల్యే సీటు గాని ఒక ఎంపీ సీటు గాని కేటాయించలేదని ఈ పార్లమెంట్ ఎన్నికల్లోనైన కనీసం ఒక సీటైనా కేటాయించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ పార్టీ కూడా ఎన్నికల్లో కనీసం రెండు సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక సభ్యులు నంగునూరు రమేష్, రామ్ నరేష్, కాచం సాయి,కాచం సుష్మ ,కోడుమూరి దయాకర్, బిల్దే శ్రీధర్, బచ్చు శ్రీనివాస్ గార్లపాటి జితేందర్, , శేఖర్, ప్రభు గుప్త ,ఉప్పల శ్రవణ్, పూర రమేష్, రావికంటి శ్రీనివాస్, అంజయ్య, వివిధ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు వేయాలని తోటకూర వజ్రేష్ యాదవ్‌కు వినతి



నవతెలంగాణ-ఘట్కేసర్

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి, సప్తగిరి కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు సప్తగిరి కాలనీ అసోసియేషన్ సభ్యులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. తమ కాలనీలు గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో నేటికీ సీసీ రోడ్డుకు నోచుకోలేదన్నారు. ఈ కాలనీవాసులు 20 ఏండ్ల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వజ్రేష్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని భరోసానిచ్చారని వారు తెలిపారు.

భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో జెండా కార్యక్రమం



నవతెలంగాణ-శామీర్‌పేట

భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం శామీర్‌పేట మండలం లోని బాబాగూడ గ్రామంలో జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యతిథిగా రాష్ట్ర కార్యదర్శి బౌరంపేట మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ కిసాన్ సంఘ్ ఉత్తర భారతదేశంలో ప్రభుత్వాలను శాసించే స్థాయిలో ఉన్నదని తెలిపారు. దక్షిణ భారతదేశంలో కూడా ప్రతి గ్రామానికి విస్తరించాలన్నారు. అందుకు మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతుకు ఏ కష్టం వచ్చినా భారతీయ కిసాన్ సంఘ్ ముందు వరుసలో ఉండి కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కౌకుట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జిల్లా కోశాధికారి వెంకట్ రెడ్డి, సభ్యులు ఎస్. ప్రభాకర్‌రెడ్డి, తదితరులున్నారు.

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- జాతర ఏర్పాట్లపై అధికారులతో సమావేశం



నవతెలంగాణ-కీసర

కీసరగుట శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అధికారులందరూ సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. కీసర రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 6 వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో సోమవారం కీసరగుట్టకు కలెక్టర్ గౌతమ్, జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, డీసీపీ పద్మజ, ఎమ్మెల్యే మల్లారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య విజయేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ తటాకం నాగలింగం శర్మ, ఆలయ ఈవో నరేందర్‌లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు పూర్ణ కుంభంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్‌లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. భద్రతాలోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసరం కోసం వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారికేడ్స్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎండలు తీవ్రత పెరుగుతుండడంతో జాతరలో తాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికి సూచించారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలన్నారు. ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారులు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతరలో పూజ సామాగ్రి, ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కీసర ఆలయానికి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, చైర్మెన్‌కు తెలిపారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, జెడ్పీటీసీలు, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సీఐఏ ఆధ్వర్యంలో నూతన వస్తు ప్రదర్శన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పారిశ్రామిక వేత్తల సంఘం (సీఐఏ) ఆధ్వరంలో నిర్వహించే మూడో నూతన వస్తూ ప్రదర్శన కార్యక్రమాన్ని సిడ్బీ జనరల్ మేనేజర్ రాజేంద్రఆస్తాన, సుధీర్ రెడ్డి, గోవిందా రెడ్డి, రోషి రెడ్డి, భాస్కర్ రెడ్డి, మియాపూర్ రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఇతర ఇండస్ట్రీస్ తయారు చేస్తున్న సోలార్, ఇవి చార్జెస్, మైనింగ్ అండ్ డ్రిల్లింగ్, ఎక్విప్మెంట్, ఇంజనీరింగ్ అండ్ హెవీ మెషినరీ, ఫ్యాబ్రికేషన్, ఫోర్జింగ్ ,ఫార్మా అండ్ కెమికల్, పర్నీచర్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, టెలి కమ్యూనికేషన్, ఇతర వస్తువుల ఉత్పత్తి, విదేశాలకు ఎగుమతి, దిగుమతుల చేస్తున్న వస్తువులను మూడు రోజుల పాటు సీఐఏ భవనం లో వస్తుప్రదర్శన జరుగుతుందని చర్లపల్లి పారిశ్రామిక వేత్తల సంఘం అధక్షులు కే. గోవిందారెడ్డి తెలిపారు. ఇక్కడ ఉత్పత్తి అయిన వస్తువులు తక్కువ ధరకే లభిస్తాయని పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోలో జీడిమెట్ల ,నాచారం, ఉప్పల్, పాశమైలారం, చుట్టుపక్కల పరిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, మిరూపాల గోపాల్ రావు, మోహన్, మూర్తి, గంగాధర్ బాబు, వినోద్ కుమార్, దత్త ,రమేష్ కృష్ణ, రాము, శ్రీనివాస్, వెంకట్రామిరెడ్డి, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

పలు కాలనీల్లో కార్పొరేటర్ విస్తృత పర్యటన



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ డివిజన్ పరిధిలోని దినకర్ నగర్, శ్రీనివాస నగర్ కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి జీహెచ్ఎంసీ వాటర్ బోర్డు అధికారులతో కలిసి సోమవారం విస్తృతంగా పర్యటించారు. తన పర్యటనలో భాగంగా స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. త్వరగా ఓపెన్ డ్రైన్, శానిటేషన్, దోమల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండల పరిధిలోని అవుషాపూర్ గ్రామ సర్పంచ్ కావేరి మచ్చేందర్‌రెడ్డి పదవీకాలం పూర్తయిన సందర్భంగా వారి పాలనలో ఐదేండ్లుగా గ్రామ పరిశుభ్రత కోసం కృషి చేసిన పారిశుధ్య కార్మికులను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలిసి బట్టలను, యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం కావేరి మచ్చేందర్ రెడ్డి మాట్లాడుతూ..పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని, కరోనా సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వహించారని కొనియాడారు. భవిష్యత్తులో వారికి తన సహాయ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చేందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, బసవరాజుగౌడ్, సత్యానారాయణరెడ్డి, గుండె నరేష్, సాయిలు, కాసుల వెంకటేష్‌గౌడ్, గడీల వెంకటేష్ గౌడ్, మహేష్, ప్రవీణ్, బాలకృష్ణ, సురేష్, రాము, బిల్ కలెక్టర్ ఆనంద్, కంప్యూటర్ అసిస్టెంట్ రేణుక, పారిశుధ్య కార్మికులు తదితరులున్నారు.

సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ డివిజన్‌లోని పలు సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు సర్కిల్ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. అల్వాల్‌లోని రెండు చెరువుల్లో ఉన్న గుర్రపు డెక్కతో దోమలకు స్థావరంగా మారిందని, దోమల నివారణకు ఫాగింగ్ యూనిట్లను పెంచాలని, ప్రతి కాలనీలలో కుక్కల బెడద ఉందని, వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, అల్వాల్ సర్కిల్లో ఉన్న పార్కులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, వీబీఆర్ గార్డెన్ నుంచి పంచశీల కాలనీ వరకు డివైడర్ ఏర్పాటు చేసి మొక్కలను పెంచాలని, పలు స్కూల్స్ వద్ద జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అంతకుముందు సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, ఆంటోనీ రవి కిరణ్, దండుగుల వెంకటేష్, మాధవ్, చింతల మాణిక్యరెడ్డి, మహేందర్ రెడ్డి, సంతోష్ గౌడ్, దేవేందర్,మొయ్య సుజాత, కరుణ శ్రీ, వినయ్ శంకర్,తూప్రాన్ లక్ష్మణ్, మల్లికార్జున్ యాదవ్, మహేష్, కుమార్, శ్రీధర్, శ్రీనివాస్ రావు, రాసూరి అనీల్, ఆనంద్, రామ్ సింగ్, గణేష్, పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా కార్పొరేటర్ బన్నాల గీత ఎన్నిక



నవతెలంగాణ-ఉప్పల్

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా కార్పొరేటర్ బన్నాల గీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో సోమవారం ఆమె మాజీ సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. మూడు ఏండ్ల నుంచి కార్పొరేటర్‌గా తన కష్టాన్ని, పనితనాన్ని గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు కేసీఆర్, కేటీఆర్, బండారి లక్ష్మారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. డివిజన్‌లోని బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరూ మూడేండ్లుగా తనతో పాటు అన్ని కార్యక్రమాలలో తోడుంటూ విజయవంతం చేశారని పేర్కొన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-శామీర్‌పేట

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మూడుచింతలపల్లి పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి గ్రామస్తులకు సూచించారు. సోమవారం మూడుచింతల పల్లిలో మెడిసిటీ ఆస్పత్రి మేడ్చల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, బీజకుట్టు, గడ్డలు, కణుతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచి సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరరెడ్డి, కారోబార్ భాను చందర్, డాక్టర్లు దేవిక, జాహ్నవి, కుషులు, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

సీఐ నాగరాజుకు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-జవహర్‌నగర్

శాంతి భద్రతల విషయంలో ప్రజలందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని సీఐ నాగరాజు అన్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టడంతో సోమవారం కాంగ్రెస్ నాయకులు బల్లి శీను ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనీల్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దొంతగాని కోటేష్ గౌడ్, మనోహర్ రెడ్డి, బింగి సతీష్‌లు ఉన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సీఐ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనీల్ కుమార్ కురుమ, కార్పొరేటర్ గండి రామచందర్, కో ఆప్షన్ సభ్యులు భూమా పౌలు, నాయకులు రెడ్డిశెట్టి మహేష్, సిద్దులు, వెంకట నర్సయ్య, సింగన్న బాలరాజు, బాల మహేష్, జక్కుల భాస్కర్, డాక్టర్ రాజు పాల్గొన్నారు.

స్వప్న విజయ్‌రెడ్డికి మహిళా సేవా వైభవ రత్న అవార్డు



నవతెలంగాణ-కీసర

కీసరకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు, మాజీ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డికి సర్‌సీవీ రామన్ అకాడమీ (సేవా సాంస్కృతిక సంస్థ) 'మహిళా సేవా వైభవ రత్న' పురస్కారంతో సత్కరించింది. రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో నగరంలోని హరిహర కళా భవన్‌లో నిర్వహించిన 285 ఉగాది మహోత్సవ సువర్ణ ఘంటా కంకణ, గోల్డ్ మెడల్స్ అవార్డుల సంబరాల్లో భాగంగా వివిధ రంగాలకు చెందిన పలువురికి పురస్కా రాలు అందజేసి సత్కరించారు. రామిడి స్వప్న రాజకీయాల్లో, వివిధ రకాల సేవ చేసినందుకు ఈ అవార్డు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు.

సీఎం సభ, ఐటీ పార్కు స్థలాన్ని పరిశీలించిన నేతలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలో ఈనెల 9వ తేదీన సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయబోయే ఐటీ పార్కు, సీఎం సభా స్థలాన్ని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం హెూదాలో నియోజవర్గంలో పెట్టిన సభనున విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జెడ్పీ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, జోత్స్న శివారెడ్డి, సరిత వెంకటేష, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

- స్వామివారిని దర్శించుకున్న వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లి, రావల్‌కోల్ గ్రామాల్లో సోమవారం నిర్వహించిన మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై పూజలో పాల్గొన్నారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి తదితరులు మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కల్యాణం నిర్వహించారు. అనంతరం అగ్నిగుండాలు, స్వామి వారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, మాజీ సర్పంచ్‌లు సురేందర్ ముదిరాజ్, జగన్‌రెడ్డి, మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, యూత్ అధ్యక్షుడు హరత్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములను రక్షించాలి



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రభుత్వ భూములను కాపాడడమే ధ్యేయమని, దీనికి ప్రజలందరి సహకారం ఉండాలని మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాప్రా మండల తహసీల్దార్ సుచరిత ఆదేశానుసారం బీ/388/2024 లేఖ ద్వారా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గల హెచ్ఎండీఏ, దిల్ సంస్థకు చెందిన పలు సర్వే నెంబర్స్‌లోని ప్రభుత్వ భూముల్లో భూకబ్జాదారులు నిర్మాణాలను చేసి పేదలకు విక్రయిస్తు మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ దిగువ తెలిపిన సర్వే నెంబర్లలో 30. 244 నుంచి 249, 426,436,442 నుంచి 467,471 నుంచి 473, 479 నుంచి 492, 494,497,510 నుంచి 521, 523 నుంచి 527, 584,606/2 నుంచి 610 సర్వేనెంబర్లలోని భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా పురపాలక సంఘం ద్వారా ఇంటి నెంబర్లు కేటాయించ బోమని అన్నారు. ఆ భూములకు కలెక్టర్ ద్వారా ఎన్‌వోసి లెటర్ పొంది మున్సిపల్ కార్యాలయంలో సమర్పించిన తర్వాత ఇంటి నెంబర్లు కేటాయిస్తామని తెలిపారు.

చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామిని దర్శించుకున్న బాబు మోహన్



నవతెలంగాణ-కీసర

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్ సోమవారం దర్శించుకున్నారు. నూతనంగా నిర్మించిన శివాలయంలో స్వామి వారికి బాబు మోహన్ రుద్రాభిషేకం చేశారు. అంతకుముందు ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ హరి పాల్గొన్నారు.

కొర్రెముల అభివృద్ధికి కృషి : మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

కొర్రెముల గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఘట్కేసర్ మండలం కొర్రెముల గ్రామంలోని రాజశ్రీ హెూమ్స్ (హెచ్ఎండీఏ) లే-అవుట్‌కు సంబంధించిన మౌలిక వసతుల కల్పన గురించి ఎమ్మెల్యేను సోమవారం వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసినట్టు రాజశ్రీ హెూమ్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి వి.కుమార్ గౌడ్, కార్యవర్గ సభ్యులు, హెూమ్ ఓనర్స్ తెలిపారు.

సోమనాథుడిని దర్శించుకున్న గుడి మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

గుజరాత్ రాష్ట్రంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమ జ్యోతిర్లింగమైన సోమనాథ్ మహాదేవ ఆలయంలోని సోమనాథుడిని అగోరి గురు రాజా స్వామి, గుడి స్వర్ణ మధుసూదన్‌రెడ్డి దంపతులు, (జీఎంఆర్ ట్రస్ట్ చైర్మెన్), పొద్దుటూరు శోభారాణి వెంకటేష్‌గుప్తా (బోడుప్పల్ కార్పొరేటర్), రామాంజమ్మ సాయిరెడ్డి దంపతలు దర్శించుకున్నారు.

స్కూల్ వాతావరణం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేలా ఉండాలి



- ప్రముఖ యాంకర్ గాయత్రి భార్గవి

నవతెలంగాణ-బోడుప్పల్

పాఠశాల వాతావరణం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేలా ఉండాలని ప్రముఖ వాఖ్యాత, సినీనటి గాయత్రి భార్గవి అన్నారు. సోమవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జరిగిన విద్యార్థుల్లో విశ్వాసం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గాయత్రి భార్గవి మాట్లాడుతూ.. విద్యార్థులలో చిన్నతనం నుంచే సృజనాత్మక శక్తిని పెంపొందించే విధంగా, ప్రీ ప్రైమరీ విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగేలా అనేక అంశాలను అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు. వాటిలో చంద్రయాన్-3, సోలార్ పద్ధతి, సీతాకోక చిలుకల పునరుత్పత్తి మొదలైన అంశాలు ఎంతో ఆకట్టుకున్నాయి. నటి గాయత్రి భార్గవి 8వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన అంశాలను ప్రసంగించారు. మార్పును స్వాగతించాలని, సామాజిక అంశాలపై అవగాహన, శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు రితేష్, హెచ్ఎం కస్తూరిరెడ్డి పాల్గొన్నారు.

వినాయక్‌నగర్ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలిగా బి.చంద్రకళ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ పార్టీ వినాయక్ నగర్ 137 డివిజన్ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలుగా బి.చంద్రకళ నియమితులయ్యారు. సోమవారం ఆమెకు రాష్ట్ర మహిళా సేవా దళ్ చీఫ్ ఆర్గనైజర్ భవానీ త్రివేది నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బి.చంద్రకళ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సేవాదళ్ రాష్ట్ర సెక్రెటరీ మోమిన్ సఫియా, మేడ్చల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షురాలు వీణ మాధురి తదితరులు పాల్గొన్నారు.

కండ్లకోయ ఐటీ పార్క్ పరిశీలన



- కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఈ నెల మార్చి 9వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం, మేడ్చల్ నియోజకవర్గంలోని కండ్లకోయలో బహుళ ప్రయోజనాలతో ఐటీ పార్కు శంకుస్థాపన వేదిక ఏర్పాట్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, పున్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు హర్షనీయం



- కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో బాటసారుల దాహార్తి తీర్చడం కోసం దాతలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి, ఆదర్శనగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు తైలం శ్రీనివాస్ ముదిరాజ్, గురువారెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం పట్ల సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. తన వంతు సహాయ సహకారాలు అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి



- సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం
- ప్రజావాణిలో డీసీకి వినతిపత్రం అందజేసిన సీపీఐ నేతలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వీధి,తోపుడుబండ్ల వ్యాపారస్తులు ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఏదేచ్ఛగా ఆక్రమించుకోవడంతో జగద్గిరి గుట్ట చకలి ఐలమ్మ చౌరస్తా, జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ ప్రాంగణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతుందని తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం కోరారు. ఈ మేరకు సోమవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కొరకు రోడ్లు వెడల్పు చేయకుండా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజావాణిలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట బస్టాండు, మార్కెట్, ఇందిరమ్మ విగ్రహం, ఇరువైపులా దుకాణదారులు షాపుల ముందు షెడ్లు ఏర్పాటు చేసుకొని రోడ్డును కబ్జా చేసి వారి వ్యాపారం కొనసాగించడంతో పాదాచారులు, వాహనదారులు ఉదయం, సాయంకాలం సమయంలో ఆటోవాలాలు సైతం ఇష్టారాజ్యంగా రోడ్లపైనే పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చాలామంది పాదాచారులు ప్రమాదాల గురి అయ్యి గాయాలపాలై ఎవరికి చెప్పుకోవాలనో తెలియక రోడ్డుపైకి రావాలంటేనే భయపడుతున్నారన్నారని వినతిలో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు కండ్లు తెరిచి రోడ్డుకు అడ్డంగా ఉన్న అన్నిటిని తొలగించి ప్రమాదాల నుండి, ట్రాఫిక్ సమస్యల నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో వాటిని తొలగించి ఈ సమస్యను పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మున్సిపల్ ఏఐటీయూసీ అధ్యక్షులు చర్లపల్లి రాములు, కార్యదర్శి వంగాల శ్రీనివాసులు, సీపీఐ నాయకులు డి.బాబు, ఎండి ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 98 అర్జీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 98 అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్-మల్కాజిగిరి డీఆర్వో హరిప్రియ స్వీకరించారు. అర్జీలను సంబంధితశాఖ అధికారులకు అందజేస్తూ దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని డీఆర్వో సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా
- ప్రజావాణిలో వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల పెండింగ్ జీతాలు, కోడిగుడ్లు, కూరగాయలు, కిరాణా బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోకి ఉచిత గ్యాస్‌ను సరఫరా చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ప్రజావాణిలో డీఆర్వో హరిప్రియకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కోశాధికారి కె.ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఇప్పటికే నాలుగు నెలల నుంచి గుడ్ల బిల్లు, కూరగాయల బిల్లు, జీతాలు ఇవ్వడం లేదన్నారు. రూ.30వేల నుంచి రూ.లక్ష వరకు ప్రభుత్వం బకాయి ఉందన్నారు. ఈ బాకీని తీర్చడానికి మధ్యాహ్న కార్మికులు వడ్డీలు కడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ రూ.500 కే గ్యాస్ ఇస్తామని ప్రకటించిందనీ, ప్రభుత్వ స్కూల్ పిల్లలకి అన్నం వండి పెడుతున్న వారికి ఈ పథకం అమలు కావడం లేదనీ, వెంటనే ప్రతి ప్రభుత్వ స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వ ఉచితంగా గ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలలు గుడ్లు, కూరగాయలు, కిరాణా బిల్లులు, జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మధ్యాహ్న భోజన పథకం జిల్లా కార్యదర్శి ప్రేమలత, ఆర్.శ్రీనివాస్, ఎం.పుష్పలత, పద్మ, హేమ, విజయలక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రానగర్ ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య పోటీ



- ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఈనెల 6న ఎన్నికల జరగనున్నాయి. ఎన్నికల్లో స్థానిక నరసింహారెడ్డి పరిశీలకుడిగా వ్యవహరిస్తున్న... ఈ ఎన్నికల్లో మొత్తం 1457 ఓట్లు ఉన్నాయి. మొత్తం అయిదుగురు వ్యక్తులు అభ్యర్థి పదవికోసం పోటీపడుతున్నారు. కాగా కోశాధికారి పదవికోసం ముగ్గురు వ్యక్తులు పోటీపడుతు న్నారు. గత ఎన్నికల్లో పోటీచేసిన గోవు వెంకట్ రెడ్డి.. మరోసారి అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నారు. బస్తీ ఎన్నికల్లో ఎవరికి వారు ఓటర్లను ఆకర్షించేందుకు అయా అభ్యర్థులు వ్యూహాలు, ప్రతి వ్యూహాలు పన్నుతూ విజయం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గంతలో బస్తీ అసోసియేషన్‌లో జరిగిన తప్పిదాలు జరగకుండా మరోసారి పొరపాట్లు పున:రావృతం కాకుండా ఉండాలంటే ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇంద్రానగర్ బస్తీ అసోసియేషన్ గత ఎన్నికల్లో అసోసియేషన్ సభ్యులు పలు అక్రమాలకు పాల్పడిన సంఘం సభ్యులు అక్రమాస్తులకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నట్లు సమాచారం.

ఇంద్రానగర్ బస్తీ సమస్య లపై పోరాటాలు నిర్వహించిన సీహెచ్ గిరిసాగర్ ప్యానల్‌ను గెలిపించండి...

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్‌లోని ఇంద్రానగర్ బస్తీ అసోసియేషన్ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ మేరకు ఇంద్రానగర్ బస్తీలో సీహెచ్ గిరిసాగర్ ప్యానల్‌లో కోశాధికారిగా పోటీ చేస్తున్న బోయిని రాజులు మాట్లాడుతూ ఇంద్రానగర్ బస్తీలో ఏ సమస్యలు వచ్చినా మేము బస్తీ వైపు నిలబడి ప్రజల కోసం అనునిత్యం పోరాడుతామని స్పష్టం చేశారు. ఇటీవల బస్తీ ప్రజల కోసం తరపున పోరాడి అనేక లాఠీ దెబ్బలకు జైలు జీవితాలు, ఎన్నో లాఠీ దెబ్బకు తిని అక్రమాలకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఇంద్రానగర్ బస్తీ కోసం నిలబడ్డామని పేర్కొన్నారు. మా ప్యానల్‌ను ఆదరిస్తే తాము ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. బస్తీ అసోసియేషన్‌లో ఎలాంటి అక్రమాలకు స్థానం లేకుండా సేవ చేసి చూపిస్తామన్నారు. ఇందిర నగర్ బస్తీ అధ్యక్షులుగా సిహెచ్ గిరి సాగర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.అర్జున్, కోశాధికారిగా బోయిని రాజులు బరిలో నిలిచారు. మా ప్యానల్ లోపోటీ చేస్తున్న సభ్యులను గెలిపించి, ప్రజలు ఆదరించాలని కోరారు.



నాణ్యత ప్రమాణాలు పాటించాలి



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కాంట్రాక్టర్లను హెచ్చరించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి భవానినగర్ పరిధిలో వేస్తున్న సీసీ రోడ్డు పనులను అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవాబ్ భాయ్, గోపాల కృష్ణ, శేఖర్, వెంకట్, సాయి, కుమార స్వామీ, అలీ, శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

ఎడ్లవానికుంటను పరిశీలించిన కమిషనర్



- లేక్స్ అన్యాక్రాంతం కాకుండా చర్యలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో ఎడ్లవానికుంట అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని లేక్స్ అధికారులను జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 5.300 ఎకరాల ఎఫ్.టి.ఎల్ విస్తీర్ణంలో ఉన్న నోటిపై వాటర్ బాడీ చెరువుపై కోర్టు అదేశాలను ఆసరా చేసుకొని కొందరు పట్టేదారులు అక్రమించేందుకు ప్రయత్యాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెరువును అన్యాక్రాంతం కాకుండా లేక్స్ అధికారులు నిరోదించారు. అధికారుల ఫిర్యాదుతో గతేడాది జులై 5న పట్టాదారులపై గచ్చిబౌలీ పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేశారు. ఇదిలావుండగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని లేక్స్‌ను రక్షించేందుకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సోమవారం శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో ఎడ్లవానికుంటను కమిషనర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలను అందించారు.

సీ.ఎస్.ఆర్ పద్ధతి ద్వారా చెరువుల అభివృద్ధి..

జీహెచ్‌ఎంసీ పరిధిలోని లేక్స్‌ను అభివృద్ధి చేసేందుకు వివిధ కార్పొరేట్ కంపెనీలు ముందుకొచ్చాయి. సీ.ఎస్.ఆర్ ప్రోగ్రామ్ కింద దత్తత తీసుకున్న చెరువులను డిజైన్‌ల ప్రకారం నీటిపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణలో సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టాయి. ఫెన్సింగ్‌తో ఎఫ్.టీ.ఎల్ సరిహద్దులను నిర్మించినడంతోపాటు చెరువులను రక్షించేందుకు చెరువు చుట్టూ ల్యాండ్‌స్కేపింగ్, చెరువులను బ్యూటిఫికేషన్ చేస్తున్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌ల అభివద్ధి, ఇన్‌లెట్‌లు, అవుట్‌లెట్‌లను మెరుగుపరచడం, చెరువులను శుభ్రపరచడం, డీసిల్టింగ్ లాంటి పనులను మొదలు పెట్టారు.

ప్రజావాణిలో ఫిర్యాధులను పరిష్కరించాలి



- జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజావాణిలోప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని వివిధ సర్కిళ్ళ నుంచి 58 ఫిర్యాదులు అందాయి. మూసాపేట 5, కూకట్‌పల్లి 9, కుత్బుల్లాపూర్ 9, గాజులరామారం 11, ఆల్వాల్ 2, కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం 22 ఫిర్యాదులు అందిన్నట్లు తెలిపారు. అయా సర్కిళ్లలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



- ఎస్.పి.ఆర్.గ్లోబల్ పాఠశాల చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు, యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్.పి.ఆర్.గ్లోబల్ పాఠశాల చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలాజీ లే అవుట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్‌లో విజేతలుగా నిలిచిన వారికి ఆదివారం సాయంత్రం బహుమతులను ప్రధానం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రీడల కోటా కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉద్యోగాలు వస్తాయని ఆ దిశగా విద్యార్థులు ప్రయత్నిం చాలన్నారు. ఈ ప్రాంత క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తారని అన్నారు. ఈ పోటీల కార్యక్రమాన్ని ప్రోత్సహించిన కృష్ణకు అభినందనలు తెలిపారు.

బీరప్ప జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం..



నవతెలంగాణ కుత్బుల్లాపూర్

చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను కుత్బుల్లాపూర్ బీరప్ప నగర్ బీరప్ప దేవాలయం కమిటీ సభ్యులు కలిసి ఏప్రిల్ 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బీరప్ప జాతరకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా జాతరను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులను ఆదేశించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించి, జాతరలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులతో చర్చించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరప్ప దేవాలయ కమిటీ సభ్యులు జి.యాదయ్య, జి.సత్తయ్య, నగేష్, సత్తయ్య, మల్లేష్, పెంటయ్య, దుర్గయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులకు వైద్య పరికరాలు అందించిన... సెయింట్ మార్టిన్ కళాశాల స్ట్రీట్ కాజ్ టీమ్



నవతెలంగాణ-దుండిగల్

సామాన్యులకు మెరుగైన వైద్యం అందించేందుకు అత్యవసరమైన పరికరాలను తమ సొంత ఖర్చులతో అందించి విద్యార్థిదశ నుంచే దాతృత్వాన్ని చాటుకున్నారు. సెయింట్ మార్టిన్ కళాశాల స్ట్రీట్ కాజ్ టీమ్ విద్యార్థులు. పేదలకు వైద్యం అందించాలన్న ఉద్దేశంతో విద్యార్థులు సోమవారం బొల్లారంలోని క్లినిక్‌లో, ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్, స్టెటెస్కోప్, ఫీటల్ డాప్లర్ జెల్, వెయింగ్ మిషన్, బేబీ వెయింగ్ మెషిన్ గ్లూకోమీటర్, హైట్ స్కేల్, సూచరింగ్ కిట్ అందించారు. అలాగే కుత్బుల్లాపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి విద్యుత్ అంతరాయం జరిగినప్పుడు వైద్యానికి అవసరమయ్యే పరికరాల సెట్‌లో 4 ఇన్వర్టర్ బ్యాటరీలు, ఇంక్యుబేటర్లకు విద్యుత్ సరఫరా కొరత లేకుండా చూడటం కోసం అందించారు. ప్రతి ఒక్కరి జీవితంలో 'ఆరోగ్యం' చాలా విలువైంది. ఆరోగ్యకరమైన జీవితం లేకుండా, మనం ఏమీ సాధించలేం.. ప్రస్తుత ప్రపంచంలో, మందుల, వ్యాధి నిర్ధారణ చాలా ఖరీదైనవిగా మారాయన ఒక సామాన్యుడికి, మంచి వైద్యం ఆరోగ్య సేవలు పొందడం చాలా ఖరీదుగా మారాయి అన్నారు. తమ కళాశాలలోని స్ట్రీట్ కాజ్ టీమ్ విద్యార్థులు. కలిసి ప్రాజెక్ట్ ఎ-ఆరోగ్య" కార్యక్రమాన్ని ప్రారంభించడానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ కళాశాల ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమార్ పాత్ర కీలకమని తెలిపారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టిన స్ట్రీట్ కాజ్ టీమ్ విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

పేద విద్యార్థులకు అండగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ



- అధ్యక్షులు తుటే విజయ్ కుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజలకు,పేద విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్ సొసైటీ సంస్థ అండగా ఉంటుందని సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్, గాజులరామారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పదో తరగతి సింగల్ పేరెంట్స్ 12 మంది విద్యార్థులకు పరీక్షల కిట్లను తూటే విజయ్ కుమార్ వారి మిత్ర బృందం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తాము చేసే సహాయం చంద్రునికి నూలు పోగు వంటిది అన్నారు. విద్యార్థులు మానసిక వత్తుడులకు దూరంగా ఉంటూ శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమ దాత సిద్దాంనోళ్ల సంజీవ రెడ్డికి సంస్థ అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సామజిక వేత్త మధుబాబు చికిలే, సిద్దనోళ్ల అనిత సంజీవరెడ్డి, మణికంఠ, లాయక్, ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాలాల కోసం నిధులు కేటాయించాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి/ కేపీహెచ్‌బీ

కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నాలాల అభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్లతో పాటు ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో నాళాల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా అన్ని డివిజన్‌లలో నాలాల అభివృద్ధి కొరకు తగిన నిధులు కేటాయించి ఇప్పటికే మొదలైన పనులు కూడా త్వరిత గతిని పూర్తి చేయాలని తెలిపారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా నాళాలు అస్త వ్యస్తంగా ఉంటే ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న శ్మశాన వాటికలు, పార్కులు పూర్తి చేయాలని వినతి పత్రాలను అందజేశారు. జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మబండ రోడ్డు విస్తరణ చేపట్టండి..



- కమిషనర్ రోనాల్డ్‌కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు సమస్యల గురించి జీహెచ్‌ఎంసీ కమిషనర్ డి.రోనాల్డ్ రోస్‌ను కలిసి ఆల్విన్ కాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సమస్యలను తెలియజేశారు. సోమవారం రోజున కార్పొరేటర్ జీహెచ్ ఎంసీ కమిషనర్‌తో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో ఉన్న హిందు, ముస్లిం, క్రిస్టియన్ స్మశానవాటికల సుందరికరణ పనులు మధ్యలో ఆపేశారు కాబట్టి, వాటిని వెంటనే పునఃప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అలాగే గోవింద్ హోటల్ సర్కిల్ నుంచి వయా ఎల్లమ్మ బండ ప్రధాన రహదారి సిక్కుల బస్తీ వరకు జరగవలసిన 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా, రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించి రోడ్డును ఇరువైపులా వెడల్పు చేయకుండా వదిలేశారు. రోడ్డుకు డివైడర్ నిర్మించి, వదిలేయడం వల్ల గతంలో కన్నా ట్రాఫిక్ సమస్య ఎక్కువై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి వెంటనే రోడ్డు విస్తరణ పనులు కూడాప్రారంభించి, ట్రాఫిక్ సమస్యలకు పరిష్కరించమని కోరారు.

ఫతేనగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి :

బాలానగర్: కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలో డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను సోమవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కలిశారు. ఫతేనగర్ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు అభివృద్ధి పనుల కోసం నిధులను కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు. డివిజన్ పరిధిలోని గౌతంనగర్‌లోగల హిందూ స్మశాన వాటికను అతి త్వరలో పరిష్కరించాలని, అదేవిధంగా పెండింగ్ పనులను వేగవతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకెళ్ళేందుకు నిధులను కేటాయించాలని కోరారు. ఫతేనగర్ ఫిష్ మార్కెట్ నుంచి ఖైతాన్ బ్రిడ్జ్ వరకు రిటర్నింగ్ వాల్ నిర్మించాలని కోరారు. దీన్ దయాళ్ నగర్ నుంచి సమతా నగర్ వరకు రిటర్నింగ్ వాల్ నిర్మించాలని కోరారు. చిన్న పాటి వర్షాలకు ఫతేనగర్ డివిజన్ పరిధిలో భరత్ నగర్ నుండి శక్తి నగర్ నుండి పలు కాలనీలోకి నాలా నీరు ముంచెత్తుతోందని కావున ఆర్ సీసీ రిటర్నింగ్ వాల్ నిర్మించాలని కోరారు. ఇందిరాగాంధీ గాంధీ పురం నుంచి ఫతేనగర్ పైప్ లైన్ రోడ్డు వరకు, బేకేరీ నుండి శోభన కాలనీ రోడ్డు నెం 4 వరకు, భరత్ నగర్ ఎల్.ఐ.జీ. కాలనీ , శివాలయం బస్తీ, శివ శంకర్ నగర్‌లో సీసీ రోడ్డు వేయాలని కోరారు. ఫతేనగర్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ల్యాండ్ మార్క్ అక్విజేషన్ చెక్కులను లబ్ధిదారులకు త్వరలో వారికి అందజేసి నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. అందుకు కమిషనర్ స్పందించి, అతి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.



జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు కార్పొరేటర్ సతీష్ గౌడ్ వినతి ...

మహాశివరాత్రి వేడుకలకు సురేష్ రెడ్డికి ఆహ్వానం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

130 డివిజన్ సుభాష్ నగర్‌లో కొలువుదీరిన శ్రీ పరమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలలో పాల్గొనాలని ఆలయ కమిటీ పెద్దలు బిజిలి సాంబయ్య, కమిటీ సభ్యులు 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డిను ఆహ్వానించారు. సోమవారం 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి నివాసం వద్ద ఆలయ మహాశివరాత్రి వేడుకల ప్రత్యేక ఆహ్వాన పత్రికను సురేష్ రెడ్డికి అందజేశారు. పురాతన శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించాలని...తప్పక హాజరవుతామని స్పష్టం చేశారు. మహాశివరాత్రి వేడుకలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో చర్చించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.మార్చు 8 నుంచి 10వ తేదీ వరకు మహా శివరాత్రి మహెూత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పెద్దలు బిజిలి సాంబయ్య తెలిపారు.

ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికే ప్రాధాన్యత

- రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తానని రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎం.అనిల్ కుమార్ యాదవ్‌ను ఎంపిక చేయడంతో ఆయనకు ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున శాలువాలు కప్పి, గజమాలలేసి ఘనం గా సత్కరించారు. నియోజకవర్గంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆర్.కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఎ బ్లాక్ అధ్యక్షుడు విడి.కృష్ణ, బి బ్లాక్ అధ్యక్షుడు అంజి యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అరవింద్ కుమార్ యాదవ్, అడిక్‌మెట్, గాంధీనగర్, కవాడిగూడ, రాంనగర్, ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్ల అధ్యక్షులు తిరుమల్ రావు తదితరులున్నారు.

అర్చక ఉద్యోగుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు పలు తీర్మానాలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

దేవాదాయ శాఖ అర్చక వెల్ఫేర్ బోర్డు కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయంలో సమావేశాన్ని వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ నవీన్ మిటల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కమిషనర్ కృష్ణవేణి, రిటైర్డ్ ఛార్స్ వామన్ రావు, వెల్ఫేర్ బోర్డు కమిటీ సభ్యులు చిలకమర్రి శ్రావణ్ కుమారా చార్యులు, జక్కపురం నారాయణస్వామి, కందూరి కృష్ణమాచారిలో పాల్గొని అర్చక ఉద్యోగుల సంక్షేమం కోసం పలు తీర్మానాలు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ బోర్డు నుండి అర్చక ఉద్యోగులకు ఇన్సూరెన్స్ కొరకు డాటా సేకరించాలని, గ్రాండ్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు పొందుతున్న వారందరికీ ఎలాంటి సాలరీ లిమిట్ లేకుండా లబ్ధి పొందే విధంగా వెల్ఫేర్ బోర్డు తీర్మానం చేసిందని వెల్లడించారు. సంతోషం వ్యక్తం చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. అర్చక ఉద్యోగుల సంక్షేమం కోసం పలు తీర్మానాలు చేసినట్లు చెప్పారు.

డ్రయినేజీ వ్యవస్థ ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని బస్తీలు, కాలనీల్లో డ్రయినేజీ వ్యవస్థ ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు.అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని బస్తీలు, కాలనీల్లో డ్రయినేజీ వ్యవస్థ ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ తురబ్ నగర్, మల్లికార్జున్ నగర్‌లో సుమారు రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మ వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తురబ్ నగర్ కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్య ఉందని, ఈ విషయాన్ని స్థానిక బస్తీ నాయకులు తన దృష్టికి తీసుకురావడంతో ప్రత్యేకగా నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. బస్తీ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని పేర్కొన్నారు.డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు, పార్కుల వంటి అభివృద్ధి పనులే కాకుండా సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్‌రావు, ఏఈ మాజిద్, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, బీఆర్ఎస్ బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, రమేష్‌నాయక్, కెంచె మహేష్, మిర్యాల రవీందర్, జ్ఞానేశ్వర్, మిరియాల శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

పూడికతీతను సక్రమంగా చేపట్టాలి

- కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

నాలాల్లో పూడికతీతను సక్రమంగా చేపట్టాలని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలో ప్రేమ్ నగర్‌లో నాలాలో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని నాలాపనులు సక్రమంగా తీయాలని వీలైనంత తొందరగా నాలా పనులు పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గా, స్థానిక నాయకులు సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

బాలరాజు సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-అంబర్‌పేట

బాలరాజు సేవలు చిరస్మరణీయమని సంవత్సరం గడుస్తున్న ఇప్పటికే ఆయన పార్టీకి చేసిన సేవలు డివిజన్ అభివృద్ధి కృషి మరువలేనిదని బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్ అన్నారు. సోమవారం బీజేపీ సీనియర్ నాయకులు అరుణ్ ప్రజా సేవా సదన్ ఉపాధ్యక్షులు అన్నం బాలరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా అరుణ్ ప్రజాసేవ సదన్ అధ్యక్షులు బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గంధమల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో పటేల్ నగర్‌లోని కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, ఈశ్వర్, చెరుకు రాజేష్ కుమార్ నేత, మల్లేష్. యశ్వంతు, మైలారం రాజు, శ్రీను, నర్సింగ్, హరీష్, అనిల్ కుమార్, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వాసన (నా కవితలు) పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో గల రిజిస్టర్ ఆఫ్ పబ్లికేషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన యడవల్లి నాగరాజు రచించిన మట్టి వాసన (నా కవితలు) పుస్తకాన్ని ఆవిష్కరించిన రిజిస్టార్ ఆఫ్ పబ్లికేషన్ డిప్యూటీ రిజిస్టర్ చంద్రకళ, రీడర్ గ్రేడ్ వన్ ఆఫీసర్ కేసరి హనుమాన్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొన్ని పుస్తకాలను రిజిస్టర్ ఆఫ్ పబ్లికేషన్‌కు రచయిత అందజేశారు. ఈ కార్యక్రమంలో యడవల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.

40 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

వైద్య ఉద్యోగులందరికీ 40 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని సోమవారం పీఆర్సీ కమిషన్ చైర్మెన్ ఎన్.శివశంకర్‌ను కలిసి వినతిపత్రం అందించినట్లు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ . రాబర్ట్ బ్రూస్, ప్రధాన కార్యదర్శి జే అశోక్, రామకృష్ణ తెలిపారు.

విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యం

- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం
- విద్యా వైద్య ఆరోగ్య పరంగా హైదరాబాద్ నెంబర్ వన్ స్థానంలో నిలపాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో/ముషీరాబాద్/హిమాయత్ నగర్/బేగంపేట/జూబ్లీహిల్స్





సమాజ నిర్మాణంలో పునాదిగా నిలబడే విద్య, వైద్యా నికి రాష్ట్రం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సనత్‌నగర్, ముషీరా బాద్ నియోజకవర్గాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు చేశారు. సనత్‌నగర్ నియోజక వర్గం బల్కంపేట్‌లో రూ. 16 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి కేంద్రానికి, మన ఊరు మనబడి బస్తీ-మన బడి కార్యక్రమం కింద అమీర్‌పేట్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో రూ. 52.25 లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిఫికేషన్, టాయిలెట్స్ మరమ్మత్తులు, అమీర్‌పేట్ ప్రభు త్వ ఉన్నత పాఠశా లలో 89.97 లక్షలతో చేపట్టిన పనులకు, సికింద్రాబాద్ న్యూ బోయిగూడ గొల్ల కొమురయ్య(జీకే) కాలనీలో రూ. 6.90 లక్షలతో నిర్మించిన అంగన్వాడి కేంద్రా నికి, నారాయణగూడ ఎక్స్ రోడ్ దత్త నగర్‌లో 13లక్షలతో నిర్మించిన బస్తీ దవాఖానకు ముషీరాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 57.04 లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, మరమ్మత్తు పనులకు, రూ. 3 కోట్లతో నిర్మించిన యూపీఎస్సీ ఆస్పత్రి భవనాన్ని, అలాగే గహజ్యోతి పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తులో హైదరాబాద్ ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమ పాఠశాలలకు సంబంధించి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మారు తున్న కాలానికి అనుగుణంగా సాంకేతికను పెంపొందిం చేందుకు మన ఊరు మనబడి-మన బస్తీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. అన్ని రంగాల కంటే అత్యధిక ప్రాధాన్యత విద్యారంగానికి ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థి నాయకుడిగా పాఠశాలల అభివద్ధికి, విద్యాభివృద్ధికి తన వంతు కషి చేస్తానన్నారు. విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల లకు దీటుగా పోటీపడాలని, డిజిటల్ క్లాస్ రూమ్స్ సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ విద్యా వైద్య రంగంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ కావాల న్నారు. అంగ న్వాడి కేంద్రా లు చుట్టుపక్కల ఉన్న పిల్లలకు ఎంత గానో ఉపయోగపడ తాయన్నారు. బస్తీ దవాఖానాను మంత్రి ప్రారంభిం చి వైద్య పరీక్షలు చేసుకు న్నారు. అనంతరం ముషీ రాబాద్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించి ఆ భవనానికి దాట్ల విజయభాస్కర్ పేరు పెట్టడం జరిగింద న్నారు. ప్రజలంతా ఆరోగ్యం గా ఉండాల నేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వంలో కార్పొరేట్ వ్యవస్థల సహకారం భాగస్వామ్యం ఉంటే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయ న్నారు. హైదరాబాద్‌లో ఆరోగ్యం విషయంలో రాష్ట్ర ప్రభు త్వం అన్ని రకాల చర్యలు చేస్తోందన్నారు. ముషీరాబాద్‌లో గహ జ్యోతి పథకాన్ని ప్రారంభించి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీరో బిల్లింగ్‌ను మహిళలకు మంత్రి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోనే మహిళలకు ఉచి త బస్సు ప్రయాణం, రూ. 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, రూ. 500 లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అంది స్తోందని తెలిపారు. మంత్రి తొలుత బల్కంపేట్ ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయంలోకి పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి మంత్రి పూజలు చేశారు. ఈ కార్యక్ర మంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమా ర్ యాదవ్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే మూఠా గోపాల్, జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతరెడ్డి, కార్పొరేటర్లు, డీఈఓ రోహిణి, డీఎంహెచ్ డాక్టర్ వెంకట్, డీడబ్ల్యుఓ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కలిసి పని చేస్తాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ అభివృద్ధే లక్ష్యంగా కలిసి పని చేస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని ఎంసిహెచ్ క్వార్టర్స్ వద్ద రూ.12 లక్షల నిధులతో సీవరేజీ పైప్‌లైన్ పనులకు, పూల్‌బాగ్ బస్తీలో రూ.5 లక్షల నిధులతో, ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్‌నగర్ బస్తీలో రూ. 10 లక్షల నిధులతో చేపట్టనున్న సీవరేజీ పైప్‌లైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఆరు డివిజన్‌ల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ రచన శ్రీ మాటాడుతూ కవాడిగూడ డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహా, కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్యామ్ యాదవ్, సాయి కృష్ణ, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఎస్. యాదగిరి, కరికె కిరణ్ కుమార్, గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్, ప్రభాకర్, వల్లాల శ్రీనివాస్, రాజేష్, శ్రీహరి, సందీప్, పాస్పోర్ట్ శ్రీనివాస్, శ్రీకాంత్, తడ కల శేఖర్, సంతోష్ యాజాజ్, బీజేపీ నాయకులు జి. వెంకటేష్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మహేందర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

- కాంగ్రెస్ నాయకుడు వేణుగోపాల స్వామి
- ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచి నారాయణగూడ మీదుగా బషీర్ బాగ్ వరకు భారత్ జోడో న్యాయ యాత్ర



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నాయకుడు, సికింద్రాబాద్ పార్లమెంట్ ఆశావాహ అభ్యర్థి వేణు గోపాలస్వామి ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆర్టీసీ క్రాస్ రోడ్ నుండి నారాయణ గూడ మీదుగా బషీర్‌బాగ్ వరకు వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో సోమవారం భారత్ జోడో న్యాయ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామి మాట్లాడుతూ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, ప్రజలందరికీ న్యాయం అనే సందేశంతో పాటు పేదలు, అణగారిన, దోపిడీకి గురవుతున్న వారికి న్యాయం చేయడం కోసం రాహుల్ గాంధీ యాత్ర చేపట్టారని తెలిపారు. రాముడి పేరును అడ్డం పెట్టుకొని బీజేపీ లబ్ధి పొందాలని చూస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ తీరును రాబోయే పార్లమెంట్ ఎన్నికల వేదికగా ప్రజల్లో ఎండగడుతామని స్పష్టం చేశారు. అధిష్టానం అవకాశమిస్తే సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి బరిలో ఉంటానని, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు మెజార్టీ సీట్లు రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ యాత్రకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

- అంగన్‌వాడీలను పునర్ వ్యవస్థీకరించాలి
- అక్షరాభ్యాసం చాలా బలహీనంగా ఉంది
- టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనీ, అంగన్‌వాడీలను పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్వీకేలో ప్రభుత్వ విద్యారంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక విడుదల చేయాలనీ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలనీ, కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కోదండరాం మాట్లాడుతూ చిన్నారుల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అన్ని పాఠశాలల్లోనూ ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందజేయాలనీ, వీలైతే రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలనీ, నియోజకవర్గానికో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేశాయనీ, కొత్త కోర్సులను అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యూనివర్సిటీల్లో అమ్మాయిల ప్రవేశాలు పెరుగుతున్నాయనీ, అందుకు అనుగుణంగా హాస్టల్స్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. లైబ్రరీలను పునరుద్ధరించాలనీ, ప్రజల నుంచి వసూలు చేసి లైబ్రరీ సెస్సును లైబ్రరీలకే ఇవ్వాలన్నారు. జిల్లాకో కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రెగ్యులర్ విద్యతోపాటు ఉపాధి కోర్సులను కూడా అందించాల్సిన అవసరం ఉందన్నారు. బాసర ట్రిపుల్ ఐటీపై భారం ఎక్కువ అవుతుందనీ, అనుబంధంగా మరో రెండు, మూడు బ్రాంచీల ఏర్పాటు అవసరం అన్నారు. ఎయిమ్స్, గిరిజన, వ్యవసాయ యూనివర్సిటీలకు కేంద్రం నిధులు ఇవ్వాలన్నారు. ఒక సైనిక్ స్కూల్‌ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అక్షరా భ్యాసం చాలా బలహీనంగా ఉందనీ, చదువు చెప్పడానికి సదుపాయాలు కల్పించాలన్నారు. 2015- 2019 వరకు 105 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నట్టు పార్లమెంట్‌లో చర్చ జరిగిందని గుర్తు చేశారు. ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేట్, ప్రయివేటు విద్యా సంస్థలను కంట్రోల్ చేయడం లేదన్నారు. ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలకు రూ.లక్షకు పైగా ఫీజు వసూలు చేస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ విద్యా సంసల్లో ఫీజులను ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని కోరారు. ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాలకులు వాగ్దానాలను ఒకరిని మించి మరొకరు చేస్తూనే ఉంటారు కానీ ఆచరణలో మాత్రం కనిపించవు అన్నారు. కేసీఆర్ దొరల పాలన చేశారనీ, అందుకు ఈ సారి అధికారంలోకి రాలేదన్నారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యా రంగం దీనావస్థలో ఉందనీ, పాఠశాలలు దారుణంగా ఉన్నాయన్నారు. విద్యా సంస్థల్లో ఎన్నికలు నిర్వహించేలా ప్లానింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మహేష్, డీవైఎఫ్ఐ నాయకులు కోట రమేశ్, ఎస్ఎఫ్ఐ నాయకురాలు మమత, ఏఐఎస్ఎఫ్, ఏఐడీఎస్ఓ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

- బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్



నవతెలంగాణ-ముషీరాబాద్

గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ అన్నారు. సచ్చుడో గల్ఫ్ సంక్షేమం బోర్డ్ తెచ్చుడో అనే నినాదాంతో బహుజన్ ముక్తి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దేవతి శ్రీనివాస్ సోమవారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్, బహుజన్ ముక్తి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు వెలిగి ప్రభాకర్, ప్రొఫెసర్, బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రంపతి శ్యామల్‌రాజ్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్చార్జ్ ఉప్పులేటి రాజేందర్, ఆల్ ఇండియా ఎరుకుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మేకల దాస్, బీఎంపీ నాయకుడు కెపి. విజయ్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ మాట్లాడుతూ... గల్ఫ్ కార్మికుల కోసం 500 కోట్ల బడ్జెట్‌తో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కార్మికుల కుటుంబానికి 5 నుండి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గల్ఫ్ దేశాల్లో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలన్నారు. గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కార్మికుల మృతదేహాలను 2 రోజుల్లో ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. గల్ఫ్ ఏజెంట్ మోసాలను అరికట్టాలని కోరారు. తెలంగాణలో గల్ఫ్ సెంటర్ ఏర్పాటు చేసి, గల్ఫ్ దేశాలకు వెళ్ళే వారికీ పని పై అవగాహన కల్పించే విదంగా ట్రైనింగ్ ఏర్పాటు చేయాలని, అలాగే ఏ కంపెనీకి, ఎంత జీతంపై వేళ్తున్నారో అగ్రిమెంట్ చూపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లైసెన్స్ పొందిన ట్రావెల్స్, ఏజెంట్స్‌కు మాత్రమే అనుమతి ఇవ్వాలన్నారు. వీరిని గల్ఫ్ సెంటర్‌తో అనుసందానం చేసి పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జైళ్లలో మగ్గుతున్న ప్రవాసులకు న్యాయ సహాయం చేయాలన్నారు.

ప్రజావాణికి 187 విన్నపాలు

- వచ్చే ప్రజావాణిలోగా పరిష్కరించాలి: కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణికి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవి స్తూ కమిషనర్‌కు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిం చడానికి అధికా రులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విన్నపాలను వచ్చే ప్రజావాణిలోగా పరిష్కరించి, సంబంధితులకు తెలియజేయా లని అధికారులకు సూచించారు. సోమవారం వచ్చిన ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్‌నకు సంబంధించిన విన్నపాలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్ లో వివిధ శాఖలకు సంబంధించి 67 విన్నపాలు రాగా వాటిని సంబంధిత అధికారులకు పరిష్కారం కోసం పంపించారు. చార్మినార్ జోన్‌లో 6, సికింద్రాబాద్ జోన్ లో 17, కూకట్ పల్లి జోన్ లో 58, ఖైరతాబాద్ జోన్‌లో 4, ఎల్బీనగర్ జోన్ లో 17, శేరిలింగంపల్లి జోన్ లో 18 అర్జీలు వచ్చాయని తెలి పారు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోన్ల పరిధిలో మొత్తం కలిపి (187) విన్నపా లు అందాయని తెలిపారు. ప్రజావాణికి ముందుగా కమిషనర్ రోనాల్డ్ రోస్ ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా వినతులు స్వీకరించారు. నగర ప్రజలు తెలియజేసిన ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఎస్.సీ జియా ఉద్దీన్, సీ.ఈ దేవానంద్, చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, చంద్రకాంత రెడ్డి, గీతామాధురి చీఫ్ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.పద్మజ, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, చీఫ్ ఎంటమాలజి డాక్టర్ రాంబాబు, చీఫ్ వాల్యుయేషన్ అధికారి కులకర్ణి, ఇ.వీ.డీ ఏసీపీ సుదర్శన్, సీ.ఐ ఆదిత్య, ఏ.ఎం.సీ శారద తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి, డీఎస్సీతో పాటు టెట్ పరీక్షలు నిర్వహించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి, డీఎస్సీతో పాటు టెట్ పరీక్షలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బీసీ యువజన సంఘం అధ్యక్షులు, నిరుద్యోగ జాక్ చైర్మెన్ నీల వెంకటేష్ అధ్యక్షత ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ టెట్ డీఎస్సీ నోటిఫికేషన్ ఒకేసారి వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటి అని ప్రశ్నించారు. ప్రస్తుతం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకే డీఎస్సీ ప్రకటించారు. టెట్ కు కూడా నోటిఫికేషన్ విడుదల చేయలేదు. టీచర్ పోస్టులు సంఖ్య కూడా తక్కువగా వేశారు. 11000 టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటిం చారు ఇది సరికాదు. ప్రభుత్వ పాఠశాలలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న ట్లు పిఆర్సి కమిటీ రిపోర్ట్‌లో పేర్కొందన్నారు. టీచర్ల నియమిం చడానికి ఆర్థిక శాఖ 5 నెలల క్రితం ఆమోదించింది. టీచర్ పోస్టులు ఖాళీల విషయంలో విద్యా శాఖ అధికారులు సరిగ్గా లెక్కించడం లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ తక్కువ పోస్టులకు వేస్తారని నిరుద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. వాస్తవంగా ఖాళీలు లెక్కించి ఏర్పడ పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.మొత్తం అన్నీ కేటగిరీల పోస్టులను భారీ చేసి పాఠశాల విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని కోరారు . ఈ ధర్నాలో బీసీ నాయకులు జీలపల్లి అంజి, వేముల రామకృష్ణ, గొరిగ మల్లేష్, పగిళ్ల సతీష్ నర్సింహా గౌడ్, నందగోపాల్, మోడీ రాందేవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం

- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళా సాధికారత, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైస్ నివి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం వీవీ గిరి నగర్ బస్తీలో నూతన కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారత కల్పించే విధంగా, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఎంతగానో దోహదం డతాయనే ఉద్దేశ్యంతో డివిజన్‌లోని మహిళల కొరకు తమ వంతు సహాయంగా కుట్టు మిషన్లను అందచేసామని, శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చి సహకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైస్ మరియు నివి ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ శిక్షణ కేంద్రాన్ని మహిళ సద్వినియోగ పర్చుకోవాలని, యువతకు, మహిళలకు ఉపయోగ పడే అభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, రాజు, పాల శ్రీను, నవీన్ కుమార్, సాయి కుమార్, ఆనంద్ రావు,తులసి,విజయ లక్ష్మి, సంధ్యా రాణి,పూర్ణ పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.సీఐ తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్ గ్రామం లోని బీసీ కాలనీలో నివాసం ఉండే దస్తగిరి కుమారుడు ఎస్ కె. ముక్రం(25) బైక్ మెకానిక్. సోమ వారం తెల్లవారుజామున 2 గంటల వరకు కొడుకు మేలుకొని ఉండడంతో నిద్రపోవాలని తండ్రి కోరగా ఎస్ కె ముక్రం పక్కగదికి వెళ్ళాడు. అదే రోజు తెల్లవారుజామున 5 గంటల సమయంలో మృతిని తండ్రి దస్తగిరి మేల్కొని చూసే సరికి ఎస్ కె. ముక్రం బెడ్ రూమ్ లో ప్లాస్టిక్ వైట్ కలర్ తాడుతో సీలింగ్ ప్యాన్‌కు ఉరి వేసుకొని కనిపించాడు. ఎస్‌కె ముక్రం ఓ వివాహితను ప్రేమిస్తు న్నాడని, ఆమె విడుకాలు తీసుకుందని, ఆమె కొద్దికాలంగా అతడి తో మాట్లాడి, మళ్ళీ మాట్లాడక పోగా మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని... ఈ విషయం దస్తగిరి కొడుకు స్నేహితుడు ద్వారా తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

'పది' విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

పరీక్షలు అంటే భయపడొద్దని సెవెన్ రేస్ ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ సారా అన్నారు. హైదరాబాద్ జిల్లా సైదాబాద్ పరిధిలోని శంకేశ్వర బజార్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా సారా మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఏకాగ్రతతో ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాల ముందే చేరుకోవాలని సూచించారు. ఇష్టపడి చదివితే విజయం వరిస్తుందని తెలిపారు.

సైదాబాద్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-సంతోష్ నగర్

ప్రజల సమస్య పరిష్కారానికి అభివృద్ధి లక్ష్యంగా, సంక్షేమ ఫలాన్ని అందించి సైదాబాద్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం సైదాబాద్ డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో డ్రయినేజీ, మంచినీరు సరఫరా, రోడ్డు రవాణా స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడవల సిన బాధ్యత జీహెచ్ఎంసి అధికారులదే అన్నారు.ఆంధ్ర బ్యాంక్ కాలనీ పార్క్ లో వాకింగ్ ట్రాక్ కార్పొరేటర్ ప్రారంభించారు. స్థానిక సమస్యలు తెలుసుకొని అట్టి సమస్యలని తొందరగా



పరిష్కరించాలని అధికారు లకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE - CUM - XIII ADDL. METROPOLITAN MAGISTRATE, AT RAJENDRA NAGAR
O.S.NO.474 OF 2022

BETWEEN :
M.Sivatha Reddy ....Plaintiff
AND
Smt. A. Mary Sudha Madhuri and others .....Defendants

To
1. A. Mary Sudha Madhuri W/o A. Raja Reddy, Aged about 52 Yrs, Occ: Housewife, R/o. Flat No.101, H.No.290/TRT, Vijayanagar Colony, Hyderabad.
2. B. Gopal Reddy S/o Late Papi Reddy, Aged about 83Yrs, Occ: Agriculture, R/o. Habsiguda, Secunderabad.
3. Smt.B. Vijayalakshmi W/o. B. Gopal Reddy, Aged about 68 Yrs, Occ: Housewife, R/o. Habsiguda, Secunderabad.

You are hereby summoned to appear in the above said Court in OS No.474 of 2024, in person or by a pleader on 26/03/2024 at 10-30 AM and further you are hereby directed to file you defence/counter if any and to produce the relevant documents. Failing which you will be set ex-parte and the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
V.VENKATA MAYUR
Advocate
H.No.3-4-512/81, Flat No.501
Adarsh Apartments, Barkatpura,
Hyderabad-500 027,
Cell : 9848040831

IN THE COURT OF THE HON'BLEIVth ADDL. DIST. JUDGE,SANGAREDDY DIST AT: SANGAREDDY
O.S.No. 143 OF 2017

Between:-
Smt. Manne Laxmamma @ Jayamma. ...Plaintiff.
And
Bandala Balraj and Others. ... Defendants

NOTICE

To
A. Ram Reddy S/o Malla Reddy, Aged about 680 years, occ: business, R/o H.No. 2-2-875, Amberpet, Hyderabad - 85. ...Defendant No.6.

Take notice that, my client, Manne Laxmamma filed a suit for partition and separate possession against you and others on the file of above said Hon'ble court. That the Hon'ble court ordered for publication for your appearance in the above case and said case is posted on 07-03-2024 at 10.30 AM for your appearance before the said court. If you fails to appear on the said date the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
G.N. SATYANARAYANA,
B.SANJEEVA REDDY,
Advocates, Hyderabad,
Cell: 9246100703.

IN THE COURT OF THE M.A.C.T CUM DIST.JUDGE AT :: MAHABUBNAGAR
O.P.No.305 of 2022.

Between:
Boddupally Chandra Shekar. ...Petitioner
And
M.Mahesh and others ...Respondents

To
C.Mahesh S/o C.Somaiah,Age: not known but Major,occ:Owner of the Car Maruthi Suzuki Alto 800 bearing No.AP 29 CB 7669, R/o H.No.1-59/3/29/P,Ramaiah Nagar,Near MMTS Railway Station,Lingamapally,Hyderabad.

NOTICE

Take notice that the above said O.P. was filed for compensation u/s 166 of M.V.Act 1988 against you and another and it is posted **on 18-03-2024** for your appearance in person or through an advocate,in case if you failed to appear this Hon'ble Court **on18-03-2024 at 10-30 A.M.** the petition will be decided exparty.

(BY ORDER OF THE COURT)
ANANTHA REDDY
ADVOCATE
H.NO.1-7-57/1,
Collector Bungalow x Road,
Mahabubnagar-509001
Cell No.9440352682

PUBLIC NOTICE

The General Public are hereby informed that **M/s.ACCURATE EDUCATIONAL RESOURCES PRIVATE LIMITED**, Incorporated **on the 27th day of May 2022** under the Companies Act 2013 (18 of 2013) with Corporate Identity Number U22130TG2022PTC613209 and Permanent Account Number (PAN) is **AAXCA0781G** and Tax Deduction and Collection Account Number (TAN) is HYDA29427G, represented by its Directors **(1) Mr.SINGAM SANTHOSH AYYAPPA S/o.Singam Ramesh Babu**, aged about 44 years, **(2) Mrs. SINGAM SUJATHA W/o.Sri Singam Santhosh Ayyappa**, aged about 38 years, both are residing at Plot No.70, New Vasavi Nagar, Karkhana, Secunderabad, Tirumalgiri, Secunderabad-500 015 has purchased **STIC PUBLICATIONS**, to which **Mr.VEERESH ALURU S/o.Sri Aluru Nagaiah**, Proprietor with all his copyrights in the said Publication along with all the Trademark, Designs, Logos along with previously existing contents and other intangible properties subsisting in **STIC PUBLICATIONS** and therefore all the general public are herein called upon to Notice the same and therefore any person or persons having any objection/s may raise the same within 15 days from the date of this Publication and in the event of no such objection **M/s.ACCURATE EDUCATIONAL RESOURCES PRIVATE LIMITED**, shall proceed with the transaction and the same shall be deemed to be valid and perfect.

(P.N.MURTHY)
Advocate
No.67, Jeera, Secunderabad.
Cell No: 9296206209

IN THE COURT OF THE HON'BLE Ist ADDL. FAMILY COURT JUDGE, FAMILY COURT : DISTRICT HYDERABAD AT :HYDERABAD
F.C.O.P.No. 1199 OF 2023

Between:
Mr.RAGHAVENDAR ...Petitioner
AND
Smt.GOWTHAMI ...Respondent

To.
Smt.Gowthami, D/O.Malloju Srinivas, W/o.Raghavendar, Aged 28 years, Occ:Not know R/o.Plot No.209, Nagarjuna Colony, Hasthinapuram South, Hasthinapuram, Saroornagar, K.V.Rangareddy, Telangana-500079. ...Respondent

Please take notice that the above named Petitioner have filed Original Petition for Grant a decree of divorce dissolving the marriage of the petitioner with the respondent **on 13-05-2021** on ground of cruelty on the part of the respondent, Award costs of this petitioner and the case is posted **on 04-04-2024.** If any body having any objections, they are hereby directed to appear before the above mentioned court on the above said dated **at 10.30 A.M.** either in person or through any advocate. If failed to appear before the court, the matter will be decided as per Law.

(By Order of the Hon'ble Court)
Sd/-
M/s.K.Savitha Bai
Advocates & Associates,
Office at: 18-7-466/1/D, Hanuman nagar, Uppuguda, Hyderabad-500053. Mobile No.9866808032

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL
OS.NO.55 OF 2024

Between:
Komaravelli Shanthi Alias Vemulapally Shanthi and others ...Plaintiffs
AND
M/s.GVS Education India LLP, Rep by its authorized person and others ...Defendants

NOTICE

To,
All Concerned.
That the Plaintiffs had filed Suit to Declare them as legal heirs of deceased **Komaravelli Sai Prasad** Before the Hon'ble court and that the Hon'ble court was pleased to ordered notice to all concerned **on 07-02-2024** by way of publication and posted the matter for any interested persons of any claim or objections **on 18-03-2024 at 10.30 AM** therefore either personally or through advocate to answer the claim of the plaintiff failing of which the case will be heard and decided in your absence in accordance with law basing on record. Given under my hand and seal of the court on this day **07-02-2024** at Medchal

//By order of the court//
Pavan Kumar Palakurthi
Advocates
Off at: G2, Ganesh Nilayam
Besides Civil Courts Complex
Medchal,Cell No: 9948291871

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
OS.No.99 of 2019

Between:
Chanda Suguna W/o.Late Bhadraiah ... Plaintiff
AND
1. Gowdelli Jyothi W/o.Late Jagadeeshwar & others ... Defendants

To,
1. Sri Lakshmi Prasuna Constructions., Rep by its Managing Partner D.S.L. Narayana Rao, S/o.D. Suryaprakash Rao, aged 42 years, Occ: Contractor, R/o.Flat No.202, Emerald Lake Residency Appt, Near St.Paul School, Hasmathpet, Old Bowenpally, Secunderabad, T.S. D.No.12
2. Ch. Kranthi Rahul Kiran S/o.Bhoomaiah, Aged 41 years, Occ:Business, R/o.Flat No.103, Vinod Susheel Residency, West Maredpally, Road No.11, Secunderabad, T.S. D.No.13
3.Malleshaiah Alladi S/o. Narsaiah, aged 47 years, Occ: Employee, R/o.H.No.9-1-1/C/15, Defence Colony, Langer House, Hyderabad, T.S. D.No.14

The plaintiff has filed the above suit for Partition & Separate Possession claiming her share in the suit schedule properties against you and other defendants.

Please take notice that the above case is posted for your appearance **on 21-03-2024 at 10.30 a.m.** either personally or through counsel, if you fails to attend before the Hon'ble Court, the matter will be heard and decided against you by setting you ex-parte.

//BY ORDER OF COURT//
JOSHI NARAYAN RAO
K. RAJASHEKAR REDDY
Advocates
Sangareddy

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA
S.O.P.No.1 Of 2024

Between:-
Anthnoniammal D/o Late Magima Dass & Others, R/o.H.No.32-67-16/1, Plot No.4, R.K.Puram, New Balaji Colony, Secunderabad-500056. ....Petitioners
AND
1.Head Quarters, Eastern Command, Engineers Branch, Kolkata, PIN: 908542 C/O 99 APO
2.All Concerned ...Respondents

NOTICE

Please take notice that, the above S.O.P. is filed by the Petitioners to declare them as the Successors of Late Late Magima Dass and the same is posted **on 22-03-2024.** If any person/persons having any objections/claims kindly appear either in person or through an Advocate in the above said court **at 10.30 A.M,** on the above said date. Otherwise the matter will be decided accordingly.

//By Order of Court//
Sd/-
M/s.CH. KRISHNIAH
ADVOCATE
MALKAJGIRI
Cell.No.8332030158

IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE: CITY CIVIL JUDGE, AT: HYDERBAD
O.S.NO. 588 OF 2023

BETWEEN:
Ganesh Pershad Jagdish Pershad Mahavir Pershad Educational Trust Rep By its Trustee Sunil Kumar ....Plaintiff
And
Ashok Chand Kapoor And Others ....Defendants

To
1.Surojit Belel S/o Arjun Belel, A/a.36 Yrs, Occ: Business, R/o.H. No.21-6-59/1 to 754, Ghansi Bazar Mandhi Galli, Hyd-500002.
2.Rinka Belel W/o Surojit Belel, A/a.31Yrs, Occ: House Wife, R/o. H.No.21-6-59/1 to 754, Ghansi Bazar, Mandhi Galli,Hyd-500002.
3.Prabhakar Boyini, S/o Mr Boyini Ramulu, A/a.38 Yrs Occ: Business, R/o.H.No.21-7-191, Mamajumla Phatak, Charminar, Hyd-2,
4.Smt.Medi Chalam Narmadha, W/o Medichalam Ganesh Chari, A/a.43Yrs, Occ: House Wife, R/o. H.No.18-7-739/30/1/E, Srirama Nagar Colony Gowlipura, Hyd-53 ....Defendants No.12 to 15

The Plaintiff has filed the above Suit for Declaration, Recovery Of Possession, Damages, Mesne Profits And Injunction against you and the said matter is posted to **21.03.2024** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date **at 10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
S.NAGESH REDDY
T.RAKESH SINGH, M.SHAKTHI
ADVOCATES
Flat No. 101 &102 #6-3-663/7/6"
Sai Priya" Jaffar Ali Bagh,
Somajiguda Hyderabad – 500 082.

IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT AND SESSIONS JUDGE AT SANGAREDDY
O.S.No. 177 OF 2021

Between:
Rajasheakar Reddy .....Plaintiff
AND
Smt. Kasala Eshwaramma and Others ...Defendant

NOTICE

To,
Smt. Uma Sunil Shelar, W/o. Sunil Kumar Shelar, Aged 43 years, Occ: Pvt Employee, R/o.H.no.9-1-62/2, Hasmathpet, Old Bowenpally, Near Dubai Gate, Kukatpally, Hyderabad - 500009. ....Defendant no. 19

Whereas, the Plaintiff filed above case for "Suit for Specific performance of Agreement Dated: 22-10-2018" against you. The above case is posted on 18-03-2024 at 10-30 am for your appearance is required. On the said date and in above said Court either in person or through Advocate if you fail to appear before above said court in any reasons the suit shall be decreed Ex-parte.

//BY ORDER OF THE COURT//
S.PRAVEEN,
M. RAVI,
Advocates
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT: AT: HAYATHNAGAR
O.S.No.150 of 2024

Between:
Smt.Ardha Andalu and others ...Plaintiffs.
And
1)G.Ravi Kiran Reddy
2) All concerned ...Defendents

To
All concerned ...Defendant No.2

Take notice that the above named Plaintiffs have filed the above suit against the defendants for declaration to declare the plaintiffs as the legal heirs and successors of deceased Ardha Yadi Reddy S/o. Ardha Buchi Reddy, who dind **on 21-12-2023** and to declare the plaintiffs as the owners and possesaces of the schedule of property and the said case is posted **on 21-03-2024 at 10.30 AM** appearance. If anybody having any objection in any manner may appear before the above said court on the said date and time mentioned above failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that House bearing No.4-3/46, Plot No.46 admeasuring 166 square yards or 139.34 Sq.mtrs, having plinth area of 1100 Sq. Ft, in Sy.No.-48/A Situated at Dwaraka Venkata Sai Nagar, Near Shanthiniketan High School, Munuganoor Village, Turkayamjal Municipality, Abdullapurmet Mandal (Previously Hayathnagar Revenue Mandal), R.R.District and bounded by

NorthP:lot No.47.
South:Plot No.45.
East:30 ft., Wide Road
West: Plot No.42.

//BY ORDER OF THE COURT//
B.BACHI REDDY
ADVOCATE

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-CUM X ADDL. METROPOLITAN MAGISTRATE PRASHANTHNAGAR AT: KUKATPALLY
O.S.No.110 of 2023

Between:
Mrs.Munwar Sultana, W/o.Gulam Hussain, Aged about 50 Years, Occ: Housewife, R/o.H.No.2-606/2, Sainagar, Old Hafeezpet,Serilingampally Mandal, Rangareddy District, Telangana State-500049. ...Plaintiff.
AND
1.The Mandal Revenue Officer, Serilingampally Mandal, Rangareddy District, T.S-500019
2.Mohammed Khaleel, S/o.Nizam Mohammed, Aged about 60 years, Occ: Business, R/o.H.No.2-60, Sainagar, Old Hafeezpet,Serilingampally Mandal, Rangareddy District,T.S- 500049 ...Defendants

Please take notice that the plaintiff herein has filed the above suit for Mandatory Perpetual Injunction against the Defendants in O.S. No.110/2023 on the file of the above Hon'ble Court and the above Hon'ble Court has ordered to serve the notice to the Defendant No.1 and Defendant No.2, through the substituted service by publishing in the **NAVA TELANGANA DAILY NEWS PAPER EDITION**, Serilingampally Mandal, Rangareddy District, that the Defendant No.1 and the Defendant No.2 has to appear **on 26-03-2024 at 10.30AM** before the above Hon'ble Court, failing which the matter will be decided ex parte according to the law.

//By order of the Hon'ble Court//
Sd/-
V.S.CHARY,
Advocate,
OFF: Adj. to old IX M.M. Court
Allwyn Colony X Roads,
Miyapur, Hyderabad-500049
Cell No:8341158619

IN THE COURT OF THE HON'BLE IST ADDL DISTRICT JUDGE: AT BHONGIR
I.A.NO. 533 OF 2023
IN
O.S.NO. 90 OF 2021

BETWEEN:
Manchala @ Madasani Bixapathi ....Petitioner/Plaintiff
AND
Manchala @ Madasani Yadamma and others ....Respondents/Defendants

To,
M/s. Chennamaneni Infra Pvt Ltd., Rep by its Chairman and Managing Director Sri Chennamaneni Srinivas Rao, S/o. late Kishan Rao Age 49 years, Occ: Business, O/o Mudhara Tara Tycoon, Flat No.203 and 204, Tarnaka, Secunderabad. ...Respondent/Defendant No.6

NOTICE

Please take notice that the Petitioner/Plaintiff filed above said I.A.No. 533 of 2023 before the 1st Addl District and Session's Judge Court at Bhongir to final decree under Order 20 Rule 18 R/w S.151 of C.P.C. The above said I.A. is posted to 13-03-2024 at 10-30,AM for your appearance. If you failed to appear on the said date before the Hon'ble Court either in person or through advocate the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
K.CHAITHANYA
AKULA MAHESH
ADVOCATES:BHONGIR

IN THE COURT OF THE HON'BLE III ADDL.DISTRICT AND SESSIONS JUDGE,. AT: LB NAGAR: RANGA REDDY DIST.
I.A.No.216 of 2023
IN
A.S.No. 11 of 2021
IN
O.S.No.1683 of 2014

BETWEEN:
M.Narashima Reddy S/o Muthyam Reddy ...Appellant /Defendant
AND
Kallu Vasavi W/o Srikanth Reddy ...Respondent/ Plaintiff

TO,
Kallu Vasavi W/o Srikanth Reddy Age about 35 years, Occ:Pvt. Service, R/o-Plot#49, Street No.4, Sikhara Enclave, Opp: Sairam Nagar Colony Champapet, RR Dist, TS 500070.

Please take notice that the above named Appellant/Defendant have filed the appeal suit A.S.No.11 of 2021 aggrieved by the judgment in O.S.No.1683 of 2014 against you as Respondent/Plaintiff and as per the orders of the Hon'ble court by Substitution serve of notice to the Respondent/Plaintiff through this Paper Publication service is issued. Therefore you are hereby called upon to appear before the Hon'ble court **on 12-03-2024 at 10:30AM** either in person or through an advocate for calling objection if any. Otherwise the case will be decided in your absence accordingly on merits.

//Under the Order of the Hon'ble court//
Sd/-
A.Venkateshwara Reddy
Advocate
H.No-17-1-382/K/B/26,
Balaji Nagar, Champapet,
Saidabad, Hyderabad,TS-59.
Ph. No: 9966018000

IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE: CITY CIVIL JUDGE, AT: HYDERBAD
I.A.NO.2204 OF 2023
IN
O.S.NO.588 OF 2023

BETWEEN:
Ganesh Pershad Jagdish Pershad Mahavir Pershad Educational Trust Rep By its Trustee Sunil Kumar ....Petitioner/Plaintiff
And
Ashok Chand Kapoor And Others ....Respondents/Defendants

To
1.Surojit Belel S/o Arjun Belel, A/a :36 Yrs, Occ: Business, R/oH.No. 21-6-59/1 to 754, Ghansi Bazar, Mandhi Galli, Hyd -500002.
2.Rinka Belel W/o Surojit Belel, A/a.31Yrs, Occ: House Wife, R/o H.No.21-6-59/1 to 754, Ghansi Bazar, Mandhi Galli,Hyd-500002.
3.Prabhakar Boyini, S/o Mr Boyini Ramulu, A/a.38 Yrs Occ: Business, R/o H.No.21-7-191, Mamajumla Phatak, Charminar, Hyd-2,
4.Smt.Medi Chalam Narmadha, W/o Medichalam Ganesh Chari, A/a.43 Yrs, Occ: House Wife, R/o. H.No.18-7-739/30/1/E, Srirama Nagar Colony Gowlipura, Hyd-53 ....Respondents No.12 to 15/Defendants No.12 to 15

The Petitioner/Plaintiff has filed the above I.A for Order 39 Rule 1 & 2 R/w Sec 151 of C.P.C An Ad-Interim Injunction Restraining the Respondents from Alienating, Or Creating, third party charge over the petition schedule property against you and the said matter is posted **to 21.03.2024** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date **at 10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
S.NAGESH REDDY
T.RAKESH SINGH, M.SHAKTHI
ADVOCATES
Flat No. 101 &102 #6-3-663/7/6"
Sai Priya" Jaffar Ali Bagh,
Somajiguda Hyderabad – 500 082.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR JUDGE CIVIL- CUM-XIV ADDL. METROPALITIAN MEGISTRATE KUKATPALLY
O.S.NO.541 OF 2023

Between:
Smt.Bilquis Jahan & Another ...Plaintiffs
AND
The Tahasildar, Kukataplly & Another

To,
1.To whom so ever concerned

Whereas the above named plaintiffs filed suit for declaration as legal heirs **UNDER SECTION 26 ORDER-VII RULE 1 OF C.P.C** against you. Whereas the summons sent to you by the court several times and by post was returned un served, hence substitute service of notice ordered against you.

Take summons that the above suit is stands posted **to 12-03- 2024** for your appearance and counter and in case you failed to appear by person or through an advocate on the said date **at 10.30 A.M.** before the court mentioned above, the matter will be heard and determined in accordance in law.

//By Order of the Court//
B.SRINVAS
Advocate,
Counsel for the Petitioner.

IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE: CITY CIVIL JUDGE, AT: HYDERBAD
I.A.NO.2205 OF 2023
IN
O.S.NO. 588 OF 2023

BETWEEN:
Ganesh Pershad Jagdish Pershad Mahavir Pershad Educational Trust Rep By its Trustee Sunil Kumar ....Petitioner/Plaintiff
And
Ashok Chand Kapoor And Others ....Respondents/Defendants

To
1.Surojit Belel S/o Arjun Belel, A/a.36 Yrs, Occ: Business, R/o.H. No.21-6-59/1 to 754, Ghansi Bazar Mandhi Galli, Hyd-500002.
2.Rinka Belel W/o Surojit Belel, A/a.31Yrs, Occ: House Wife, R/o. H.No.21-6-59/1 to 754, Ghansi Bazar, Mandhi Galli,Hyd-500002.
3.Prabhakar Boyini, S/o Mr Boyini Ramulu, A/a.38 Yrs Occ: Business, R/o.H.No.21-7-191, Mamajumla Phatak, Charminar, Hyd-2,
4.Smt.Medi Chalam Narmadha, W/o Medichalam Ganesh Chari, A/a.43Yrs, Occ: House Wife, R/o. H.No.18-7-739/30/1/E, Srirama Nagar Colony Gowlipura, Hyd-53 ....Respondents No.12 to 15/Defendants No.12 to 15

The Petitioner/Plaintiff has filed the above I.A for Order 39 Rule 1 & 2 R/w Sec 151 of C.P.C An Ad-Interim Injunction Restraining the Respondents his agents, representatives, henchmen and any other persons from claiming the petition schedule property against you and the said matter is posted **to 21.03.2024** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date **at 10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE HONOURABLE COURT//
Sd/-
S.NAGESH REDDY
T.RAKESH SINGH, M.SHAKTHI
ADVOCATES
Flat No. 101 &102 #6-3-663/7/6"
Sai Priya" Jaffar Ali Bagh,
Somajiguda Hyderabad – 500 082.

BEFORE THE HON'BLE DRT-1, 3 RD FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
I.A.No.1353/2022
in
MAIR 693/222
in
OA No.199/2018

Between:
T.Jagadish, ...Petitioner
And
Bank of Baroda, and others. ...Respondents/Aplt./Defts.

To
1.M/s.Nandi Pathology Laboratory & Imaging Centre, Rep.by its Partners, HIG-247, Dhanalaxmi Centre, KPHB Colony, Kukatpally, Hyderabad-72.
2.B.Rajesh Kumar, Managing Partner, M/s.Nandi Pathology Laboratory & Imaging Centre, H.No.2-22-2/26/37, Bhagyanagar Colony, Balanagar, R.R.Dist.,
3.T.Chandra Sekhar, Patner, M/s.Nandi Pathology Laboratory & Imaging Centre, R/o.H.No.2-3-367, Road No.8, behind RTO Office, Sainagar, Nagole, Hyderabad, R.R.Dist.,
(Respondents-2to4)

Sir,
Sub:- IA No.1353/2022 in MAIR 693/222 in OA No.199/2018 on the file of DRT-1, Hyderabad -Filed by Mr.T.Jagadish-Notice-Reg.

Please take notice that our client Mr.T.Jagadish, filed the above petition seeking to condone the delay in filing the petition to set aside the order dt.**06.12.2018** passed by this Hon'ble Tribunal in the above O.A.No.199/2018 before the Hon'ble DRT-1, Hyderabad, and other petitions and after hearing the case, the Hon'ble Tribunal ordered notice on you, while posting the case to **12.03.2024** for your appearance, counter, if any.

Hence, this Notice, Your sincerely
T.SRIDHAR REDDY
ADVOCATE
Flat-301, Srija Homes,
Meerpet, Hyderabad-097.
Cell: 9948434342
sridhar1858@gmail.com

IN THE COURT OF HON'BLE JUDGE : PRINCIPLE FAMILY COURT FAMILY COURT COMPLEX AT HYDERABAD
M.C.NO.327 OF 2023

Between:
Smt.K.Rani W/o.Sri.Pankaj Vijay Wargi, D/o.K.Bhaskar Reddy ...Petitioner
And
Sri.Pankaj Vijay Wargi S/o.Sri. Rajendra Vijay Wargi ...Respondent

To
Sri.Pankaj Vijay Wargi S/o Sri.Rajendra Vijay Wargi Aged: 38 Occ:Business R/o.21-2-434/1, Shakker Kota, Hyderabad. ...Respondent

NOTICE

Please take notice that the above said Matter filed by the Petitioner against the Respondent for Maintenance before the Hon'ble Judge, Prl.Family Court, family Court Complex Hyderabad, the said Matter is posted **on 21-03-2024, at 10-30 AM** for your appearance, if you fail to appear in person or through an advocate on the said date and time, the matter will be heard exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
Smt.K.Rani
(Petitioner Party in person)C/o.
A.VENKATA NARAYANA RAO,
ADVOCATES
2-2-1100/1/A-F-3,Jaya Residency,,
Nallakunta, Hyderabad-44,
Ph.No. 9848024716

PUBLIC NOTICE

The General public are hereby informed **Sri.Loka Eshwara Chandra S/o.Loka Krishna Murthy** aged about 54 years, Occ: Pvt., employee, R/o.H.No:18-7-32. Gowlipura Hyderabad approached my client M/s Shriram Finance Ltd., Himayathnagar Branch Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 5503/2018, dated **28.6.2018,** regd., by S.R.O., Azampura in their favour with my client towards secure the loan amount If any person/s or Financial institutions have any objection, claim or interest or Right im the below mentioned property may approach the undersigned **within seven days** from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that the Entire Ground floor & second floor of House bearing No: 18-7-32, along with undivided share of land **37 50 sq., yards** or equivalent to 31.35 sq., mtrs, out of total land admeasuring 75 sq.. yards, situated at outside Gowlipura, Hyderabad and bounded by:

North: Road
South: Neighbour's House
East: Neighbour's House -
West: Neighbour's House

N.V.RAMANA MURTHY
ADVOCATE
DOMALGUDA
1-2-215/15/2
HYDERABAD
PHONE 9440142424

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: CHEVALLA R. R. DISTRICT AT: CHEVALLA
O.S.No.16 of 2020

Between:
Sri Akula Dayanand ...Plaintiff
And
Sri Akula Ramesh and others ....Defendants

To.Defendants
5.Smt Kalawathi W/o late Pandu Aged about 68 years Occ: House hold, R/o Weaker Section Colony, Near Railway Station,Shamshabad Village and Mandal, R.R.District.
6.Smt Akula Tulasi Bai W/o Late Rajaiah Aged about 65 years Occ: Household
7.Sri Akula Bikshapathi S/o Late Rajaiah Aged about 44 years Occ: Business
8.Smt Chettigari Vijaya Lakshmi W/o Ramulu Aged about 42 years Occ: Household 6 to 8 are R/o H.No.3-4-79/2, Hyderguda Village, Rajendra Nagar Mandal, R.R. District.

Please take summons that the above said Suit has been filed by the Plaintiff praying the Hon'ble Court to pass a Judgment and Decree in favour of the Plaintiff and against the Defendants seeking Partition, Separate Possession, Mandatory Injunction and Perpetual. Injunction in respect of the agricultural land bearing Sy.No.1/A admeasuring Ac5-07Gts situated at Venkatapur Village, Moinabad Mandal, R.R.District. The Hon'ble Court was please to ordered substitute service of summons upon you by way of paper publication and posted the matter **to 23-04-2024 at 10-30 a.m.** for your appearance.

Hence it is requested you to appear on the above mentioned date and time before the Hon'ble Court, failing which the matter will be decided in your absence upon material available on record.

(BY ORDER OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: CHEVALLA R.R.DISTRICT AT: CHEVALLA)
N.Chandrashekar
K.Shyam Sunder Rao
Advocates
At: H.No.23-182/2, Road No.11.
Madhuranagar Colony. Shamshabad Village and Mandal. R.R.
District-501218 (M) 98482 71069

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI.G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 50 OF 2023

BETWEEN:
M/s.KINGIRI SAIRAJ CHIT FUND PRIVATE LIMITED., KATEDAN, a company registered under the Companies Act.1956, having its registered Office at H.No.6-4-152, Sai Baba Nagar, Katedan, Rajendranagar, Ranga Reddy District., Telangana State-500077., rep by its Authorised Signatory. **...DISPUTANT**

VERSUS

1.Suresh Kotha, S/o.K.Janardhan, aged 49 years, R/o.H.No.13-328, Christian Colony, Shadnagar, Ranga Reddy District-509216., Occ: Manager, M/s. Sai Baba Theatre, Shadnagar, Ranga Reddy District-509216.
2.Prashanth Kumar Manapati, S/o. M.Vijaya Ratnam, aged 48 years, R/o.H.No.13-151, Christian Colony, Shadnagar, Ranga Reddy District-509216., Occ: Hindi Pandit Gr-II, Emp No.1750031, O/o.ZPHS School Pedda Elkicherla Villege, Chowderigudem Mandal, Ranga Reddy District.
3.Sridhar Chary Ravirala, S/o.R. Kalidas Chary, aged 37 years, R/o. H.No.3-128, Laxmi Narasimha Colony, Shadnagar, Ranga Reddy District-509216., Occ: Business, M/s.RS Jewellers., Beside Ibrahim Complex, Main Road, Shadnagar, Ranga Reddy District-509216.
4.Yadagiri Nirudhavelli, S/o. Monaiah, aged 52 years, R/o.H. No.28-148, Raithu Colony, Shadnagar, Ranga Reddy District 509216., Occ: Business, M/s.Laxminarasimha Welding Works., Shop No.8-9/5, Srinagar Colony, Shadnagar, Ranga Reddy District-509216.
5.Nilima Kotha, W/o.Suresh Kotha, aged 46 years, R/o.H.No.13-328, Christian Colony, Shadnagar, Ranga Reddy District-509216. **...OPPONENTS**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.1,28,534-00** the same is posted to Date:**19-03-2024** for your appearance before the office of **DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM,
ROAD NO.3, D.B.NAGAR,
OPP: SANTOSHNAGAR,
HYDERBAD-59. 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

IN THE COURT OF THE HON'BLE XXIV METROPOLITAN MAGISTRATE CUM PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT:L.B.NAGAR
O.S.No. 450 of 2023

Between:
GARREPALLI VEERANNA and others ...Plaintiffs
AND
The Tahasildar, Pedda Amberpet Mandal, Ranga Reddy District ...Defendants

To
All concerned No.2 ...Defendant

NOTICE

That the above named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased **LATE.GARREPALLI RAJAKALA,** who died intestate **on 14.02.2022,** due to ill-heath by leaving behind the plaintiffs as his Legal Heirs against you and another and the above suit is pending before the Hon'ble XXIV Metropolitan Magistrate Cum Principal Junior Civil Judge, Ranga Reddy District AT:L.B.Nagar and the above suit is posted **on 13.03.2024** for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court **on 13.03.2024 at 10.30 A.M.** either in person or through an advocate, falling which the matter will be decided as per Law in your absence.

SUIT SCHEDULE PROPERTIES

SCHEDULE OF A PROPERTY

All that piece and parcel of Open Land bearing Plot No.703, admeasuring 116.13 Sq.yards (out of 350 Sq.yards equivalent to 292.63 Sq.Mtrs)., in Survey Nos.65/AA, 65/E.. 66/AA & 66/E, Situated at ADIBHATLA Village, Ibrahimpatnam Rev.Mandal Under Adibhatla Grampanchayath, Ranga Reddy District and bounded by:

NORTH: Plot No.702
SOUTH : 33" Wide Road
EAST: Plot No.704
WEST: 33" Wide Road

SCHEDULE OF B PROPERTY

All that piece and parcel of open land bearing Plot No.704, admeasuring 116.13 Sq.yards (out of 350 Sq.yards equivalent to 292.63 Sd Mtrs), in Sy Nos 65/AA, 66/AA and 66/E, situated at ADIBHATLA 1137 VNLAGE, Ibrahimpatnam Rev. Mandal, Under IBRAHIMPATNAM, Ranga Reddy District and bounded by:

NORTH : Plot No. 705
SOUTH :33" Wide Road
EAST :40" Wide Road
WEST: Plot No.703

SCHEDULE OF C PROPERTY

All that the piece and parcel of the OPEN Land bearing Plot No.71, admeasuring 200 Sq yards or 167.22 Sq. Mtrs., in Sy. Nos.502/A, 503/A, and 503/AA, situated at Turkyamzal Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by:-

NORTH : Plot No. 70
SOUTH : Plot No.72
EAST: Plot No.80
WEST: 33" Wide Road

A.RADHE KRISHNA
Advcoate
Off at: Shop No. 17, Annapurana Complex, Dilsukhangar, Hyd- 500 060, Cell:9848086058.

త్వరలోనే నూతన కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-ఓయూ

శ్రీసాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లాల పేట్ సాయి నగర్ త్వరలోనే నూతన కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు మాజీ అధ్యక్షుడు నేతికర్ నర్సింగ్ రావు, పరశురాం, నగేష్, బజ్జిల లక్ష్మీ, రాజమాల్లమ్మ, అనిల్, చెప్పారు. పాత కమిటీని రద్దు చేసినట్లు చెప్పారు. సాయినగర్‌లో స్థానిక ఎమ్మెల్యే పద్మారావు చొరవతో ఇటీవలే డబుల్‌బెడ్ రూమ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

వ్యర్థాల తరలింపులో ఎందుకు జాప్యం

- కార్పొరేటర్ మన్నే కవితారెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

వ్యర్థాల తరలింపులు జాప్యం చేయరాదని వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండ్ కమిటీ మెంబర్ మన్నే కవిత రెడ్డి జీహెచ్ఎంసి శానిటైజర్ అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలో అత్యధికంగా నివసించే బస్తీవాసులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నరని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు జీహెచ్ఎంసీ అధికారులు తదితరాలు పాల్గొన్నారు.

అపోలో క్యాన్సర్ సెంటర్‌లో (కార్-టీ)సెల్ థెరపీ విజయవంతం



నవతెలంగాణ-బంజారాహిల్స్

మల్టీపుల్ మైలోమా (బ్లడ్ క్యాన్సర్ కండిషన్)తో బాధపడుతున్న రోగికి, అపోలో క్యాన్సర్ సెంటర్, హైదరాబాద్, చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టర్ టి-సెల్ థెరపీ ని విజయవంతంగా నిర్వహించి క్యాన్సర్ చికిత్సలో అపోలో క్యాన్సర్ సెంటర్ మరో మైలు రాయిని చేరుకున్నట్లు అపోలో ఆస్పత్రి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతరెడ్డి తెలిపారు. భారతదేశంలోని రోగులకు అందు బాటులో ఉన్న ఇమ్యునోథెరపీ లలో ఇది ప్రధానమైనదని ఈ సంద ర్భంగా వారు తెలిపారు. కరీంనగర్‌కు చెందిన 50 ఏండ్ల మహిళ, మల్టిపుల్ మైలోమా బాధ పడుతూ అపోలో కాన్సర్ సెంటర్ వైద్యులను సంప్రదించింది. ఈ సమస్యకు చికిత్స కేవలంఈ థెరపీ ద్వారానే సాధ్యమని నిర్ణయించుకున్న వైద్యులు ఆమెకు తగు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమే ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించుకుని ఈ ప్రొసీజర్‌ను ప్రారంభిచారు. ఈ సెల్‌థెరపీని 'లివింగ్ డ్రగ్స్' అని కూడా అంటారని, అఫెరిసిస్ ప్రక్రియ ద్వారా రోగి కణాలను (క్యాన్సర్ కణాలతో పోరాడే ఒక రకమైన తెల్ల రక్త కణాలు) వేరు చేస్తారని, వేరు చేసిన కణా లను వైరల్ వెక్టార్ పద్దతి ద్వారా సురక్షితంగా జన్యుపరమైన మా ర్పులు చేస్తారు.తద్వారా చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టర్స్‌గా తయార వుతాయని కార్స్ లబ్‌నార్మల్‌గా ఉన్న క్యాన్సర్ కణాలనుపై ప్రయోగిస్తారన్నారు.ఆ తర్వాత వాటిని కావలసిన మోతాదుకు పెంచి, నేరుగా రోగికి శరీరంలో ఎక్కిస్తారని అపోలో కాన్సర్ సెంటర్ హెమటాలజిస్ట్ అండ్ స్పెషలిస్ట్ డాక్టర్ పద్మజ లోకరెడ్డి తెలి పారు. అపో లో ఆస్పత్రి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ సెల్ థెరపీని విజయవంతంగా నిర్వహించిన అపోలో క్యాన్సర్ సెంటర్ వైద్యులను ఆమె అభినందించారు. ప్ర పంచ స్థాయి టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురా వడంలో అపోలో ఆస్పత్రి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు.

ఉద్యోగాల్లో ఉస్మానియా విద్యార్థుల ప్రభంజనం

- 1 నుంచి 3 ఉద్యోగాలతో సత్తా చాటిన విద్యార్థులు
- కొలువుల సాధనతో సంబురాల్లో విద్యార్థులు
- మొన్నటి లైబ్రేరియన్స్, పీడీ, నిన్నటి జేఎల్, డీఎల్, టీజీటీ ఫలితాల్లో ప్రభంజనం







నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు గత ఎన్నడు లేనంతగా ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో యూనివర్సిటీ విద్యార్థులు విశేషంగా రాణించారు. ఇటీవలే విడుదలైన చేసిన పీజీటీ, మొన్నటి లైబ్రేరియన్స్, పిడి,జె.ఎల్, డి.ఎల్, టీజీటీ, ఉద్యోగాల్లో సింహాభాగంలో ఓయూ విద్యార్థులు ముందు వరుసలో నిలిచారు.

హ్యాట్రిక్ జాబ్స్‌తో ఎనలేని ఆనందోత్సవం

1 నుంచి 3 ఉద్యోగాల్లోనే కాకుండా 4 ఉద్యోగాలు సహితం పొందారు. దీనితో ఓయూ లో పలు కళశాలాల్లో, విభాగాల్లో పండుగ వాతావరణం నెలకొంది. గత 10 సంవత్సరాల ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల కాక ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, ఒత్తిడిని ఎదుర్కొన్న విద్యార్థి, నిరుద్యోగులు ఒకేసారి ఉద్యోగాలు సాధించడం..సాధించిన ఉద్యోగాల్లో సహితం ఓయూ విద్యార్థులు పలువురు టాపర్స్‌తో పాటుగా ఉత్తమ ర్యాంకుల్లో నిలిచారు. సైన్సు, ఆర్ట్స్, లాంటి కోర్సుల్లో కొన్ని విభాగాల్లో 10 నుండి 20 మంది ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యా ర్థులు, ఇటీవలే కోర్సులు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఉద్యోగాలు పొందారు.. దీనితో ఏనాల్లో వేచిన హృదయం కలలు ఫలించడంతో ఓయూలో ఉద్యోగాలు పొందిన విద్యా ర్థుల ఆనందానికి అవదులు లేకుండా పోయినాయి. మరొక వైపు వయస్సు రీత్యా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కొందరు ఉద్యోగాలు రావడంతో ఇక పెండ్లిళ్ల అన్వేషణలో పడ్డారు.

గ్రేవ్‌యార్డ్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

బేగంపేటలోని ముస్లిం గ్రేవ్ యార్డ్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఓల్డ్ కస్టమ్ బస్తీలోని గ్రేవ్‌యార్డ్‌ను సందర్శించి నూత నంగా నిర్మిస్తున్న భవనం, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేవ్ యార్డ్ ఏర్పాటు స్థానిక ముస్లిల ఎన్నో సంవత్సరాల కోరికకని, వారి కలను సాకారం చేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రేవ్ యార్డ్ కోసం సుమారు 2 ఎకరాల భూమిని కేటాయించడమే కాకుండా నిర్మాణం కోసం రూ.2.95 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. గ్రేవ్ యార్డ్ స్థలంలో సుమారు 200 లారీల వ్యర్థాలను తరలించి చదును చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఇక్కడకు వచ్చే వారి సౌకర్యార్థం 2 గదులతో భవనాన్ని, గ్రేవ్ యార్డ్ కు కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులు మరింత వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, డీసీ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, నరేందర్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సార్ అపాయింట్ మెంట్ ఆర్డర్ ఇప్పించండి

- పరీక్షలలో అర్హులైన అభ్యర్థులకు పోస్టులు ఇవ్వాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

గురుకుల ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో అర్హత సాదించినా పోస్టులు కేటాయించకుండా నిలుపుదల చేశారని, తక్షణమే తమకు పోస్టింగ్ ఇవ్వాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అభ్యర్థులు రాఘువేంద్ర, నవనీత, అపర్ణ, శివానీ, వినీత మాట్లాడుతూ బీటెక్ చేసిన తమకు ఐటీ రంగంలో సరైన అవకాశాలు లేకపోవడంతో బీఈడీ పూర్తి చేశామని, గత సంవత్సరం మ్యాథ్స్ ఉపాధ్యాయుల పోస్టుల కోసం గురుకుల ఉపాధ్యాయ నియామక పరీక్ష రాశామని తెలిపారు. 1:1 నిష్పత్తిలో సుమారు 97 మంది సెలెక్ట్ అయ్యామని, మిగతా సబ్జెక్టులకు నియామకం చేపట్టిన ప్రభుత్వం మ్యాథ్స్ తదితర అంశాలను పెట్టారన్నారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ హర్షణీయం

- బాలకృష్ణ, డా.నరేష్



నవతెలంగాణ-ఓయూ

మనికేశ్వరినగర్‌లో గల మిస్కీం బైతుల్ మాల్ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురు బస్తీల నిరు పేద లకు ఒక నెలకు నిత్యావసర సరుకుల ఉచితంగా పంపిణీ చేశారు. సైఫా బాద్ పీజీ కాలేజీ ఎఆర్ బాలకృష్ణ, అసి స్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్ .నరేష్ , సైయ్యద్ ఖాలీద్ కిస్తీ లు పాల్గొని మాట్లాడుతూ మిస్కీన్ సేవా నిరాతిని ప్రశంసించారు. ఈ నెలలో 250 మంది పేదలకు నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఫౌండర్ చైర్మెన్ సైయ్యద్ అహ్మద్ హుస్సేన్ చెప్పారు. గత 15 సంవత్సరాలు ప్రతినెల 5కిలోల బియ్యం,కిలో శనగా పిండి, కిలో గోధుమ పిండితో పాటుగా 100 క్యాష్‌తో పాటుగా రంజాన్ ఉపవాస దీక్షలకు అన్ని వర్గాలను రంజాన్ ప్యాకేజి అందజేస్తున్నామన్నారు. అందజేస్తున్నటట్లు చెప్పారు.

బస్తీలలో నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు

- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-ఓయూ

గర్భిణీలకు తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. సోమవారం సికింద్రాబాద్ పరిధిలోని న్యూ బొయిగూడలోని జీకేకాలనీలో అంగన్వాడీ నూతన కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌తో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ గర్భిణీలకు చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు చిన్నారులకు విద్య బుద్దులను నేర్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ లకు అన్ని విధాల అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమలత లక్ష్మీపతి, డీఎంహెచ్ఓ, అంగన్వాడీ అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఐశ్వర్య సిల్క్స్ వార్షికోత్సవ వేడుకల్లో 'ఆట' ఫేమ్ సందీప్ సందడి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఐశ్వర్య సిల్క్స్ 3వ వార్షికోత్సవ వేడుకల్లో ప్రముఖ నటుడు, 'ఆట'ఫేమ్ సందీప్, ఆయన సతీమణి జ్యోతి రాజ్, యార్‌జాను తదితరులు పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా ఐశ్వర్య సిల్క్స్ ఎండీ లక్ష్మి మాట్లాడుతూ తాను వీవర్స్ సామాజిక వర్గం నుంచి వచ్చిన మహిళను అని తన తొలిప్రాధాన్యత చేనేత ఉత్పత్తులపైనే ఉంటుందన్నారు. చేనేతలను ప్రోత్సహించేలే దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో చేనేతలు రూపొందిస్తున్న వస్త్ర ఉత్పత్తులను తాము అందుబాటులో ఉంచుతున్నామని, చేనేతలు తయారు చేసే వస్త్ర ఉత్పత్తులు నేటి యువతకు తగినట్లుగా డిజైన్ చేసి అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. నగరంలో మరిన్ని బ్రాంచీలు తెరిచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నటీ నటులు పలు డిజైనరీ వస్త్రాలను ధరించి ఆకట్టుకున్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

- సమస్యల పరిష్కారానికి అవసమైతే ఉద్యమానికి పిలుపునిస్తాం : ఎస్ఎఫ్ఐ
- జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెక్నికల్ స్టూడెంట్స్ కన్వెన్షన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న టెక్నికల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భారత విద్యార్థి ఫెడరేషన (ఎస్ఎఫ్ఐ) విమర్శించింది. ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ జిల్లా టెక్నికల్ స్టూడెంట్స్ వింగ్ కన్వెన్షన్ నిర్వహించారు. ఈ కన్వెన్షన్‌కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి దమెర కిరణ్, అశోక్ రెడ్డి, లెనిన్ గువేరా హాజరై మాట్లాడారు. గడిచిన ఏడేండ్లుగా విద్యార్థులకు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయకపోవడం, టెక్నికల్ విద్యకు నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఇంజనీరింగ్ ప్రభుత్వ కాలేజీలు చాలా తక్కువగా ఉన్నాయని, ప్రయివేట్ కాలేజీల్లో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఐటీఐ పాలిటెక్నిక్ కాలేజీలోనూ 20ఏండ్ల కింద ఉన్నటువంటి పరికరాలే వాడుతున్నారని, ఐటీఐ విద్యార్థులకు కొత్త పరికరాలు అందించడంలో ప్రభుత్వ వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ కాలేజీలలో విద్యార్థులు ఎన్నో సమస్యలతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యల పరిష్కారం కోసం కోసం ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు పిలుపునిచ్చారు.

21మందితో టెక్నికల్ స్టూడెంట్స్‌కమిటీ ఎన్నిక

ఈ సమావేశమనంతరం నూతనంగా 21 మందితో టెక్నికల్ స్టూడెంట్స్ వింగ్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా టెక్నికల్ స్టూడెంట్స్ కమిటీ కన్వీనర్‌గా వేమనని ఎన్నుకున్నారు. కో-కన్వీనర్లుగా అజయ్, అరవింద్ ,సంగ్రం, కిరణ్, నాగేందర్, సభ్యులుగా శ్రీరామ్, అనిల్, మణికంఠ, అబ్దుల్ రెహమాన్ తదితరులను ఎన్నుకున్నారు.

ఆర్ట్స్ కళాశాల పూర్వవైభవం కోసం కృషి



- అభివృద్ధి కోసం ప్రణాళికలను సిద్ధం..
- ఆర్ట్స్ కళాశాల నూతన ప్రిన్సిపల్ ప్రొ.అర్జున్ రావు కుతాడి

నవతెలంగాణ-ఓయూ

పరిశోధక విద్యార్థుల కోసం, ఆర్ట్స్ విద్యార్థుల కోసం సమాజానికి అవసరమయ్యే స్కిల్స్ ఓరియెంటెడ్‌గా, ఉపాధి కల్పన కోసం తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను సిద్ధం చేశామని ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రొ.కె.అర్జున్ రావు కుతాడి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడు తూ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగానే న్యాయంతో కూడిన సామాజిక తెలంగాణ అనే నినాదంతో నూతన ఒరవడితో ముందుకెళ్తానని, తాను ఓయూలోనే పీజీ, యం.ఫిల్, పీహెచ్డీ, చదువుకున్న కళాశాలలోని అధ్యాపకుడిగా పనిచేయడం ఎంతో గొప్పగా ఉందని 106 సంవత్సరాల ఆర్ట్స్ కళాశాలకు తొలి గిరిజన వర్గానికి చెందిన ప్రిన్సిపాల్, డీన్ కావడం అదృష్టంగా భావి స్తున్నట్లు చెప్పారు. ఎంతో మంది ఉద్దండులు పనిచేసిన కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేయడం తన పూర్వ జన్మ సుకృతమన్నారు. విద్యార్థులు జేఆర్ఎఫ్, నెట్ అర్హత సాధించేందుకు వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు మార్గనిర్దేశం చేస్తానని చెప్పారు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో ఆర్ట్స్, సోషల్ సైన్సెస్ విభాగాలు నిరాదరణకు గురవుతూ, వాటి ఉనికి ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ట్స్ కళాశాలకు ఇంజనీర్‌గా వ్యవహరించిన జాస్పర్ ఫోటోను ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా నని తెలిపారు. విద్యార్థుల ఉపాధ్యాయుల సహకారంతో ఓయుకు ఘన కీర్తి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ముఖ్యమంత్రిని, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డిని కలిసిన వికాస్ ప్రతినిధులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ మంచ్ వికాస్ సభ్యులు సోమవారం ముఖ్యమంత్రి రేవంత రెడ్డిని, ప్రత్యేక కార్యదర్శిని అజిత్‌రెడ్డిని సచివా లయంలో మర్యా దపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు టీపీటీ బకాయిలు చెల్లించినందుకు ఎలివేటెడ్ కారిడార్ మంజూరుకు, రాష్ట్రా భివృద్ధికి వారు చేస్తున్న కృషిని కొనియాడుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ వికాస్ ప్రతినిధులు కంటోన్మెంట్ విలీన అంశంపైన ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిని కలిసిన వారిలో వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం అబేల్, ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ బాబు అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో సీపీఎస్ అమలు చేయాలి



- అధ్యాపకులు..ఉద్యమ భవిష్యత్తుకు శ్రీకారం

నవతెలంగాణ-ఓయూ

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం అధ్యాపకులు ఓయూ సైన్స్ కళాశాల సెమినార్ హాల్‌లో సమావేశ య్యారు. ఈ పెన్షన్ స్కీమ్‌ను సాధించడానికి పలు రూపాలలో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా అధ్యాపకులు తెలిపారు. దీనిపై వర్సిటీ అధికారులు వెంటనే స్పందించాలన్నారు. చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో, ప్రభుత్వ సంస్థల్లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలవుతున్నది. కానీ ఉస్మానియా యూనివర్సిటీలో మాత్రం ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేస్తున్నది. అధ్యాపకులంతా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని అనేకసార్లు విన్నపాలు చేసినా యూనివర్సిటీ ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీ యమన్నారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని కోరుతూ సుమారు 60 మంది అధ్యా పకులు సమావేశమై రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ముం దుకు తీసుకెళ్లే అంశాలు, కార్యాచరణ పై చర్చించినట్లు తెలిపారు. ఈ ఉద్యమానికి నిర్దిష్ట భవిష్యత్తు కార్యాచరణ రూపొం దించుకున్నట్లు తెలిపారు. వర్సిటీ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఉద్యోగులకు మేలు చేసేలా సీపీఎస్‌ను అమలు చేయించే బాధ్యత తీసుకోవాలన్నారు.

ప్రార్థనా సభలను విజయవంతం చేయండి



నవతెలంగాణ-బేగంపేట్

ప్రవక్త బజిందర్ సింగ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ గురువారం ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న ప్రార్థనా సభలను విజయవంతం చేయాలని క్రిస్టియన్ జాయింట్ ఆక్షన్ కమిటీ అధ్యక్షులు గడ్డం సాల్మన్‌రాజు పిలుపునిచ్చారు. సోమవారం సికింద్రాబాద్‌లో ఎస్పీజీ చర్చి ఆవరణలో మాజీ డీజీపీ స్వరణ్ జిత్ సేన్, ఆయన సతీమణి, అనితాసేన్, బిషప్ మ్యాథ్యూ మీగర్, పాస్టర్ యేసు పాదం తదితరులతో కలిసి నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పంజాబ్‌కు చెందిన ప్రఖ్యాత ప్రవక్త బజిందర్‌సింగ్ సువార్త, స్వస్థత సభలను ఎల్బీస్టేడియంలో సాయంత్రం 3గంటల నుంచి సాయంత్రం 8గంటల వరకు నిర్వహిస్తారని చెప్పారు. ఆయన ప్రార్థనలతో గతంలో ఎంతో మంది స్వస్థత పొందారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాకబ్, పాస్టర్ ఇశ్రాయేల్, బిషప్ ఆనంద్. యూత్ సభ్యులు డేవిడ్రాజ్, బజరంగ్‌సింగ్ అక్బర్, అశోక్, ధర్మేందర్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సికింద్రాబాద్ మహంకాళీ ఆలయానికి మోడీ



నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణలో ప్రధాని మోదీ టూర్ కొనసాగుతోంది. సోమవారం ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రాత్రికి హైదరాబాద్ చేరుకున్న మోదీ.. రాజ్ భవన్‌లో బస చేసి, మం గళవారం ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళీ అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం 10 గంటలకు సంగారెడ్డికి వెళ్లి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం పటాన్చెరులో నిర్వహించే బహిరంగ సభకు మోదీ హాజ రేపు సికింద్రాబాద్ మహంకాళీ ఆలయానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ఆర్ట్స్ ప్రిన్సిపాల్‌కు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా నియమితులైన ప్రొ.కూతాడి అర్జున్‌రావు కుతాడికి సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్ర క్రాంతి, గబ్బెట్ట సాగర్‌లు సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

- తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టీఎస్‌పీ)రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ యాదవ



నవతెలంగాణ-ఓయూ


ఆర్ట్స్ కాలెజ్ ఆవరణలో సోమవారం టీఎస్‌పీ పోస్టర్స్‌ను సంఘం రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ యాదవ్ ఆవిష్కరించారు. అశోక్ మాట్లాడుతూ మార్చి 6న, వేదికగ జరగబోయే తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పేరుకుపోయినా గత రాష్ట్ర ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదన్నారు, విద్యార్థులను విస్మరించి గత ప్రభుత్వం పరిణామాలను చవిచూసిందని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థి సమస్యలను పరిష్కరించేల ఒత్తిడి తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే గణేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంపటి సురేష్,ఓయు ఇంచార్జీ నూకల మధు, కేశబోయిన మురళి, బెబ్బిలి మహేష్, భీరవెల్లి తరుణ్ రెడ్డి, దండెంపల్లి మహేష్, గణేష్,రఫీ,నగేష్, పాల్గొన్నారు.

నవతెలంగాణ మానవి
www.navatelangana.com
మంగళవారం 5 మార్చి 2024 హైదరాబాద్



రోసా లక్సెంబర్గ్... జర్మన్ విప్లవకారిణి. అనేక విప్లవ సంస్థల స్థాపనలో కీలక పాత్ర పోషించారు. పోలిష్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ, స్పార్టకస్ లీగ్, జర్మనీ కమ్యూనిస్ట్ పార్టీలు స్థాపించి శ్రామికుల పక్షాన నిలిచారు. రాజకీయ సిద్ధాంతకర్తగా, మార్క్సిజం, మానవతావాద సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయంలో తన వంతు కృషి చేశారు. ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని అంతర్జాతీయంగా సాధించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. మరో నాలుగు రోజుల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోబోతున్న తరుణంలో ఆమె జయంతి కూడా రావడం విశేషం. ఈ సందర్భంగా ఆమె పరిచయం నేటి మానవిలో...

ఆమె శ్రామిక మహిళల పక్షం



రోసా 1871, మార్చి 5వ తేదీనా రష్యా పాలనలో ఉన్న పోలాండ్‌లోని దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. ఐదుగురు పిల్లలలో రోసా అందరికంటే చిన్నది. జార్ చక్రవర్తి నియంతృత్వ పాలను వ్యతిరేకంగా ఆనాడు ఎన్నో ఉద్యమాలు జరిగేవి. ఆడా, మగా తేడా లేకుండా ఎంతో మంది ఆ ఉద్యమాలకు ప్రభావితమయ్యారు. అలాంటి వారిలో రోసా కూడా ఒకరు. ఆమె హైస్కూల్‌లో ఉండగానే రహస్య ఉద్యమాల్లో పాల్గొనేది. అంతే కాదు జైలు జీవితం కూడా అనుభవించింది. అనేక నిర్బంధాల వల్ల 1889లో జ్యూరిచ్‌కు వలసవెళ్లింది. అక్కడే లా అండ్ పొలిటికల్ ఎకానమీ పూర్తి చేసి 1898లో డాక్టరేట్ పొందింది.

అంతర్జాతీయవాదాన్ని నొక్కి చెప్పింది


జ్యూరిచ్‌లో రోసా అంతర్జాతీయ సోషలిస్ట్ ఉద్యమంలో పాల్గొంది. అక్కడే వాలెంటినోవిచ్ ప్లెఖనోవ్ , పావెల్ ఆక్సెల్రోడ్ వంటి రష్యన్ సోషల్ డెమోక్రటిక్ ఉద్యమ నాయకులను కలిసింది. అయితే అతి తక్కువ కాలంలోనే ఆమె వారితో విభేదించింది. తర్వాత తన తోటి విద్యార్థి లియో జోగిచెస్‌తో కలిసి పని చేసింది. పోలిష్ సోషలిస్ట్ పార్టీని, పోలిష్ స్వాతంత్ర్యానికి మద్దతు ఇచ్చినందుకు ఆమె అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. సహచరులు ఆమెను సవాలు చేస్తూ పోలిష్ సోషల్ డెమోక్రటిక్ పార్టీని స్థాపించారు. ఇది తర్వాత పోలిష్ కమ్యూనిస్ట్ పార్టీకి కేంద్రంగా మారింది. అయితే ఆమె జాతీయవాద ఆకాంక్షలను తక్కువగా అంచనా వేసి సోషలిస్ట్ అంతర్జాతీయవాదాన్ని నొక్కి చెప్పింది. ఇది లెనిన్ సిద్ధాంతంతో ఆమె విభేదించే ప్రధాన అంశాలలో ఒకటి.

తిరస్కరణకు గురయ్యింది

1898లో ఆమె జర్మన్ పౌరసత్వం పొందేందుకు గుస్తావ్ లుబెక్‌ను వివాహం చేసుకుంది. తర్వాత రెండవ ఇంటర్నేషనల్‌లోని అతిపెద్ద, అత్యంత శక్తివంతమైన పార్టీతో కలిసి పనిచేయడానికి బెర్లిన్‌లో స్థిరపడింది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు, పార్లమెంటరీ రాజకీయాలను ఉపయోగించి క్రమబద్ధమైన విధానం ద్వారా సోషలిజాన్ని వేగంగా సాధించవచ్చని ఆమె వాదించింది. అయితే దీని కోసం ఆమె రాసిని సోజియల్ రిఫార్మ్ తిరస్కరణకు గురయ్యింది. దీనిలో ఆమె మార్క్సిస్ట్ సనాతన ధర్మాన్ని, విప్లవం ఆవశ్యకతను సమర్థించింది. పార్లమెంటు ఒక బూర్జువా బూటకం తప్ప మరేమీ కాదని వాదించింది. రెండవ అంతర్జాతీయ సిద్ధాంతకర్త అయిన కార్ల్ కౌట్స్కీ ఆమెతో ఏకీభవించారు.

అనుభవాల నుండి పాఠాలు

1905 నాటి రష్యన్ విప్లవం రోసా జీవితాన్ని మరో మలుపు తిప్పిందని చెప్పవచ్చు. ప్రపంచంలో విప్లవం పుట్టే దేశం కేవలం జర్మనీ మాత్రమే అని ఆమె అప్పటి వరకు నమ్మింది. అయితే రష్యా కూడా విప్లవానికి మంచి అవకాశం ఉన్న దేశం అని ఆమె అప్పుడే అర్థం చేసుకుంది. వార్సా వెళ్లి పోరాటంలో పాల్గొని జైలు పాలైంది. ఈ అనుభవాల నుండి ఆమె ఎన్నో నేర్చుకుంది. వాటి ద్వారా ఆమె మాసెన్‌స్ట్రీక్, పార్టీ అండ్ గెవెర్క్‌చాఫ్టెన్(1906 సామూహిక సమ్మె, రాజకీయ పార్టీ, కార్మిక సంఘాలు) రచించింది. సోషలిజం విజయాన్ని సాధించాలంటే అతి ముఖ్యమైన సాధనం సమ్మె అని ఆమె పూర్తిగా నమ్మింది. సమ్మె మాత్రమే కార్మికుల డిమాండ్లను పరిష్కరించగలదు అని ఆమె అనేది. ఆమె దృష్టిలో అదే విప్లవాన్ని ముందుకు నడిపిస్తుంది. పోరాటం నుండి సంస్థలు సహజంగా ఉద్భవిస్తాయని నమ్ముతూ, పార్టీ నిర్మాణం, అవసరాన్ని ఆమె నొక్కిచెప్పేది. దీనికిగాను ఆమె అనేక విమర్శలు ఎదుర్కొవలసి వచ్చింది.



శ్రామికవర్గ ప్రభుత్వానికై...

వార్సా జైలు నుండి విడుదలైన తర్వాత రోసా బెర్లిన్‌లోని సోషల్ డెమోక్రటిక్ పార్టీ పాఠశాలలో రాజకీయ తరగతులు బోధించింది. అక్కడే ది అక్యుములేషన్ డెస్ క్యాపిటల్స్ (1913 మూలధన సంచితం) రచించింది. ఈ విశ్లేషణలో ఆమె ప్రపంచంలోని అభివృద్ధి చెందని ప్రాంతాలకు పెట్టుబడిదారీ విధానాన్ని విస్తరింపజేసింది. ఈ సమయంలోనే ఆమె సామూహిక కార్యక్రమాల కోసం ఉద్యమించడం ప్రారంభించింది. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు సోషల్ డెమోక్రటిక్ పార్టీ జర్మన్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది. అయితే రోసా దీన్ని వ్యతిరేకించింది. అప్పుడే స్పార్టకస్ బండ్‌ను ఏర్పాటు చేసింది. ఇది విప్లవం ద్వారా యుద్ధాన్ని ముగించి శ్రామికవర్గ ప్రభుత్వాన్ని స్థాపించడం కోసం అంకితమై పని చేసింది. ఈ సంస్థ సైద్ధాంతాన్ని (1916 ది క్రైసిస్ ఇన్ ది జర్మన్ సోషల్ డెమోక్రసీ) రోసానే స్వయంగా జూనియస్ అనే మారుపేరుతో జైల్లో ఉన్నప్పుడు రాసింది. అదే సమయంలో యుద్ధం విషయంలో ఆమె లెనిన్‌తో ఏకీభవించింది.

రాజకీయ అధికారం కోసం

నవంబర్, 1918లో జైలు నుండి విడుదలైన రోసా, లైబ్‌నెఖ్ట్ అనేక ఆందోళనా కార్యక్రమాల్లో భాగమయ్యారు. ఆ సమయంలో వారిద్దరు ప్రజలపై గణనీయమైన ప్రభావాన్ని చూపారు. బెర్లిన్‌లో జరిగిన అనేక సాయుధ పోరాటాలకు నాయకత్వం వహించారు. ఫలితంగా రోసా గురించి బూర్జువా ప్రెస్‌లో 'బ్లడీ రోసా' అంటూ దూషించారు. బోల్షెవిక్‌ల మాదిరిగానే రోసా, లీబ్‌నెఖ్ట్‌లు కార్మికుల, సైనికుల సోవియట్‌లకు రాజకీయ అధికారాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ 1918 చివరలో వారు జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు చేశారు. అయితే రోసా ఈ కొత్త సంస్థలో బోల్షెవిక్ ప్రభావాన్ని పరిమితం చేయడానికి ప్రయత్నించింది. నిజానికి ఆమె ది రస్సిష్ రివల్యూషన్(1922 రష్యన్ విప్లవం) లెనిన్ పార్టీని, దాని వ్యవసాయ, జాతీయ స్వీయ నిర్ణయాలను విమర్శించింది. రోసా ఎప్పుడూ లెనిన్ ప్రజాస్వామ్య కేంద్రీకరణకు వ్యతిరేకంగా మాట్లాడేది. అయితే ఆ వ్యతిరేకత ఆమె కొత్త పార్టీపై ప్రభావం చూపలేదు.

ఏది ఏమైనా రోసా ఆనాటి జార్ చక్రవర్తి నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించింది. అలాగే మహిళల ఆనాటి దుస్థితికి వ్యతిరేకంగా వారిని ఏకం చేసేందుకు, రాజకీయ చైతన్యం నింపేందుకు, ఉద్యమాల్లో భాగస్వామ్యం చేసేందుకు ఎంతో కృషి చేసింది. క్లారా జెట్కిన్‌తో పాటు మహిళలకు ఓ ప్రత్యేకమైన రోజు అవసరమంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. 1919 జనవరి 15న ఆమె బెర్లిన్‌లో మరణించింది.





తెలంగాణ అభివృద్ధికి ఎంతో చేశాం..

(మొదటిపేజీ తరువాయి)

తెరిచిన పుస్తకమనీ, దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు తన కుటుంబ సభ్యులేనని భావించి జీవిస్తున్నానని చెప్పారు. మేరా భారత్..మేరా పరివార్ అని నినదించారు. మోడీ అంటేనే అభివృద్ధి గ్యారెంటీ అన్నారు. ఆదివాసీల గౌరవాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తున్నదనీ, ఆదివాసీ మహిళను రాష్ట్రపతిగా చేశామని చెప్పారు. రానున్న 25 ఏండ్లలో కష్టపడి అగ్రదేశాల సరసన భారత్‌ను నిలుపుతానని హామీనిచ్చారు. వికసిత్ భారత్..వికసిత్ తెలంగాణ..దేశ అభివృద్ధిలో ప్రజల సహకారం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..ఆదిలాబాద్ ఆదివాసీల గడ్డ అన్నారు. ప్రపంచానికే మోడీ నాయకుడని కొనియాడారు. పదేండ్ల కాలంలో నీతివంత, సమర్థవంతమైన పాలన అందించారని ప్రశంసించారు. బడుగు, బలహీన వర్గాల కోసం మోడీని మూడోసారి ప్రధానిని చేయాలని కోరారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు భవిష్యత్తు లేదని నొక్కి చెప్పారు. పదేండ్ల కుటుంబ పాలన నిర్వాహకం వల్లనే ఆ పార్టీకి ఈ స్థితి దాపురించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. రుణమాఫీ, మహిళలకు రూ.2500 హామీలేమయ్యాయని ప్రశ్నించారు. బీజేపీ నేత ఆర్.రమేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ కె.లక్ష్మణ్, బీజేపీ ఎల్పీ నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ సోయంబాపూరావు, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్‌బాబు, రామారావు పటేల్, నేతలు రమేశ్‌రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని సభలో బండి సీఎం అంటూ నినాదాలు

బహిరంగ సభ వేదికపై ఎంపీ బండి సంజయ్ చేరుకోగానే సీఎం..సీఎం...అంటూ యువత నినదించారు. రెండు,మూడు నిమిషాల పాటు అట్లాగే నినాదాలు చేస్తుండటంతో దయచేసి నినాదాలు ఆపాలని చేతులు జోడించి వేడుకున్నారు. అయినా వినకపోవడంతో..గదవ పట్టుకుని బతిమిలాడుతున్నట్టు సైగలు చేయడంలో ఆ నినాదాలను ఆపారు. ప్రధాని హోదాలో ఇందిరాగాంధీ తర్వాత 41 ఏండ్ల అనంతరం మోడీ వచ్చారని సభలో చర్చించుకోవడం జరిగింది.

కాళేశ్వరంపై జ్యుడీషియల్ కమిషన్

- రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన : హైకోర్టుకు నివేదించిన ఏజీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై సుప్రీం కోర్టు లేదా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తితో దర్యాప్తు చేయించాలనే ఆలోచనలో ఉన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. రిటైర్డు న్యాయమూర్తి ఆధ్వర్యంలో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి చెప్పారు. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్ 3(1) సెక్షన్ ప్రకారం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలన చేస్తోందన్నారు. ఇప్పటికే విజిలెన్స్ విచారణకు ఆదేశించిందనీ, ప్రాథమిక నివేదిక ఆధారంగా పలువురు అధికారులను పదవుల నుంచి తొలగించినట్టు వివరించారు. తుది నివేదిక వచ్చాక చర్యలుంటాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ రిజర్వాయర్ పిల్లర్లు కుంగిపోవడంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలంటూ కాంగ్రెస్ నేత నిరంజన్ దాఖలు చేసిన పిల్‌కు హైకోర్టు నెంబర్ కేటాయించలేదు. హైకోర్టు పరిపాలనా విభాగం లేవనెత్తిన అభ్యంతరాలపై చీఫ్ జస్టిస్ అలోక్ అరథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ సోమవారం విచారణ జరిపింది. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ల కుంగుబాటు వ్యవహారంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని ఏజీ చెప్పారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్టు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ రిజర్వాయర్ కుంగుబాటుపై ప్రభుత్వం విజిలెన్స్ దర్యాప్తు జరుగుతోందన్నారు. ప్రాథమిక నివేదిక తర్వాత బాధ్యులని భావించిన ఇంజినీర్లను పదవుల నుంచి తొలగించినట్టు చెప్పారు. విజిలెన్స్ తుది నివేదిక అందిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రజాప్రతినిధులూ విచారణను ఎదుర్కోవాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనం సోమవారం చారిత్రక తీర్పును వెలువరించింది.

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు...ఎవరైనా లంచాలు తీసుకుంటే వారు విచారణను ఎదుర్కోక తప్పదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. చట్టసభలలో ఓటు వేయడానికి లేదా ప్రశ్నలు అడగడానికి ముడుపులు తీసుకుంటే వారు విధిగా విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని, చట్టసభల సభ్యులు అయినంత మాత్రాన వారికి రాజ్యాంగ పరంగా ఎలాంటి రక్షణలు, మినహాయింపులు ఉండవని వివరించింది. 1998లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉన్నదని స్పష్టం చేసింది. ప్రజా జీవితంలో విశ్వసనీయత అనే దానిని ముడుపులు దెబ్బతీస్తాయని, ఇలాంటి వాటిని ఉపేక్షించకూడదని తెలిపింది.

తీర్పులో ఏముందంటే...

చట్టసభలలో చర్చలు, సంప్రదింపులు ఎలాంటి వాతావరణంలో జరగాలో రాజ్యాంగంలోని 105, 194 అధికరణలు స్పష్టం చేస్తున్నాయి. అయితే ముడుపులు స్వీకరించి సభలో మాట్లాడడం లేదా ఓటు వేయడం వంటి చర్యలకు పాల్పడితే ఆ అధికరణల ఉద్దేశానికే విఘాతం కలుగుతుంది. ఓటు వేసేందుకు లంచం తీసుకుంటే 105 (2), 194 అధికరణల కింద ఎలాంటి రక్షణ లభించదు. సభలో మాట్లాడేందుకు లంచం తీసుకున్నా ఇదే సూత్రం వర్తిస్తుంది. సభ్యులు అవినీతికి పాల్పడితే, లంచాలు తీసుకుంటే ప్రజా జీవితంలో మంచితనం లేకుండా పోతుంది. ముడుపులు తీసుకున్న సభ్యులకు రాజ్యాంగ రక్షణ కల్పిస్తూ పీవీ నరసింహారావు కేసులో ఇదే కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రజా ప్రయోజనాల రీత్యా ఆహ్వానించదగినది కాదు. దానివల్ల ప్రజా జీవనంలో మంచితనానికి తావు లేకుండా పోతుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కూడా విఘాతం కలుగుతుంది. ఆ నిర్ణయాన్ని తిరగదోడకపోతే అది నేరమే అవుతుంది. అది కోర్టు చేసిన పెద్ద తప్పిదం అవుతుంది. లంచాన్ని అంగీకరించడం అంటే నేరం చేసినట్టే. ఓటు వేశారా లేదా, ఎవరికి వేశారు అన్నది ప్రధానం కాదు.

ఏమిటీ కేసు?

తీవ్ర సంచలనం కలిగించిన జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) సభ్యురాలి లంచం కేసు తాజా తీర్పుకు కారణమైంది. 2012లో జార్ఖండ్ నుండి రెండు స్థానాలకు జరిగిన రాజ్యసభ ఎన్నికలలో జేఎంఎంకు చెందిన ఎమ్మెల్యే సీతా సొరేన్ ముడుపులు తీసుకొని, స్వతంత్ర అభ్యర్థికి ఓటు వేశారని ఆరోపణలు వచ్చాయి. అయితే తాను పార్టీ అభ్యర్థికే ఓటేశానని సీతా సొరేన్ చెప్పారు. ఆ తర్వాత అక్కడ తాజాగా ఎన్నికలు జరగగా ఆమె పార్టీ అభ్యర్థికే ఓటేశారు. సీతా సొరేన్ ఓటు వ్యవహారంపై సీబీఐ కేసు నమోదు చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ ఆమె తొలుత జార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన ఛార్జిషీటును, చేపట్టిన క్రిమినల్ చర్యలను కొట్టివేయాలని అభ్యర్థించారు. చట్టసభ సభ్యురాలిగా రాజ్యాంగంలోని 194 (2) కింద తనకు రక్షణ ఉందని వాదించారు. అయితే హైకోర్టులో చుక్కెదురు అవడంతో ఆమె సుప్రీంకోర్టు తలుపు తట్టారు. దీనిపై 2019లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఇద్దరు సభ్యుల బెంచ్ విచారణ జరిపింది.

చట్టసభలలో ఎంపీలు, ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడితే వారికి రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుందా లేక వారిపై చర్య తీసుకోవచ్చా అనే విషయాన్ని పరిశీలించిన ద్విసభ్య బెంచ్ ఈ కేసుకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా విచారణను త్రిసభ్య బెంచ్‌కు నివేదించింది. దీనిపై 2019 మార్చి 7వ తేదీన బెంచ్ విచారణ చేపట్టింది. చట్టసభలలో సభ్యులు చేసే ప్రసంగాలు, వేసే ఓట్లకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుందంటూ పీవీ నరసింహారావు, సీబీఐ మధ్య నడిచిన కేసులో 1998లో ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును తిరిగి పరిశీలించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడింది. సీతా సొరేన్ కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు, పీవీ నరసింహారావు కేసులో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఒకే రకమైన స్వభావాన్ని కలిగి ఉన్నందున దానిని ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనానికి పంపింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులు ఏఎస్ బోపన్న, ఎంఎం సుంద్రేష్, పీఎస్ నరసింహ, జేబీ పార్థివాలా, సంజయ్ కుమార్, మనోజ్ మిశ్రా సభ్యులుగా ఉన్నారు.

వామ్మో.. వసతి గృహాలు



(మొదటిపేజీ తరువాయి)

గురిచేస్తున్నాయి. ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నా..అక్కడ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాకపోవటంలో అంతర్యమేంటని పలు విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కనీస సౌకర్యాలు లేని ప్రయివేట్ బిల్డింగ్‌లకు లక్షలాది రూపాయల అద్దె చెల్లిస్తూ విద్యార్థులతో 'వామ్మో వసతి గహం' అనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం..సొంత భవనాల కల సాకారం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

భూములున్నాయి..చిత్తశుద్ధి లేదు..

రాష్ట్రంలోంలో ప్రభుత్వ భూములు మెండుగానే ఉన్నాయి. వసతి గృహాలకు అవసరమైన స్థలాలను గుర్తించి వాటిల్లో బిల్డింగ్‌ల నిర్మాణాలు చేపట్టాలన్న చిత్తశుద్ధి లేకపోవటంతో ఆ పని కార్యరూపం ధరించటం లేదు. ఇదిలా ఉంటే ప్రభుత్వ యంత్రాంగం ఏ పార్టీ అధికారంలో ఉంటే దానికి అనుగుణంగా మారి, ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను కబ్జాకోరులకు కట్టబెడుతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్థాపించిన గురుకులాలకు ఒక్క సొంత భవనం కూడా లేదు. ఉద్దేశపూర్వకంగానే వందల కోట్ల రూపాయల నిధులు అద్దెల పేరుతో దుర్వినియోగం అవుతున్నాయని విమర్శ ఉంది.

పోస్టు మెట్రిక్ విద్యార్థులకైనా..

పదో తరగతి లోపు విద్యార్థులు ఉండేందుకు ప్రీ మెట్రిక్ పేరుతో వసతి గహాలు ఉంటాయి. అదే ఆపైన చదివే విద్యార్థులు వసతిగృహాలు పోస్టు మెట్రిక్ పేరుతో నిర్వహిస్తారు. అయితే పదో తరగతి తర్వాత చదువుకునే విద్యార్థుల సంఖ్య వివిధ ప్రాంతాలకు వెళ్లే అవకాశం అధికంగా ఉంటుంది. వారికి వసతిగృహాలు పక్కా భవనాలుంటే మంచి వాతావరణంలో విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంది. ఇంటర్ నుంచి చదివే విద్యార్థులు పెద్ద పిల్లలు కావడంతో ఎక్కడి నుంచైనా చదువుకోవడానికి వెళ్లే అవకాశం ఉంటుంది. కనుక ఇలాంటి విద్యార్థుల కోసం పక్కా భవనాలు నిర్మిస్తే అందులోనే మెరుగైన మౌలిక వసతులు, గ్రంథాలయం, ప్రత్యేక గదుల ఏర్పాటుతో ఆసక్తితో చదువుకునే పరిస్థితి ఉంటుంది. రేవంత్ సర్కార్ ఆ వైపు అడుగులు వేస్తుందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆశతో ఉన్నారు.

వాటిల్లోనూ సౌకర్యాలు కల్పించాలి..

మరో వైపు గురుకులాలతో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకే నష్టం జరుగుతున్నదనే చర్చ సాగుతున్నది. ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే గురుకులాల వైపు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ గురుకులాల్లోనే విద్యతో పాటు హాస్టల్ కూడా ఉండటంతో ప్రభుత్వ పాఠశాల, ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నదని పలువురు చెబుతున్నారు. దీంతో ప్రభుత్వ వసతి గృహాల కంటే గురుకులాలకు డిమాండ్ ఉంది. అయినప్పటికీ ఆ గురుకులాల నిర్వాహణ కూడా అత్యంత అధ్వాన్నంగానే ఉందనేది వాస్తవం.

ఒక్క గురుకులానికి పక్కా భవనాలు లేవు. మంజూరైన ప్రాంతంలో కాకుండా సుదూర గ్రామాల్లో పెట్టడంతో ఆ గురుకులాలు కూడా విద్యార్థులకు అందుబాటులో లేకుండా పోయాయి. పక్కా భవనాలు నిర్మిస్తే మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. ఇప్పుడు అద్దె భవనంలో ఉండడంతో అంతంత మాత్రమే మౌలిక వసతులు ఉన్నాయి. యేండ్లకేండ్లుగా నెలకు లక్షల్లో చెల్లిస్తున్న ఈ అద్దెల ఖర్చు కోట్ల రూపాయలు దాటిపోయింది. విద్యార్థులున్నా, లేకున్నా కోట్ల రూపాయాల అద్దెలు యజమానికి చెల్లించాల్సిందే. ఈ పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని సొంత భవనాల ఏర్పాటుకు తక్షణ కార్యాచరణ చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇంటి బోర్లకు మీటర్ల ప్రతిపాదన విరమించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు మీటర్లు బిగించే ప్రతిపాదన తెచ్చి ప్రజలను ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే బోర్లకు మీటర్లు బిగించే ప్రతిపాదనను విరమించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఐ(ఎం) నగర కార్యవర్గ నాయకులు కేఎన్ రాజన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహేందర్, అజయ్ బాబు, ఆర్.మల్లేష్, అశోక్, ఆర్.వెంకటేష్ సుదర్శన్, సత్యనారాయణ, శ్రీనివాస్, సత్యనారాయణ, రాజు, ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న కారు..

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రగాయాలయ్యాయి. మరొకరికి ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న కొత్తకోట పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని వనపర్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆస్పత్రికి తీసుకెళ్లారు. వారంతా సోమవారం హైదరాబాద్‌లో పెండ్లిచూపుల కార్యక్రమానికి వెళ్లాల్సి ఉంది.

ఈ ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి డీఎస్పీ, సీఐలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఇప్పటికే పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

ఈడీ విచారణకు సిద్ధం : కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

ఆయన విచారణకు హాజరయ్యేందుకు ఒప్పుకున్నారు. కేజ్రీవాల్‌కు నాలుగు నెలలుగా ఈడీ నోటీసులు అందజేస్తున్న విషయం విదితమే. ఈడీ నోటీసులు చట్ట విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనంటూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విచారణకు హాజరయ్యేందుకు నిరాకరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈడీ ఫిబ్రవరి 27న కేజ్రీవాల్‌కు ఎనిమిదో సారి సమన్లు పంపింది. మార్చి 4వ తేదీన విచారణకు హాజరుకావాలని కోరింది. దీనిపై స్పందించిన ఆయన మార్చి 12 తర్వాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరవుతానని తెలిపినట్లు తెలిసింది. అయితే, వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఈడీ పట్టుబడుతోంది. ఈ మేరకు తాజా సమన్లకు ఇచ్చిన సమాధానంలో సీఎం పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

18 ఏండ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ. వెయ్యి భృతి

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. దీనికోసం ప్రత్యేకంగా రూ.2,000 కోట్లు కేటాయించనున్నట్టు వెల్లడించారు. అంతకుముందు మొత్తం రూ.76,000 కోట్ల వార్షిక పద్దును అసెంబ్లీ ముందుంచారు. అయితే ఇది అరవింద్ కేజ్రీవాల్ నేతత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పదో బడ్జెట్ కావడం విశేషం. గతంలో విద్యపై వెచ్చించేందుకు ఆదాయం లేకపోవడంతో ఢిల్లీవాసులు తమ కొడుకులను ప్రయివేట్ స్కూల్స్‌కు, కూతుళ్లను ప్రభుత్వ పాఠశాలలకు పంపేవారని బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ మంత్రి అతిషి తెలిపారు. అయితే ప్రస్తుతం ఢిల్లీలోని ప్రభుత్వ స్కూల్స్‌లో చదివే బాలికలు ఐఐటీ, నీట్ పరీక్షలను క్లియర్ చేస్తున్నారని చెప్పారు. దీంతో గతంలో డబ్బున్న కుటుంబాల పిల్లలు సంపన్నులుగా, పేదల పిల్లలు పేదవారిగా కొనసాగుతారనే నానుడి మారిందని అన్నారు.

2015 నుంచి కేజ్రీవాల్ ప్రభుత్వం 22,711 నూతన తరగతి గదులను నిర్మించిందని తెలిపారు. విద్యకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, ఈ ఏడాది రూ. 16,396 కోట్లు కేటాయించిందని అన్నారు.

హస్తం గూటికి మల్లారెడ్డి..?

- కర్నాటక ముఖ్యనేతతో రాయబారం
- ఇప్పటికే అధిష్టానంతో చర్చలు
- అన్నీ కుదిరితే 9న ముఖ్యమంత్రి సమక్షంలో చేరిక



పార్టీ మారేది లేదు

నేను బీఆర్ఎస్‌ను వీడి ఏ పార్టీలోకి వెల్లనని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పార్టీ మార్పుపై వస్తున్న వార్తలపై 'నవతెలంగాణ' మల్లారెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా తాను ఏ పార్టీలోకి వెళ్లనని, తనకు పార్టీ మారే ఉద్దేశం లేదని చెప్పారు.

నవతెలంగాణ-బోడుప్పల్

బీఆర్ఎస్ పార్టీ కీలక నేత మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హస్తం గూటికి చేరడం దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. అన్నీ కుదిరితే ఈనెల 9న మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కండ్లకోయలో ముఖ్యమంత్రి పర్యటనలో మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం ఖాయమనే సంకేతాలు వినిపిస్తున్నాయి.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మల్లారెడ్డి రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో పడింది. ఆయనకు మెడికల్ కాలేజీలు, ఇంజినీరింగ్ కాలేజీలతోపాటు ఇతర వ్యాపారాలు, ఆస్తులు ఉన్నాయి. వీటికి సంబంధించి కొన్ని ఆరోపణలు ఉన్నాయి. కేసులు కూడా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని కాపాడుకోవడం మల్లారెడ్డికి సవాల్‌గా మారినట్టు తెలుస్తోంది. రాజకీయంగా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికార పార్టీలోకి వెళ్లేందుకు ఆయన ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు సమాచారం. అయితే మొదటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉన్న రాజకీయ వైరం, గతంలో రేవంత్ రెడ్డిపై ఘాటైన పదజాలంతో వ్యాఖ్యలు చేయడంతో మల్లారెడ్డిని కాంగ్రెస్‌లోకి రానిచ్చేది లేదని తేటతెల్లం కావడంతో కర్నాటక రాష్ట్రానికి చెందిన, జాతీయ అధిష్టానానికి అత్యంత సన్నిహితంగా ఉండే కీలక నేతతో రాయబారం నడిపినట్టు మల్లారెడ్డే స్వయంగా నియోజకవర్గంలోని తన సన్నిహితుల వద్ద చెప్పినట్టు సమాచారం.

ఆస్తులు కాపాడుకోవాలంటే మారక తప్పదు..!

గతంలో ఎంపీగా, మంత్రిగా మల్లారెడ్డి మేడ్చల్ జిల్లాను తన గుప్పిట్లో పెట్టుకొని భూములను కారు చౌకగా తన పేరిట, అనుచరుల పేరిట కొనుగోలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే.. మూడుచింతలపల్లి పరిధిలో గిరిజనుల భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారనే ఫిర్యాదుతో మల్లారెడ్డి, ఆయన అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అదే విధంగా గుండ్లపోచంపల్లి పరిధిలో తన కాలేజీ కోసం హెచ్ఎండీఏకు చెందిన 12 గుంటల భూమిని కబ్జా చేసి రోడ్డు వేయించుకున్నారని ఫిర్యాదు రావడంతో రెండ్రోజుల కిందట జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు మున్సిపల్ అధికారులు దాన్ని తవ్వేశారు. ఇలానే ఉంటే కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడటం ఖాయమని భావించిన మల్లారెడ్డి.. ఆస్తులు కాపాడుకోవాలంటే పార్టీ మారక తప్పదని సన్నిహితుల వద్ద వెల్లడించినట్టు సమాచారం. మొదట కాంగ్రెస్ పార్టీకంటే బీజేపీ మేలని భావించి.. ఆ పార్టీలో చేరేందుకు అనేక ప్రయత్నాలు చేసినట్టు వార్తలు వచ్చాయి. మల్కాజిగిరి ఎంపీ సీటు ఆశించారనీ తెలిసింది. అయితే ఇక్కడ బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్‌కు ఎంపీ సీటు కేటాయించడంతో ఆ ప్రయత్నాలు మల్లారెడ్డి విరమించుకున్నట్టు సమాచారం.

మల్లారెడ్డి రాకను స్వాగతించేనా ?

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వార్తలు వస్తుండటంతో ఆ పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గతంలో మంత్రి పదవిని అడ్డుపెట్టుకుని మల్లారెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారని, కాంగ్రెస్ కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టించి ఇబ్బందులు పెట్టారని.. అలాంటిది ఇప్పుడు తన స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీలోకి వస్తే తాము సహించేది లేదని కార్యకర్తలు కుండబద్దలు కొడుతున్నారు. అంతేకాకుండా మల్లారెడ్డి వైఖరి నచ్చకనే గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ మారిన మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మొన్నటి ఎన్నికలలో మల్లారెడ్డికి ముచ్చెమటలు పట్టించిన కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్ మల్లారెడ్డి రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు సమాచారం. ఇవన్నీ ఇలా ఉంటే, మల్లారెడ్డిలాంటి ధనవంతుడు పార్టీలోకి వస్తే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ సీటు సులభంగా గెలవచ్చనే అభిప్రాయం కాంగ్రెస్ అధిష్టానం మదిలో ఉన్నట్టు తెలుస్తోంది. ఏదేమైనా మల్లారెడ్డి కారుకు హ్యాండివ్వడం ఖాయమనే గుసగుసలు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా వినిపిస్తున్నాయి.

దోస్త్‌ను రద్దు చేయాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు టీపీడీపీఎంఏ వినతి




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాల సంఘం (టీపీడీపీఎంఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సోమవారం హైదరాబాద్‌లో ఆ సంఘం అధ్యక్షులు బి సూర్యనారాయణరెడ్డి, నాయకులు రమణారెడ్డి, టి శ్రీధర్‌రావు, ఎ పరమేశ్వర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. డిగ్రీ కాలేజీల్లో బీబీఏ, బీసీఏ కోర్సుల అనుమతి నిర్వహన బాధ్యతను విశ్వవిద్యాలయాల పరిధి నుంచి తప్పించి ఏఐసీటీఈ పరిధిలోకి తీసుకెళ్లే ప్రయత్నం వెంటనే అడ్డుకోవాలని కోరారు. డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్ల కోసం ఏర్పాటు చేసిన దోస్త్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి ఇంటర్ తరహాలోనే కాలేజీ యాజమాన్యాలు సొంతంగా అడ్మిషన్లు చేపట్టి విశ్వవిద్యాలయాల వెబ్‌సైట్‌లో పెట్టేలా నిబంధనలను రూపొందించాలని సూచించారు. అడ్మిషన్ల విషయంలో స్వయం ప్రతిపత్తి గల వర్సిటీల నియంత్రణ మాత్రమే ఉండాలని తెలిపారు. రెండేండ్లకు ఒకసారి ఫీజులను సవరించాలని పేర్కొన్నారు. సొంత భవనాలు కలిగిన కాలేజీలకు శాశ్వత అనుబంధ గుర్తింపు ఇవ్వాలని సూచించారు. పదేండ్లు పూర్తి చేసుకున్న కాలేజీలకు ఐదేండ్లకోసారి అనుబంధ గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఆస్తిపన్ను, విద్యుత్ చార్జీల్లో బడ్జెట్ విద్యాసంస్థలకు వేరే కేటగిరీ ఏర్పాటు చేసి రాయితీ కల్పించాలని తెలిపారు.

హిందీ పండితులకు న్యాయం చేయాలి : ఎస్ఎల్‌టీఏ

హిందీ పండితులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంస్థ (ఎస్ఎల్‌టీఏ) అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె గౌరీశంకర్‌రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూజీసీ గుర్తింపు ఉన్నా అధికారులు ఆ ధ్రువపత్రాలను తిరస్కరించడం సరైంది కాదని పేర్కొన్నారు.



రంజీ ఫైనల్లో ముంబయి

● తమిళనాడు ఇన్నింగ్స్ ఓటమి ● రంజీ సెమీస్

ముంబయి : రంజీ ట్రోఫీలో ముంబయి ఆధిపత్యం కొనసాగుతుంది. సెమీఫైనల్లో తమిళనాడుపై ఇన్నింగ్స్ విజయం నమోదు చేసిన ముంబయి.. రికార్డు స్థాయిలో 48వ సారి రంజీ ట్రోఫీ ఫైనల్లోకి ప్రవేశించింది. శార్దుల్ ఠాకూర్ ఆల్‌రౌండ్ షోతో తమిళనాడు చతికిల పడింది. ముంబయి బౌలర్ల దెబ్బకు తమిళనాడు రెండో ఇన్నింగ్స్‌లో 51.5 ఓవర్లలో 162 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో సైతం తమిళనాడు 146 పరుగులే చేసింది. శార్దుల్ ఠాకూర్ వీరోచిత శతకంతో ముంబయి తొలి ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్ లోటు అధిగమించకుండానే తమిళనాడు 20 వికెట్లు కోల్పోయింది. ఇన్నింగ్స్ 70 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన ముంబయి.. మార్చి 10 నుంచి జరుగనున్న టైటిల్ పోరుకు సై అనేసింది. శార్దుల్ ఠాకూర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.



యశ్ రాథోడ్ పోరాటం

విదర్భ, మధ్యప్రదేశ్ రంజీ సెమీస్

నాగ్‌పూర్ : యశ్ రాథోడ్ (97 నాటౌట్, 165 బంతుల్లో 12 ఫోర్లు), అక్షయ్ వాడ్కర్ (77, 139 బంతుల్లో 8 ఫోర్లు) అర్థ సెంచరీలతో విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు దిశగా సాగుతోంది. టాప్ ఆర్డర్ బ్యాటర్ల వైఫల్యంతో విదర్భ కష్టాల్లో కూరుకుంది. ధ్రువ్ శోరె (40), ఆమన్ (59) రాణించారు. కరుణ్ నాయర్ (38) స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. లోయర్ ఆర్డర్‌లో యశ్ రాథోడ్ అజేయ అర్థ సెంచరీకి అక్షయ్, ఆదిత్య (14 నాటౌట్) జతకలిశారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో 343/6 పరుగులు చేసింది. ప్రస్తుతం 261 పరుగుల ముందంజలో కొనసాగుతున్న విదర్భ నేడు ఉదయం సెషన్లో వీలైనన్ని పరుగులు జత చేయటంపై ఫోకస్ పెట్టనుంది. మధ్యప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 252 పరుగులు చేసింది.

సన్‌రైజర్స్ కెప్టెన్‌గా కమిన్స్

మార్‌క్రామ్‌ను పక్కనపెట్టిన యాజమాన్యం



హైదరాబాద్ : ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు సారథ్యం వహించనున్నాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు, ఎస్ఏ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రర్న్‌కేప్ రెండు సార్లు టైటిల్ విన్నింగ్ సారథి ఎడెన్ మార్‌క్రామ్‌ను ఫ్రాంచైజీ యాజమాన్యం నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించింది. అంతర్జాతీయ టీ20 లీగ్‌ల్లో పాట్ కమిన్స్ ఏ జట్టుకు కెప్టెన్సీ వహించలేదు. కానీ ఆస్ట్రేలియాకు నాయకుడిగా విజయవంతమైన కమిన్స్‌పై సన్‌రైజర్స్ యాజమాన్యం నమ్మకం ఉంచింది. తుది జట్టులో విదేశీ ఆటగాళ్ల ఎంపికను సైతం ఈ నిర్ణయం సులభతరం చేయనుందని యాజమాన్యం భావిస్తోంది. ట్రావిశ్ హెడ్, వానిందు హసరంగ, హెన్రిచ్ క్లాసెన్, ఫరూకీ, మార్కో జాన్సెన్, గ్లెన్ ఫిలిప్స్‌లు సన్‌రైజర్స్ శిబిరంలో విదేశీ ఆటగాళ్లుగా కొనసాగుతున్నారు. మార్‌క్రామ్ కెప్టెన్సీ కోల్పోవటంతో.. కొన్ని మ్యాచుల్లో తుది జట్టులోనూ కనిపించే అవకాశాలు లేవు. పాట్ కమిన్స్‌ను రూ.20.50 కోట్ల రికార్డు ధరకు సన్‌రైజర్స్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇక బౌలింగ్ కోచ్‌గా డెల్ స్టెయిన్ స్థానంలో జేమ్స్ ఫ్రాంక్లిన్ (న్యూజిలాండ్)ను నియమించగా, చీఫ్ కోచ్‌గా బ్రియాన్ లారా స్థానంలో డానియల్ వెటోరీ బాధ్యతలు తీసుకున్న సంగతి తెలిసిందే. మార్చి 23న కోల్‌కత నైట్‌రైడర్స్‌తో మ్యాచ్‌తో ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టైటిల్ వేట షురూ చేయనుంది.



ఫుట్‌బాల్ హోమ్ 'సోనీ'!

యుఈఎఫ్ఏతో మూడేండ్ల ఒప్పందం

ముంబయి : భారత ఉపఖండంలో సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ 'హోమ్ ఆఫ్ ఫుట్‌బాల్'గా నిలువనుంది. యూనియన్ ఆఫ్ యూరోపియన్ ఫుట్‌బాల్ అసోసియేషన్స్ (యుఈఎఫ్ఏ)తో సోనీ పిక్చర్స్ మీడియా హక్కుల ఒప్పందాన్ని మరో మూడేండ్లు పొడగించుకుంది. దీంతో చాంపియన్స్ లీగ్, యూరోపా లీగ్, కాన్ఫరెన్స్ లీగ్ మీడియా హక్కులు సోనీ పిక్చర్స్ సొంతం అయ్యాయి. రానున్న మూడేండ్ల పాటు ఈ ప్రతిష్టాత్మక ఫుట్‌బాల్ లీగ్‌ల ప్రత్యక్ష ప్రసారాలను టెలివిజన్, డిజిటల్ వేదికలపై సోనీ పిక్చర్స్ ప్రసారం చేయనుంది. ఈ మేరకు సోనీ పిక్చర్స్ చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ రాజేశ్ కౌల్ ఓ ప్రకటనలో తెలిపారు.

మళ్లీ ఓడిన హైదరాబాద్ బ్లాక్‌హాక్స్

ప్రైమ్ వాలీబాల్ లీగ్ 2024



చెన్నై : ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ మరో పరాజయం చవిచూసింది. సోమవారం చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో బెంగళూర్ టార్పెడోస్ చేతిలో 6-15, 11-15, 12-15తో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ వరుస సెట్లలో ఓటమి పాలైంది. గ్రూప్ దశలో ఏడు మ్యాచుల్లో ఆరింట ఓడిన బ్లాక్‌హాక్స్ 'సూపర్ 5' రేసు నుంచి నిష్క్రమించింది!. బ్లాక్‌హాక్స్ ఆటగాళ్లలో సాహిల్, జోసెఫ్, హేమంత్ రాణించగా.. బెంగళూర్ ఆటగాడు సేతు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.



ప్రభుదేవా

కన్నప్ప పాటల కోసం..

విష్ణు మంచు నటిస్తూ నిర్మిస్తున్న ప్రాజెక్ట్ 'కన్నప్ప'. ఈ సినిమాకి సంబంధించి రెండో షెడ్యూల్‌ను ఇటీవలే ప్రారంభించారు. ఈ సినిమా కోసం ఇప్పటికే ఇండియాలోని స్టార్ క్యాస్ట్, అలాగే టాప్ టెక్నీషియన్స్ కూడా పని చేస్తున్నారు.

తాజాగా ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రభు దేవా సైతం రంగంలోకి దిగారు. ఈ సినిమాలోని పాటలకు ఆయన కొరియోగ్రఫీ చేయబోతున్నారు. పాటల కోసం న్యూజిలాండ్ వెళ్లిన ప్రభు దేవాకు 'కన్నప్ప' చిత్ర బృందం గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది.

'విష్ణు మంచు తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 'కన్నప్ప' సెట్స్‌లో భారతదేశపు ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ ప్రభుదేవా జాయిన్ అయ్యారు. అనేక పాటలకు కొరియోగ్రఫీ కంపోజ్ చేసే పనిలో ఉన్న ప్రభుదేవా రాకతో కన్నప్ప సినిమా మరో లెవెల్‌కు వెళ్లింది. ప్రభు దేవా కొరియోగ్రఫీ ఎలక్ట్రిఫైయింగ్ సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుంది. రెండో షెడ్యూల్ న్యూజిలాండ్‌లో ప్రారంభమైంది' అని కన్నప్ప చిత్ర యూనిట్ పేర్కొంది. న్యూజిలాండ్, థాయ్‌లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన ఆర్టిస్టులు, టెక్నీషియన్లతో చిత్రీకరణ చేస్తున్నారు. న్యూజిలాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో సినిమాను చిత్రీకరణ చేస్తున్నారు. విష్ణు మంచు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్ వంటి హేమాహేమీలెంతో మంది నటిస్తున్నారు. 'మహా భారతం' సీరియల్‌ను తీసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి హాలీవుడ్ సినిమాటోగ్రఫర్ షెల్డన్ చౌ పని చేస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా రాబోతోన్న ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ల మీద మోహన్ బాబు నిర్మిస్తున్నారు.

తరాలు గుర్తుంచుకునే సినిమా



ప్రగ్యా నగ్రా, సాయి రోనక్


సుభిషి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా 'లగ్నం'. 'భీమదేవరపల్లి బ్రాంచి' సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రమేష్ చెప్పాల ఈ సినిమాకు రచన-దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.

'మన తెలుగు సంప్రదాయంలోని తెలంగాణ పెళ్లిని కన్నుల విందుగా చూపించబోతున్నాను. ప్రతి ఒక్కరూ ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు' అని దర్శకుడు రమేష్ చెప్పాల అన్నారు.

'కొత్త అనుభుతిని కళ్ళముందు ఉంచేలా ఈ చిత్రం ఉంటుంది. కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రం అవుతుందనే నమ్మకం ఉంది' అని నిర్మాత వేణుగోపాల్ రెడ్డి చెప్పారు. 'ఇది వరకు తెలుగు సాంప్రదాయంలో జరిగే పెళ్లి కాన్సెప్ట్‌తో చాలా చిత్రాలు వచ్చాయి. అందుకు భిన్నంగా ఈ సినిమా ఉండనుంది. తెలంగాణదనం ఉట్టిపడే విధంగా దర్శకులు రమేష్ చెప్పాల ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు' అని రాజేంద్రప్రసాద్ తెలిపారు. రోహిణి మాట్లాడుతూ,'రచయిత-దర్శకుడు రమేష్ చెప్పాల అన్ని హంగులతో లగ్నం యూనివర్స్‌ను క్రియేట్ చేయబోతున్నారు' అని చెప్పారు.

సాయి రోనాక్, ప్రగ్యా నగ్రా హీరో, హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో ఎల్.బి శ్రీరామ్, సప్తగిరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం:చరణ్ అర్జున్, ఎడిటర్: బొంతల నాగేశ్వర రెడ్డి, కెమెరామెన్: బాల్ రెడ్డి, ఆర్ట్:కృష్ణ, సాహిత్యం: కాసర్ల శ్యామ్.

అద్భుతమైన అనుభూతినిచ్చే గామి



చాందినీ చౌదరి

విశ్వక్ సేన్ నటించిన తాజా సినిమా 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రం ఈనెల 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ చాందినీ చౌదరి మీడియాతో ముచ్చటించారు.

"గామి' అంటే సీకర్.. తాను అనుకున్న గమ్యాన్ని గమించేవాడు గామి. వారణాసి, కుంభమేళ, కాశ్మీర్, హిమాళయాలు.. ఇలా రియల్ లోకేషన్స్‌లో ఈ సినిమాని అద్భుతంగా చిత్రీకరించాం. మా టీంలో నేను ఒక్కదాన్నే అమ్మాయిని. చిత్రీకరణలో చాలా సవాల్‌తో కూడిన పరిస్థితులు ఉండేవి. ఇందులో చూపించిన స్టంట్స్ రియల్‌గా చేశాం. ఈ సినిమా ప్రయాణం అంతా ఒక సాహస యాత్రలా జరిగింది.

కొన్ని కథలు విన్నప్పుడు నన్ను నేను నియంత్రించుకోలేను. 'గామి' కథ విన్నప్పుడు కూడా ఖచ్చితంగా అందులో భాగం కావాలనిపించింది. నా మనసుకి చాలా తృప్తిని ఇచ్చిన సినిమా ఇది. ఈ సినిమాకి చాలా సమయం పడుతుందని తెలుసు. ఎందుకంటే చెప్పే కథ పెద్ద కాన్వాస్‌లో ఉంది. చాలా డిఫరెంట్ వాతావరణ పరిస్థితుల్లో తీసిన సినిమా ఇది. అందుకే విజువల్స్ ఇంత అద్భుతంగా వచ్చాయి. ఐమాక్స్ స్క్రీన్‌లో ట్రైలర్ చూసినప్పుడు పడిన కష్టానికి ప్రతిఫలం లభించిందని ఆనందంతో కన్నీళ్లు వచ్చేశాయి. ఇందులో నాది, విశ్వక్ పాత్రల కథలు ఒకదానితో ఒకటి మెర్జ్ అయ్యి ఉంటాయి. ఎలా మర్జ్ అవుతాయనే తెరపై చూడాలి. గామి క్లైమాక్స్ ఫెంటాస్టిక్‌గా ఉంటుంది. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది.

ఇలాంటి సినిమా తెలుగులో ఇప్పటివరకూ రాలేదు. ఈ సినిమా వర్క్ అవుట్ అయితే ఇలాంటి మరిన్ని అద్భుతమైన కథలు వస్తాయి. ఈ ఏడాది నేను నటించిన నాలుగు సినిమాలు విడుదల కానున్నాయి. ఓ నటిగా నేను అన్ని రకాల పాత్రలు చేయాలనుకుంటున్నాను.

నవచిత్రం

మిడిల్ క్లాస్ రాముడు



మృణాల్ ఠాకూర్, విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ నటిస్తున్న పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఫ్యామిలీ స్టార్'. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు.

ఈ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. మరో నెల రోజుల టైమ్ మాత్రమే ఉండటంతో ప్రమోషన్ యాక్టివిటీస్ స్పీడప్ చేసింది మూవీ టీమ్. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్, పోస్టర్స్, నందనందనా లిరికల్ సాంగ్‌ను ఆడియెన్స్ బాగా రిసీవ్ చేసుకున్నారు. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను మేకర్స్ సోమవారం సాయంత్రం రిలీజ్ చేశారు. విడుదలైన కొద్ది క్షణాల్లోనే టీజర్‌కి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇక టీజర్‌ని గమనిస్తే ఇదొక పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని వేరే చెప్పక్కర్లేదు. ముఖ్యంగా మిడిల్ క్లాస్ రాముడిగా విజయ్‌దేవరకొండ పాత్ర అందరికీ బాగా కనెక్ట్ అవుతుంది. మిగిలిన పాత్రలు, సన్నివేశాల సమాహారం మొత్తంగా సినిమాపై అంచనాలను మరింతగా పెంచాయి అని చిత్ర బృందం తెలిపింది.

చాలా సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి



గోపీచంద్ నటిస్తున్న నయా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా'. ఎ హర్ష దర్శకుడు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్‌గా నటించారు. ఈనెల 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత కె.కె.రాధామోహన్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

కొత్త జోనర్‌లో ఉండే కథ

మా సహ నిర్మాత శ్రీధర్ ద్వారా దర్శకుడు హర్ష ఈ కథని గోపీచంద్‌కి నెరేట్ చేశారు. ఆయనకి ఈ కథ చాలా నచ్చింది. ఈ కథలో చాలా కొత్త ఎలిమెంట్స్ ఉన్నాయి. గోపీచంద్ ఇంతకుముందు పోలీస్ పాత్రలు చేశారు కానీ ఈ పాత్ర చాలా డిఫరెంట్. చాలా కొత్త జోనర్‌లో ఉండే కథ ఇది. ప్రస్తుతం ప్రేక్షకులు ఇలాంటి కథలని గొప్పగా ఆదరిస్తున్నారు. తప్పకుండా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందనే నమ్మకంతో ప్రాజెక్ట్‌ని మొదలుపెట్టాం.

బ్రహ్మారాక్షసుడిగా కనిపిస్తారు

ట్రైలర్‌లో చూపించినట్లుగా ఇందులో గోపీచంద్‌ది బ్రహ్మారాక్షకుడి క్యారెక్టరైజేషన్‌గానే ఉంటుంది. అయితే కథలో సిట్యువేషనల్ కామెడీ ఉంటుంది. అలాగే చిన్న లవ్ ట్రాక్ కూడా ఉంది. హీరోయిన్స్ ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ పాత్రలు డిఫరెంట్‌గా ఉంటాయి. పోలీస్ క్యారెక్టర్, మాళవిక శర్మ పాత్రల మధ్య ఓ ప్రేమకథ ఉంటుంది. ప్రియా భవానీ శంకర్‌ది పూర్తిగా భిన్నమైన పాత్ర. అది ఇప్పుడే రివీల్ చేయకూడదు. చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్ అది.

> అయుష్ శర్మ హీరోగా ఒక హిందీ సినిమా జరుగుతోంది. ఏప్రిల్ 26న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. బెల్లం కొండ సాయి శ్రీనివాస్, విజయ్ కనకమేడల కాంబినేషన్‌లో ఓ సినిమా ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది.
>
> - నిర్మాత కె.కె.రాధామోహన్

అఖండతో పోలిక లేదు

కథలో చాలా సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ట్రైలర్‌లో పోలీస్ కాకుండా గోపీచంద్ మరో గెటప్ చూసి ప్రేక్షకులు చాలా ఎగ్జైట్ అవుతున్నారు. అది ఏమిటనేది ఈనెల 8న తెలుస్తుంది. అయితే ఫాంటసీ ఎలిమెంట్స్, గోపీచంద్ సెకండ్ లుక్ చూసి 'అఖండ'తో పోలిస్తున్నారు. దానికి దీనికి ఏ మాత్రం పోలిక లేదు. ఇందులో చూపించిన పరశు రామక్షేత్రం బెంగళూరు, బాదామి పరిసరప్రాంతాల్లో ఉంటుంది. అక్కడ జరిగే కథ ఇది. శివాలయం, అఘోరాలను యాంబియన్స్ కోసం చూపించాం. అఘోరాలకు కథతో సంబంధం లేదు. హర్ష కన్నడలో పేరుపొందిన దర్శకుడు. తనని తెలుగులో పరిచయం చేయడం ఆనందంగా ఉంది. హర్ష చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు. తను కొరియోగ్రఫర్ కూడా. మా 'బెంగాల్ టైగర్' సినిమాకి చేశారు. ఈ సినిమాని అద్భుతంగా తీశారు. అలాగే ఇందులో రెండు పాటలకు కొరియోగ్రఫీ కూడా చేశారు. గోపీచంద్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ రిలీజ్. ఓటీటీ, శాటిలైట్ బిజినెస్ కూడా క్లోజ్ చేశాం.

ప్రతి భారతీయుడు గర్వించదగ్గ చిత్రం



నిహార్ కపూర్

పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిన సినిమా 'రికార్డ్ బ్రేక్'. ఈనెల 8న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా హీరో నిహార్ కపూర్ మీడియాతో మాట్లాడారు.

- గ్యాంగ్‌స్టర్ గంగరాజు సినిమా చేస్తున్న సందర్భంలో చదలవాడ శ్రీనివాసరావు చాలా బాగా చేశావు. ఈ కథకు నువ్వు యాప్ట్ అవుతావు అని చెప్పారు. కథ వినగానే చాలా ఎక్సైటింగ్‌గా అనిపించింది. హీరోగా అని కాకుండా క్యారెక్టరైజేషన్ చాలా బాగుండడంతో ఈ సినిమా చేస్తానని అంగీకరించాను.
- ఇద్దరు అనాధలు అడవిలో పెరుగుతూ ఉంటాం. మేము ట్విన్స్. అడవి నుంచి కుస్తీ పోటీలు నేర్చుకుని సిటీకి వచ్చి ఇంటర్నేషనల్ లెవెల్‌లో డబ్ల్యూ డబ్ల్యూఈ దాకా వెళ్లడం. ఆ ప్రయాణాన్ని చాలా బాగా చూపించారు. ఇది తెలుగు సినిమా అయినా ప్రతి భారతీయుడు చూసి గర్వించదగ్గ సినిమా.
- ఇలాంటి సినిమా తెలుగుతోనే ఆగిపోకూడదు. అందుకే ఎనిమిది భాషల్లో వరల్డ్ వైడ్‌గా సినిమాని రిలీజ్ చేస్తున్నాం. గతంలో 'దంగల్' లాంటి కమర్షియల్ సినిమాలు ఇలాంటి కథతోనే వచ్చాయి. ఇది కూడా కమర్షియల్ సినిమానే. అలాగే ఇందులో మంచి మదర్ సెంటిమెంట్, సాంగ్స్, ఫైట్స్ అన్ని ఎలిమెంట్స్ సినిమాలో ఉంటాయి. చదలవాడ
- శ్రీనివాసరావుకి సినిమాలంటే ప్యాషన్. ఆయన ఒక సోషల్ సబ్జెక్ట్‌ని, సోషల్ కాన్సెప్ట్‌ని తీసుకునే సినిమాలు చేస్తారు. ఇది కూడా అలాంటి ఒక మంచి కాన్సెప్ట్. ఇది పూర్తిగా దేశభక్తి సినిమా. ఇందులో యాక్షన్ సీక్వెన్సెస్ జాషువా చేశారు. ఆయన చేసిన ప్రతి యాక్షన్ ఎపిసోడ్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. చదలవాడ శ్రీనివాసరావు అనుభవం, విజన్, జాషువా యాక్షన్ సీక్వెన్సెస్ సినిమాకి చాలా ప్లస్ అవుతాయి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

జిల్లా, మండల స్థాయిల్లో మహా పంచాయతీలు

- ఢిల్లీ కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీపై ఇంటింటి ప్రచారం
- అజయ్ మిశ్రాకు ఖేరీ లోక్‌సభ సీటు ఇవ్వడాన్ని నిరసిస్తూ గ్రామాల్లో టార్చ్‌లైట్ ప్రదర్శనలు
- మార్చి 8న మహిళా సంఘాలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- కిసాన్ సత్యాగ్రహ డాక్యుమెంటరీ నిషేధంపై ఎస్కేఎం ఖండన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలో జరిగే కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీకి ముందు దేశవ్యాప్తంగా జిల్లా, మండల స్థాయిల్లో మహా పంచాయతీలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) పిలుపునిచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఖేరీ లోక్‌సభ సీటు నుండి భయంకరమైన లఖింపూర్ ఖేరీ రైతుల ఊచకోత ప్రధాన కుట్రదారుడు, ప్రధాన నిందితుడు ఆశిష్ మిశ్రా తేని తండ్రి అజయ్ మిశ్రా తేనిని బీజేపీ పోటీకి దింపడాన్ని ఎస్కేఎం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సోమవారం ఎస్కేఎం ప్రకటన విడుదల చేసింది. మూడు రైతు చట్టాలకు వ్యతిరేకంగా, ఇతర డిమాండ్లపై చారిత్రాత్మక పోరాటంలో భాగంగా 2021 అక్టోబర్ 3న రైతుల శాంతియుత ఆందోళనపై వాహనాలు ఎక్కించి క్రూరంగా దాడి చేశారని, ఈ దాడిలో రైతులు నక్షత్ర సింగ్, లవ్‌ప్రీత్ సింగ్, దల్జీత్ సింగ్, గుర్విందర్ సింగ్, జర్నలిస్ట్ రామన్ కశ్యప్ మరణించారని గుర్తు చేసింది. సెక్షన్ 102 ఐపీసీ కింద అజయ్ మిశ్రా తేనిని తొలగించి, ప్రాసిక్యూట్ చేయాలని, శిక్షను నిర్ధారించాలని రైతుల ఉద్యమం డిమాండ్ చేసిందని తెలిపింది. అయితే మోడీ ప్రభుత్వం ఆయనను కాపాడుతోందని, సుప్రీం కోర్టు జోక్యం తర్వాత, ప్రధాన నిందితుడు ఆశిష్ మిశ్రా టెనీని అరెస్టు చేసి, అపఖ్యాతి పాలైన యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రాసిక్యూషన్ ప్రారంభించిందని తెలిపింది.

అజయ్ మిశ్రా టేని అభ్యర్థిత్వాన్ని ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని మోడీ రాజ్‌ను పట్టుకున్న కార్పొరేట్-నేరసంబంధమైన బంధాన్ని బహిర్గతం చేస్తుందని పేర్కొంది. గత పదేండ్లలో ప్రజల జీవనోపాధిని అణిచివేస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, యువకులు, విద్యార్థులు చేపట్టిన ప్రజాందోళనను అణిచివేసేందుకు బీజేపీ ధనబలం, కండబలాన్ని ప్రయోగించిందని తెలిపింది. కార్పొరేట్-అవినీతి ధన బలంతో అసమ్మతిని తగ్గించడానికి, రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని అణిచివేసేందుకు, కార్పొరేట్ ప్రాయోజిత మీడియాను ఉపయోగించి ప్రధాని మోడీ చుట్టూ నిర్మించిన తప్పుడు చిత్రం కింద దేశాన్ని నియంతృత్వం వైపునకు లాగడానికి బీజేపీ నేరపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

ఖేరీ సీటులో అజయ్ మిశ్రా అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా, మోడీ రాజ్ హయాంలో కార్పొరేట్-నేరసంబంధ బంధాన్ని బహిర్గతం చేయడానికి దేశవ్యాప్తంగా గ్రామాలలో టార్చ్‌లైట్ ప్రదర్శన నిర్వహించాలని ఎస్కేఎం రైతులకు పిలుపునిచ్చింది. ఈ నిరసన తేదీని ఎస్కేఎం సంబంధిత రాష్ట్ర సమన్వయ కమిటీలు నిర్ణయిస్తాయని తెలిపింది. మార్చి 14న న్యూఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో జరగనున్న కిసాన్ మజ్దూర్ మహా పంచాయతీకి స్పష్టమైన పిలుపునిచ్చింది. శాంతియుతంగా, భారీ భాగస్వామ్యంతో చారిత్రాత్మకంగా నిర్వహించడానికి దేశ వ్యాప్తంగా రైతులకు విజ్ఞప్తి చేసింది. ఇంతలోపు సుదూర రాష్ట్రాల రాష్ట్ర సమన్వయ కమిటీలు పాదయాత్ర, ఇంటింటి ప్రచారం, జిల్లా, మండల స్థాయి మహా పంచాయతీని నిర్వహించనున్నట్లు తెలిపింది.

బెంగళూరు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బీఐఎఫ్ఎఫ్) 15వ అధ్యాయంలో కేసరి హరవు దర్శకత్వం వహించిన ఢిల్లీ సరిహద్దుల్లో 2020-21 చారిత్రాత్మక రైతుల పోరాటంపై కిసాన్ సత్యాగ్రహ చిత్రంపై కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిషేధాన్ని ఎస్కేఎం తీవ్రంగా ఖండించింది. దీనిని రాజ్యాంగంలో పొందుపరిచిన భావప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలను నిరాకరించే నిరంకుశ చర్యగా పరిగణిస్తుందని తెలిపింది. నిషేధాన్ని వీలైనంత త్వరగా ఎత్తివేయాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే మహిళా సంఘాలు, ఇతర బహుజన సంఘాలను సమన్వయం చేసుకుంటూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపాలని దేశవ్యాప్తంగా రైతులకు ఎస్కేఎం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా దేశంలోని మహిళా రైతులందరికీ శుభాకాంక్షలు తెలిపింది.

నాగర్‌కర్నూల్ అభ్యర్థి నేనే...సీఎం చెప్పారుగా : డాక్టర్ మల్లు రవి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాగర్ కర్నూల్ లోక్‌సభ అభ్యర్థిని తానే అంటూ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని డాక్టర్ మల్లు రవి గుర్తుచేశారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 ఏండ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నాననీ, తాను ఎవరికీ సన్నిహితున్ని కానీ లేదా వ్యతిరేకిని కానీ కాదని స్పష్టం తెలిపారు. కాంగ్రెస్ పార్టీని చూసి బీజేపీ, బీఆర్ఎస్, బీయస్పీ భయపడుతున్నాయని చెప్పారు. బీజేపీ హిందూమతానికి తీరని నష్టాన్ని కలుగజేస్తున్నదని విమర్శించారు.

ఖర్చులు పెరుగుతున్నయ్

- మార్జిన్‌లు తగ్గుతున్నయ్
- ద్రవ్యోల్బణ ఆధారిత ధరల నమూనా కావాలి
- మద్య పానీయాల పరిశ్రమ వెల్లడి

న్యూఢిల్లీ: పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, ధరలపై ఆంక్షల కారణంగా మార్జిన్‌లు తగ్గిపోతున్నాయని మద్య పానియాల పరిశ్రమ భావిస్తున్నది. ఇందుకుగానూ, ఈ పరిశ్రమ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ద్రవ్యోల్బణ ఆధారిత ధరల నమూనాను కోరుతున్నది. భారత్‌లో, మద్యం ధరలను రాష్ట్రాలు నియంత్రిస్తాయి. మద్యం కంపెనీలు విపరీతంగా డబ్బు సంపాదిస్తాయనేది అపోహ అని నొక్కిచెప్పిన పరిశ్రమ, వాణిజ్య లాభాల కోసం కాకుండా తన ఖర్చులను కప్పిపుచ్చుకోవడానికి ఈ మార్పును కోరుతున్నది. "మా పరిశ్రమకు ద్రవ్యోల్బణం దాని తీవ్రతలో ఎందుకు సంక్లిష్ట సమస్యగా మారిందంటే.. మాకు ఉచిత ధర లేదు... రాష్ట్రం మాకు ధరలను ఇస్తుంది. చాలా తరచుగా, మేము ద్రవ్యోల్బణ డేటాను రాష్ట్రానికి సమర్పించినప్పుడు, ఈ ద్రవ్యోల్బణం పరిశ్రమలోని ఈ రకమైన విభాగాలపై ప్రభావం చూపుతుందని చెప్పే సంఖ్యను మనం తెలుసుకోగలం. కానీ చాలా అరుదుగా ధరల పెరుగుదలను పొందుతాము" అని ఇండస్ట్రీ బాడీ ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్‌డబ్ల్యూఏఐ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నీతా కపూర్ తెలిపారు. 4-5 సంవత్సరాలుగా, మేము ధరల పెరుగుదలను పొందలేదని వివరించారు.

80 వానరాలు మృతి

- విషప్రయోగం జరిగిందని అనుమానాలు

అమరావతి (సత్యసాయి జిల్లా)

శ్రీ సత్యసాయి జిల్లా రొద్దం మండలంలో భారీ సంఖ్యలో వానరాలు మృత్యువాత పడ్డాయి. వీటి మరణంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామస్తుల వివరాల మేరకు.. శ్రీ సత్యసాయి జిల్లా రొద్దం మండలం చొలేమర్రి గ్రామ సమీపంలో దాదాపు 80 కోతులు మరణించి ఉన్నాయి. అటుగా వెళ్తున్న గ్రామస్తులు గుర్తించి విషయాన్ని అధికారులకు తెలియజేశారు. పెద్ద ఎత్తున కోతులు మృతి చెందడంతో ఒక్కసారిగా గ్రామస్తులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు విషప్రయోగం చేసి వానరాలను చంపి ఉంటారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కోతుల నుంచి అధికారులు నమూనాలు సేకరించారు. పంచనామ అనంతరం అక్కడే గోయ్యి తవ్వి పూడ్చిపెట్టారు.

శ్రీవారిని దర్శించుకున్న సమంత

తిరుమల : తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని సినీ నటి సమంత సోమవారం విఐపి విరామ సమయంలో దర్శించుకున్నారు. ఆలయ వెలుపల ఆమెతో ఫొటోలు దిగేందుకు సందర్శకులు ఉత్సాహం చూపారు.

తడారుతున్న గిరిజనం గొంతు..

- బిందెడు నీళ్లకు రెండు కిలోమీటర్లు నడవాల్సిందే..
- పనిచేయని పంపులు.. పడిపోతున్న భూగర్భజలాలు
- నీటి ఎద్దడి నివారణకు చర్యలు శూన్యం
- కలుషిత చెలిమల నీరే దిక్కు
- పర్శికగూడెం గ్రామస్తుల పానీ పరేషాన్



నవతెలంగాణ-వెంకటాపురం

గుక్కెడు నీటికోసం జనం మైళ్ల దూరం పయనం.. గంటల తరబడి వేచి చూస్తూ.. విసిగి వేసారిన వారి దృశ్యాలు ఎక్కడ చూసినా నిత్యకృత్యమయ్యాయి. మూగజీవాలు సైతం దాహం తీర్చుకునేందుకు అడవిని దాటి బైటకు వచ్చి ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయి. ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, అధికారుల వైఫల్యాలు.. ప్రజలు, జంతువుల పాలిట శాపంగా మారింది. వేసవి ప్రారంభానికి ముందు నుంచే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దాంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాక, స్థానిక మంచినీటి పథకాలు మరమ్మత్తులకు గురవ్వడంతో తాగునీరు కోసం మైళ్ల నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇందుకు ములుగు జిల్లా వెంకటాపురం మండంలోని ఎదిర, తిప్పాపురం పంచాయితీలోని సీతారాంపురం, బర్లగుడెం పంచాయితీ పర్శికగుడెం నిదర్శనం.బర్లగుడెం పంచాయతీ పర్శికగూడెంలో పంచాయతీ బోరు మోటార్ మరమ్మతులకు గురైంది. ఆయా గ్రామాల్లో వేసవిలో భూగర్భ జలాలు అడుగంటడంతో మంచి నీటి బావులు ఎండిపోతున్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించారు. మరమ్మతులను అధికారులు పట్టించుకోకపోవడంతో గుక్కెడు తాగునీరు కోసం రెండుమైళ్లు నడవాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు మైళ్లు నడిచి సమీప పొలాలు, వాగుల్లో చెలిమెల నీరు (కలుషిత నీరు) తాగి రోగాల బారిన పడుతున్నారు. వేసవికి ముందే ఇలా ఉంటే మే నెలలో పరిస్థితి ఎలా ఉంటుందో అని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయ లోపంతో సమస్య జఠిలమవుతోంది. వేసవి ప్రారంభానికి ముందే ఆర్‌డబ్ల్యూఎస్, మండల అధికారులతో కలసి గ్రామాల్లో నెలకొన్న మంచి నీటి ఎద్దడి నివారించేందుకు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. కానీ, మండలంలో అధికారులు ఆదిశగా సమావేశాలు నిర్వహించకపోవడంతో మంచినీటి ఎద్దడి నెలకొంటోంది. ముఖ్యంగా పర్శికగుడెంతో పాటు తిప్పాపురం పంచాయతీ కలిపాక, ముత్తారం, సీతారాంపురం గిరిజనుల పరిస్థితి వర్ణణాతీతం. అధికారులు స్పందించి 18 పంచాయతీల్లో మంచినీటి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరునెలలైనా మోటార్ మరమ్మతు చేయలే..

మా గ్రామంలో పంచాయతీ మోటార్ పనిచేయక 6 నెలలైంది. మోటార్‌ను తొలగించిన అధికారులు మరమ్మతులు చేపించడం లేదు. దాంతో తాగునీటికి తండ్లాడాల్సిన పరిస్థితి నెలకొంది. పొద్దున లేవంగనే బిందెలు పట్టుకొని మైళ్ల దూరం నడిస్తేనే బిందెడు నీళ్లు.

నారాయణమ్మ, పర్శికగుడెం

బిందె నీళ్లు కావాలంటే రెండు మైళ్లు నడవాల్సిందే

బిందే నీళ్ల కావాలంటే రెండు మైళ్ల ఎనిమిది నెలల గర్భిణి అయినా బిందెడు నీటికోసం సమీప పొలాల్లోని కలుషిత నీటికోసం రెండు మైళ్లు నడవాలి. దాంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా. కలుషిత నీరు తాగడంతో రోగాల బారిన పడే అవకాశం ఉంది.

సులోచన, పర్శికగుడెం

గులాబీకి గుడ్ బై..

- కాంగ్రెస్ గూటికి చేరిన టేకుమట్ల జెడ్పీటీసీ
- అదే దారిలో మరికొందరు..
- పార్లమెంట్ ఎన్నికలవేళ బీఆర్ఎస్‌కు షాక్



నవతెలంగాణ-భూపాలపల్లి

గులాబీకి పార్టీకి నేతలు, ప్రజా ప్రతినిధులు గుడ్ బై చెబుతున్నారు. పార్లమెంటు ఎన్నికలవేళ ఒక్కొక్కరుగా కారు దిగి హస్తంతో దోస్తీ కడుతున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ముందు కొందరు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీలో కొందరు కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టేకుమట్ల మండలం జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డితోపాటు మాజీ సర్పంచ్‌లు పోలవేణి పోశాలు, పులి సునీత అంజిరెడ్డి, నందికొండ శోభ మైపాల్, అడగాలి లత రామారావు, పొలాల సర్వోత్తమ్ రెడ్డి, చింతలపల్లి విజయ స్వామి రావు, ఎంపీటీసీలు పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య, ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, గంధం వజ్ర సారయ్య, మాజీ మండల అధ్యక్షులు కత్తి సంపత్, మాజీ ఎంపీపీ జయసుధ విష్ణువర్ధన్ రావు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఇదే దారిలో నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో మరికొంతమంది మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధపడుతున్నట్టు సమాచారం. పార్లమెంట్ ఎన్నికలవేళ ఒక్కొక్కరు కారు దిగుతుండటంతో గులాబీ పార్టీకి భారీ షాక్ తగులుతోంది.

జీవో 3తో మహిళలకు అన్యాయం

8న నిరసన : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 3తో ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా అంతర్జాతీయ మహిళా దినోత్సవమైన 8న భారత జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు. కొత్తగా జారీ చేసిన ఈ జీవో కారణంగా 33 శాతం రావాల్సిన రిజర్వేషన్ పూర్తిగా వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్ విధానంతో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గురుకుల నియామకాలను ఆరోహణా క్రమంలో నింపడం సరికాదని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ని తన నివాసంలో కవిత మీడియాతో మాట్లాడారు. గురుకులాల ఉద్యోగాల నియామకాల్లో మహిళలకు కేవలం 12 శాతం ఉద్యోగాలు మాత్రమే వచ్చాయని ఆమె తెలిపారు. చాలా మందికి అన్యాయం జరిగిన నేపథ్యంలో జీఓ నంబర్ 3ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 3 వల్ల 626 ఉద్యోగాల్లో కేవలం 77 మాత్రమే మహిళలకు వచ్చాయనీ, 33 శాతానికి బదులుగా 12 శాతం మాత్రమే దక్కాయని ఆరోపించారు.

ఒక్క రూపాయి ఇవ్వకుండా పెద్దన్న ఎలా?

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వని ప్రధాని మోడీ రాష్ట్రానికి పెద్దన్న ఎలా అవుతారు? అని కవిత ప్రశ్నించారు. ఒక్క రూపాయి ఇవ్వకపోయినా ప్రధాని మోడీ తనకు పెద్దన్న అంటూ రేవంత్ రెడ్డి అనడం ద్వారా కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని చెప్పకనే చెప్పారని వ్యాఖ్యానించారు.

ప్రజాప్రతినిధుల విషయమై సుప్రీంకోర్టు తీర్పును ఆమె స్వాగతించారు. ఓటుకు నోటు కేసులో మొదటి ముద్దాయిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేసును కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

రామోజీ ఫిలింసిటీలో మహిళ మృతి

- భవనం పై నుంచి పడి..
- ప్రమాదమా.. ఆత్మహత్యా.. అనే కోణంలో పోలీసుల దర్యాప్తు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

రామోజీ ఫిల్మ్ సిటీలో ఓ మహిళ బిల్డింగ్ పై నుంచి పడి మృతిచెందింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. సీఐ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, కుంట్లూర్‌కు చెందిన యర్రగొల్ల శ్రీనివాస్, అతని భార్య యర్రగొల్ల సాయికుమారి(34) దంపతులకు ఇద్దరు సంతానం. సాయికుమారి రామోజీఫిలిం సిటీలోని ఒక కాల్ సెంటర్‌లో ఉద్యోగం చేస్తోంది. సోమవారం ఉదయం ఫిలింసిటీకి సంబంధించిన బస్సులో ఆఫీస్‌కు వెళ్లింది. అయితే సుమారు ఉదయం 9 గంటల సమయంలో ఫిలింసిటీలోని హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్ భవనం పైనుంచి ఓ మహిళ పడిపోయినట్టు పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించగా ఘటనా స్థలంలోనే సాయికుమారి విగతజీవిగా కనిపించింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. తన భార్య కొంతకాలంగా పని ఒత్తిడితో ఇబ్బందులు ఎదుర్కొంటోందని, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి సాయంత్రం వేళల్లో, సెలవు దినాలలో వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లే ప్రయత్నం చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే, ఆమెది ప్రమాదమా, ఆత్మహత్యనా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రేమ వ్యవహారం.. ఘర్షణలో యువకుడి మృతి

- యువతి కుటుంబీకులపై కత్తితో దాడి
- జగిత్యాల జిల్లా తక్కళ్లపల్లిలో ఘటన

నవతెలంగాణ- జగిత్యాలటౌన్

ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్న కోపంతో యువతి ఇంటికెళ్లి దాడికి యత్నించిన యువకుడు.. ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివవరాల ప్రకారం.. పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన భోగ మహేశ్(25) ప్రేమ పేరుతో మల్యాల మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి వెంటపడుతున్నాడు. ఈ విషయాన్ని యువతి కుటుంబ సభ్యులకు తెలిపింది. యువతి తల్లిదండ్రులు మల్యాల పోలీస్ స్టేషన్‌లో యువకుడిపై ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని మనసులో పెట్టు కున్న యువకుడు, యువతిని దక్కించుకోవాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం సోమవారం ఆమె ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో యువతి కుటుంబ సభ్యులు మహేష్‌తో వాగ్వాదానికి దిగారు. అనంతరం ఆ గొడవ కాస్త ఘర్షణకు దారి తీసింది. దాంతో మహేశ్ యువతి తల్లి సత్తవ్వ, తాత నరసయ్యపై కత్తితో దాడి చేశాడు. ఇద్దరికీ గాయాలయ్యాయి. వెంటనే తేరుకున్న కుటుంబీకులు బండరాయితో మహేశ్ తలపై కొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మహేశ్ దాడిలో గాయపడిన ఇద్దరిని 108లో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. మల్యాల సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ అబ్దుల్ రహీం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఘటనకు సంబంధించి వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తులో ఉంది.

వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

- పురుగుల మందు డబ్బాతో కలెక్టరేట్‌కు..
- కోడలు జీవనభృతి ఇవ్వడం లేదని ఆవేదన

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



రోడ్డు ప్రమాదంలో తమ కొడుకు మృతిచెందడంతో కోడలుకు ప్రభుత్వం ఉద్యోగం ఇస్తే.. జీవనభృతి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోందంటూ వృద్ధ దంపతులు సోమవారం సూర్యాపేట కలెక్టరేట్ వద్ద ఆత్మహత్యాయత్నం చేశారు. మునగాల మండల కేంద్రానికి చెందిన వృద్ధ దంపతులు పిడమర్తి ఎలిషమ్మ, వెంకన్న పురుగుల మందు డబ్బాతో కలెక్టరేట్‌కు వచ్చారు. వెంటనే పోలీసులు గుర్తించి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. తమ కుమారుడు పిడమర్తి చిరంజీవి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌గా పనిచేసేవాడని, కోడలు రజినిని కులాంతర వివాహం చేసుకున్నాడని తెలిపారు. విధి నిర్వహణలో 2022 జూన్ 6న రోడ్డు ప్రమాదంలో కొడుకు మృతిచెందాడని విలపించారు. తదనంతరం డీజీపీ కార్యాలయంలో రజినికి జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇచ్చారని తెలిపారు. తమ పోషణ కోసం 2023 ఆగస్టులో కోదాడ ఆర్‌డివోను సంప్రదించగా.. నెలకు రజిని వేతనం నుంచి రూ.5 వేలు ఇచ్చేలా నిర్ణయించారని, కానీ ఆమె ఇవ్వకపోవడమే కాకుండా కులం పేరుతో దూషిస్తోందని కన్నీటి పర్యంతమయ్యారు. అందుకే ఆత్మహత్య చేసుకోవాలనుకున్నట్టు తెలిపారు. పోలీసుల సూచనతో అదనపు కలెక్టర్ లతను కలిసి ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు.

మమత సర్కారు నిర్వాకం

బెదిరింపులు, దాడులతో విరాళాలు దుండుకుంది

- వరంగా మారిన ఎన్నికల బాండ్ల పథకం
- రూ.40 కోట్ల కప్పం చెల్లించుకున్న ఐఎఫ్‌బీ ఆగ్రో



కొల్‌కతా : పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని కంపెనీలను బెదిరించి, భయపెట్టి, దాడులు చేయించి విరాళాలు దండుకుంటోంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల బాండ్ల పథకాన్ని ఆసరాగా చేసుకొని పార్టీ ఖాతాలో నిధులను జమ చేయించుకుంటోంది. విధిలేని పరిస్థితులలో ఆయా కంపెనీలు మమతకు కప్పం చెల్లిస్తూ తమ వ్యాపారాలు కొనసాగించాయి. మమత ప్రభుత్వ బాధితురాలైన ఐఎఫ్‌బీ ఆగ్రో సంస్థ గత నెలలో బయటపెట్టిన వాస్తవాలను పరిశీలిస్తే ఈ బాగోతం బయటపడింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలోని తొలి తొమ్మిది నెలల కాలంలో రాజకీయ పార్టీలకు రూ.40 కోట్ల విరాళం అందజేశానని, అందుకోసం ఎన్నికల బాండ్లు కొనుగోలు చేశానని పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఐఎఫ్‌బీ ఆగ్రో కంపెనీ తెలిపింది. అదే కాలంలో పన్ను చెల్లింపుల తర్వాత తాను రూ.13.87 కోట్ల లాభాలు ఆర్జించానని, పార్టీలకు అందించిన విరాళం దీనికి మూడు రెట్లు అధికంగా ఉన్నదని చెప్పింది. ఈ కంపెనీ రాష్ట్రంలో స్వదేశీ తయారీ విదేశీ మద్యాన్ని (ఐఎంఎఫ్ఎల్) తయారు చేస్తోంది. సముద్ర ఆహార ప్రాసెసింగ్ వ్యాపారాన్ని కూడా నిర్వహిస్తోంది. సందేశ్‌ఖాలీ ప్రాంతంలో సముద్ర ఆహార ప్రాసెసింగ్ లేదా రొయ్యల పెంపకం రాజకీయ, సామాజిక దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. అక్కడ అధికార తృణమూల్ కాంగ్రెస్ నేతలు రొయ్యల చెరువుల కోసం వ్యవసాయ భూములను బల వంతంగా స్వాధీనం చేసుకోవడం, మహిళలను లైంగికంగా వేధించడం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

అధికార పార్టీకే...

2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల బాండ్ల కొనుగోలు కోసం రూ.40 కోట్లు చెల్లించేందుకు 2022లో ఐఎఫ్‌బీ ఆగ్రో ఆమోదం తెలిపిందని వార్తలు వచ్చాయి. ఆ సంవత్సరంలో ఎన్నికల బాండ్ల కొనుగోలుకు రూ.18.30 కోట్లు చెల్లించారు. 2023 ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలం లో రూ.40 కోట్లు చెల్లించారు. ఈ కంపెనీ తన వెబ్‌సైట్ లోనూ, స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్స్‌లోనూ ఎన్నికల బాండ్ల కొనుగోలుకు సంబంధించిన వివరాలను ప్రకటించింది. ఫైలింగ్స్‌లో ఎన్నికల బాండ్లపై ప్రకటన చేసిన తొలి కంపెనీ ఇదే. అయితే ఏ పార్టీకి విరాళం ఇచ్చిందీ చెప్పన ప్పటికీ తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంతో జరిపిన సంభాషణలను బట్టి అధికార పార్టీకే విరాళం అందించినట్లు అర్థమవుతోంది.

ప్రభుత్వ ఆదేశాల మేరకే అంటున్న కంపెనీ

ప్రభుత్వం నుండి అందిన ఆదేశాల మేరకే ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశామని గత సంవత్సరం జూలై 31న జరిగిన కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఓ వాటాదారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ విక్రమ్‌జిత్ నాగా చెప్పారు. గతంలో ఎన్నడూ అలా చేయలేదని, ఇప్పుడు చేయాల్సి వస్తోందని కూడా తెలిపారు. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేయాల్సి రావడం వల్లనే రాష్ట్రం వెలుపల పెట్టుబడులు పెడుతున్నామని అన్నారు. 'దీనిపై ఇంకా చెప్పాల్సింది ఏమీ లేదు. స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేశాం. ముఖ్యమంత్రికి అనేక సార్లు లేఖలు రాశాం. అది ఆమె నిర్ణయమే. ఆమె మనకు సమయం కూడా ఇవ్వలేదు' అని వివరించారు. కాగా కంపెనీ ప్రయోజనాల కోసమే రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో విరాళాలు అందించామని 2022 ఏప్రిల్ 1న కంపెనీ ఎన్ఎస్ఈకి తెలిపింది.

దాడులు...వేధింపులు

జరిగిన తతంగాన్ని 2022 ఏప్రిల్‌లో ఆర్థిక పాత్రికే యురాలు, మార్కెట్ విశ్లేషకురాలు సుచేతా దలాల్ పూసగు చ్చినట్లు వివరించారు. 150 మంది సాయుధ గూండాల దాడి కారణంగా దక్షిణ 24 పరగణాల జిల్లాలోని నూర్ పూర్ డిస్టిలరీని తాత్కాలికంగా మూసివేస్తున్నామని జాతీ య స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ)కి ఐఎఫ్‌బీ ఆగ్రో తెలియ జేసింది. డిస్టిలరీని మూసేయాలని, ఫ్యాక్టరీని ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఉద్యోగులను గూండాలు హెచ్చరించారు. దీనిపై కంపెనీ కేసు పెట్టింది. జోక్యం చేసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కోరింది. నూర్‌పూర్ డిస్టిల రీ డైమండ్ హార్బర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఉంది. దానికి మమత అల్లుడు అభిషేక్ ప్రాతినిధ్యం వహిస్తున్నా రు. 2020 జూన్ 26న ఈ డిస్టిలరీలో జీఎస్టీ అధికారులు సోదాలు నిర్వహించారు. దాడి ఘటనపై అప్పటి రాష్ట్ర గవ ర్నర్, ప్రస్తుత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వివరణ కోరారు.

కంపెనీ ప్రయోజనాల కోసం...

బెంగాల్‌లో తాను నిర్వహిస్తున్న మద్యం వ్యాపారానికి ముప్పు కలుగుతోందని 2021 జనవరిలో కంపెనీ తెలిపింది. కొందరు ఎక్సైజ్ అధికారుల చట్టవిరుద్ధమైన డిమాండ్ల కారణంగానే తమ వ్యాపారానికి విఘాతం ఏర్పడుతోందని వివరించింది. ఈ నేపథ్యంలో కంపెనీ, వాటాదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని 2021-22లో ఎన్నికల బాండ్ల కొనుగోలు ద్వారా రాజకీయ పార్టీలకు రూ.25 కోట్ల విరాళం అందించాలని డైరెక్టర్ల బోర్డు నిర్ణయించిందని 2021 అక్టోబర్ 7న ప్రకటించింది. 2021 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలోనే ఈ కంపెనీ రూ.12 కోట్ల విరాళాలు అందించింది.

ఇటీవల న్యూస్‌మినిట్, న్యూస్‌లాండ్రీ పోర్టళ్లు సంయుక్తంగా ఓ విచారణ నివేదికను ప్రచురించాయి. ఈడీ, ఐటీ శాఖల విచారణలను ఎదుర్కొంటున్న 30 సంస్థలు బీజేపీకి రూ.335 కోట్ల విరాళం అందించాయని దాని సారాంశం. వీటిలో కనీసం ఆరు సంస్థలు ఆ పార్టీకి తరచుగా విరాళం అందజేశాయి. సోదాలు జరగ్గానే బీజేపీ ఖాతాలో సొమ్ము జమ చేశాయి.